Regd No. M.4479

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక



4 అణాలు
15-8-'51

త్వరలో ఆంధ్రదేశమంతటా విడుదల



* ఆంధ్ర, దత్తమండలములు నవయుగ ఫిలింసు, విజయవాడ

* మైసూరుస్టేట్ ప్రకాశ్ ఎక్స్ప్రెస్సు, బెంగుళూరు సిటీ

* నైజాం స్టేట్ కర్నాటక ఫిలింసు లిమిటెడ్, బెంగుళూరు సిటీ

వివరములకు

ప్రకాశ్ ప్రొడక్షన్స్, శాంతోం, మద్రాసు.



భారతప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా
రు 12-0-0
విడిపత్రిక
4 అణాలు

ప్రతి బుధవారము
ప్రకటింపబడును
Founder. K. NAGESWARA RAO

సంపుటము 43
సంచిక 48
15-8-51

ఖర సంవత్సర శ్రావణ శుద్ధ త్రయోదశి బుధవారము

ఆగస్టు పదిహేను

భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన అంతరించి నాలుగేళ్లయింది మళ్ళీ, ఆగస్టు 15 తిరిగి వచ్చింది మొదటి స్వాతంత్ర్యదినంనాడు మనం పొందిన ఆనందోత్సాహాల్లో శతాంశమైనా ఈనాడు పొందలేక పోతున్నాం స్వాతంత్ర్యంవల్ల తీరగలవనుకున్న కష్టాలు తీరక పోగా, కొత్తకష్టాలు సంప్రాప్తమయ్యాయి

అయితే కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఏ దేశానికయినా అవరోధాలు తప్పవు అవరోధాలు రావడంలో ఆశ్చర్యంలేదు చాంకైషేక్ పరిపాలననుండి సుమారు రెండేళ్ల కిందటనే విముక్తిపొందిన చైనాకూడా భారతదేశంవలెనే ఎన్నో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది మనవలెనే చైనా ప్రజలకు కూడా వరదలు, కాటకాలు, రవాణా ఇబ్బందులు, ద్రవ్యోల్బణం మొదలైన సమస్యలెన్నో దాపురించాయి అంతేగాక బలవత్తరములైన విదేశాల శత్రుత్వం, అంతర్యుద్ధంవలనా, జపాన్ యుద్ధంవలనా ఆర్థిక వినాశం మొదలైనవి కూడా చైనాకు ప్రాప్తించాయి కాని చైనాలో ఏర్పడిన కొత్తప్రభుత్వం ప్రజల సమష్టి సహకారంతో ఈ సమస్యలను జయప్రదంగా ఎదుర్కొంటోంది

మనదేశంలో స్వాతంత్ర్యసిద్ధి తరవాత అన్నిచోట్లా కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి కాంగ్రెస్‌పట్ల ప్రజలకు సంపూర్ణాదరాభిమానాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ ఆశయాలలో వేటినీ సాధించలేకపోతున్నాయి దీనికి ముఖ్య కారణం ప్రజలకు సరియైననాయకత్వాన్ని, ఉత్సాహాన్ని, నిర్దిష్ట కార్యక్రమాన్ని ఇవ్వలేక పోవడమేనని చెప్పాలి

గడచిన ఆగస్టు 15 కూ ఈ ఆగస్టు 15 కూ మధ్య మనప్రభుత్వం చెప్పుకోదగిన విజయాలేవీ సాధించలేదు ఆహార పరిస్థితి ఆ కిందటి ఏడాదికంటే మరీ విషమించింది 1951 అంతానికి ఆహారదిగుమతులు నిలిపి వేస్తామనే నినాదం ఎప్పుడో ఎగిరి పోయింది ఇక మనకు ఈ దిగుమతులు మరి కొన్నేళ్లదాకా తప్పవనే విషయాన్ని ప్రభుత్వమే అంగీకరించింది ఈ దిగుమతుల వల్ల అనేకకోట్ల ధనం దీర్ఘకాలిక ప్రాజెక్టులకు, వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడవలసినది, ఇతర దేశాలకు ధారాళంగా ప్రవహిస్తోంది ఇంత ధనం వ్యయమౌతున్నా, ఇంత ఆహారం దిగుమతి అవుతున్నా ప్రజలకు చాలినంత రేషను సప్లయికావడం లేదు

దేశంలో జీవనవ్యయం నానాటికి పెరిగి పోతున్నదనడానికి నిదర్శనం రైల్వే కార్మికుల సమ్మె సంకల్పం కరవుభత్యం పెంచాలని, జీతాలు పెంచాలని రైల్వే కార్మికులు ఒత్తిడి చేస్తున్నారు అయితే వారికి ధనరూపంలో ఆదాయం పెరిగినంత మాత్రాన వస్తురూపంలో కూడా ఆదాయం పెరుగుతుందనుకోవడం భ్రమ కొన్ని వస్తువుల ధరలపై నామమాత్రంగా కంట్రోళ్లు ఉన్నప్పటికీ, యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగిపోతున్నది యుద్ధానంతరం మనదేశంలో రమారమి అయిదురెట్లు పెరిగాయి ధరలు ఈ పరిస్థితిలో కార్మికుల జీతాలు వృద్ధిచేయడమంటే ద్రవ్యోల్బణాన్ని ఇంకా వృద్ధిచేయడమే జీతాలకంటే ఎక్కువగా ధరలు పెరుగుతాయి ధరలపైన, ఉత్పత్తిదారుల లాభాలపైన సమర్థమయిన కంట్రోలు లేనంతకాలమూ ప్రజల అసలు ఆదాయం పెరగదు రైల్వే కార్మికులకు ప్రభుత్వం ఇదే సమాధానం ఇస్తున్నది కార్మికులు దీనిని గుర్తిస్తారనీ, ముఖ్యంగా భారత దేశానికి బయటినుండి ప్రమాదాలు ఎక్కువౌతున్న ఈ కష్ట తరుణంలో సమ్మె అనుచితమని గ్రహిస్తారనీ మనమాశించవచ్చును

గడచిన పన్నెండు నెలల్లో జరిగిన విశేషాల్లో చెప్పుకోదగినది-కాంగ్రెస్‌లో అదివరకే ఉత్పన్నమయిన అంతర్విభేదాలు తీవ్రరూపంతో బయటపడటం డా॥ పట్టాభిగారి హయాంలోతలలెత్తిన గృహచ్ఛిద్రాలు టాండన్‌గారి హయాంనాటికి బహిరంగతగాదాలకింద దిగాయి ప్రభుత్వ పదవులు దొరకనివారు, పోగొట్టుకున్నవారు, కాంగ్రెస్ అధ్యక్షునిమీద, కార్యదర్శి మొదలైన వారిమీద వ్యక్తిగత వైరాలున్నవారు, అంతాచేరి ఆచార్య కృపలానీగారి నాయకత్వాన కాంగ్రెస్ నుండి విడిపోయారు కాంగ్రెస్ నుండి రాజీనామాలిచ్చిన వారిలో కొందరు నిజంగా కాంగ్రెస్ విధానాలమీద

ముఖచిత్రం : అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ (నఖచిత్రం) శిల్పి శ్రీ సూరిశెట్టి ఆంజనేయులు, బందరు

ఆచరణమీద అసంతృప్తులైనవారు లేకపోలేదు వీరందరూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారు పరిపాలనలో ప్రస్తుతం ప్రబలిన అవినీతికి అవకతవకలకు ముఖ్యకారణం అవినీతిపరులు, అసమర్థులు అయిన అధికారులు, మంత్రులూనని కృపాలనీగారికి తిరుగులేని అభిప్రాయం ఏర్పడింది తాము అధికారంలోకి వస్తే అసమర్థులందర్నీ తొలగించి, సమర్థులను నియమించి పరిపాలన బాగుచేస్తామని ఆయన అంటున్నారు ఐతే ఆయన జెండానీడలో చేరిన కొందరు కొందరు వ్యక్తులను చూస్తుంటే ప్రజలకు ఆయన మాటలమీద విశ్వాసం కలగడంలేదు అసలాయన, తనకు కాంగ్రెసు సిద్ధాంతాలతో పేచీ ఏం లేదనీ, ఉన్నదల్లా వ్యక్తులతోనేననీ ఎప్పుడైతే ప్రకటించారో, అప్పుడే ఆయన ప్రజాపార్టీకి ప్రాతిపదిక అంటూ లేకుండా పోయింది

పండిట్ నెహ్రూ స్వయంగా నిర్వహిస్తున్న విదేశాంగశాఖ విధానం మాత్రం స్వదేశీయుల మన్ననలకు విదేశీయుల ప్రశంసలకు సమానంగా పాత్రమైంది ముఖ్యంగా కొరియాయుద్ధం ప్రారంభమైనప్పటినుండి నెహ్రూ ప్రదర్శించిన స్వతంత్ర వైఖరి భారతదేశపు ప్రతిపత్తిని ఇనుమడింపజేసింది ఉత్తరకొరియా దురాక్రమణచేసినట్లు భద్రతామండలి చేసిన తీర్మానానికి అంగీకరిస్తూ, కొరియాయుద్ధం వ్యాపించకుండా చూడడమే తమ ప్రధానాశయమనీ, ఇందుకు కమ్యూనిస్టు చైనాను సమితిలో చేర్చుకోవడమే మార్గమనీ ఆయన ఉద్ఘాటించారు కొరియాలో 38 వ అక్షాంశ రేఖను దాటరాదనీ, దాటితే చైనాకూడా యుద్ధంలో ప్రవేశించే ప్రమాదం ఉన్నదనీ ఆయన హెచ్చరించారు ఈ హెచ్చరికను అప్పట్లో త్రోసివేసినవారు తరువాత తరువాత అందులోని సత్యాన్ని గ్రహించారు అటు రష్యాకూటమితో గాని, ఇటు అమెరికా కూటమితో గాని చేరకుండా, ఉభయులతోనూ స్నేహం నెరపడమే నెహ్రూ విదేశాంగనీతి ఈ విధానాన్ని రెండు ముఠాలుగా చీలివున్న ప్రపంచ ప్రభుత్వాలు కాకపోయినా, వివేకం, దూరదృష్టిగల మేధావులంతా ప్రశంసిస్తున్నారు

పండిట్ నెహ్రూ మాటకుగల ప్రభావం మరొక విషయంలో కూడా స్పష్టమవుతున్నది టిబెట్‌ను విముక్తం చేయడానికి గత అక్టోబరులో కమ్యూనిస్టు చైనా సైన్యాలను నడిపించినప్పుడు నెహ్రూ తీవ్రంగా ఆక్షేపణ తెలిపారు టిబెట్‌పై చైనాకు సార్వభౌమత్వం ఉన్నప్పటికీ, ఈ సమస్యను సంప్రదింపులద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు ఈ కోరికను చైనా పైకి తిరస్కరించినప్పటికీ ఆచరణలో దాన్ని మన్నించింది టిబెటన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి సేనలనుపసంహరించి సౌమ్యంగా సమస్యను పరిష్కరించుకున్నది

నేపాల్ సమస్యను కూడా ప్రధాని నెహ్రూ ఇలాగే ప్రశంసనీయంగా పరిష్కరించారు గత నవంబరుమాసంలో నేపాల్‌లో రాణాల నిరంకుశత్వం అంతమొందించడానికి ప్రజోద్యమం బయలుదేరింది ఈ ఉద్యమం తీవ్రమై ఇండియా సరిహద్దులను కూడా దాటివచ్చేటట్లు కనిపించింది ఆ సమయంలో నెహ్రూ జోక్యం చేసుకొని, ప్రజాప్రతినిధులకు కూడా ప్రభుత్వంలో స్థానమివ్వాలనీ, పరిపాలనలో కొన్ని ముఖ్య సంస్కరణలు చేయాలనీ, లేకుంటే విప్లవం తీవ్రమై భయంకర రూపం దాల్చవచ్చుననీ నేపాల్ ప్రధానికి సలహా ఇచ్చారు ఈ సలహాకు నేపాల్ ప్రధాని మొదట్లో వైముఖ్యం చూపినా, నెమ్మదిగా దాన్ని పాటించక తప్పిందిగాదు తత్ఫలితంగా నేపాల్‌లో ఉద్యమం పూర్తిగా కాకపోయినా చాలవరకు అణిగిపోయి ప్రస్తుతం శాంతిభద్రతలు నెలకొన్నవి

పండిట్ నెహ్రూ కాశ్మీర్ సమస్యపై ప్రదర్శిస్తున్న దృఢవైఖరికూడా అందరి ప్రశంసలనందుకున్నది పాకిస్థాన్ చేస్తున్న యుద్ధప్రయత్నాలకు, ప్రచారానికి ప్రత్యుత్తరంగా ఇటీవల భారతదేశ సరిహద్దులలో సైనికజాగ్రత్తలు తీసుకోడం ముదావహమైన విషయం

గత నె॥ పదో తేదీన ప్రకటింపబడిన జాతీయ ఆర్థికప్రణాళిక మన ప్రభుత్వం తలపెట్టిన మహత్తరకార్యాల్లో ఒకటి ఇది ప్రారంభింపబడిన అయిదేళ్లలో పూర్తికావలసివున్నది 1793 కోట్ల రూ॥ల వ్యయంతో ప్రణాళికను అమలు జరపాలని ఆశయం ఇందులో 1493 కోట్ల రూ॥లు వ్యవసాయాభివృద్ధికి, నీటి పారుదల సౌకర్యాల నిర్మాణానికి,

(41-వ పేజీ చూడండి)

మాధవ అండ్ కో

పోస్టుబాక్సు నెంబరు 56, విజయవాడ

ఈ దిగువ పేర్కొన్నవి మావద్ద దొరుకును

1 హెచ్ యం వి కరెంటు, డ్రై బ్యాటరీ రేడియోలు
2 మర్ఫికరెంటు, డ్రై బ్యాటరీ రేడియోలు
3, రోమర్ డ్రై బ్యాటరీ రేడియోలు
4 సిరోక్కో డ్రై బ్యాటరీ రేడియోలు
5 యలిసన్ డ్రై బ్యాటరీ రేడియోలు
6 హెచ్ యం వి & కొలంబియా గ్రామఫోనులు, రికార్డులు
7 హెచ్ యం వి ఎలక్ట్రికల్ గృహపరికరములు
8 రెమింగ్టన్ కంపెనీవారి పోర్టబుల్ టైపురైటర్లు & రిబ్బన్సు & కార్బన్సు
9 హార్మోనియములు & బుల్ బుల్సు
10 గ్రామఫోను & రేడియో విడి సామానులు
11 కారు బ్యాటరీలు & డ్రైబ్యాటరీలు
12 స్టీల్‌మాస్టరు కంపెనీవారి మడత కుర్చీలు, సోఫాలు, వగైరా.

సిరోక్కో & రోమర్ డ్రై బ్యాటరీ రేడియోలకు

ప్రతిజిల్లాలలో యేజంట్లు కావలెను.

రేడియోలు, గ్రామఫోనులు గ్యారంటీగా రిపేరు చేయబడును

బ్రాంచి:—గవర్నరుపేట, విజయవాడ.

భారత పాకిస్తాను సంబంధాలు


★

(ప్రొఫెసర్ [illegible])

అంతర్జాతీయ సంబంధాలు ఒక రోజులో గాని ఒక శతాబ్దంలో గాని ఏర్పడేవి కావు రెండు సన్నిహిత దేశాలను ఏకం చేసే టటువంటివన్నీ, వ్యతిరేకం చేసే టటువంటివన్నీ సంఘటనలతో కాకుండా అవి పరిణామం పొందుతాయి రెండు పక్షాలమధ్య అన్యాయకారణంగా విభేదాలు ఏర్పడే సందర్భంలో, ఉభయ పక్షాలూ సన్నిహితమైన వైనప్పుడు విభేదాలు మరింత తీవ్రంగా ఉంటాయి సాన్నిహిత్యం కారణంగా ఇరుగు పొరుగుల మధ్య స్నేహభావం మరింత దృఢం అయే అవకాశం ఉన్నదనుకుంటాం గాని, వ్యక్తులకూ దేశాలకూ కూడా సంబంధించిన అనుభవాన్ని బట్టి సంబంధాలెంత సన్నిహితంగా ఉంటే విద్వేషాలంత హెచ్చుగా ఉండటం జరుగుతుంది

ఇద్దరు సహోదరులు ఆస్తి పంపకాల విషయంలో తగాదాపడ్డప్పుడు వారిద్దరి మధ్యా పెరిగే వైషమ్యం ముఖం ఎరగని వారిద్దరి మధ్య ఎన్నడూ కలగదు ఇది సహజమే అనాలి, కనీసం దురూహ్యం కాదు ఇద్దరు పరాయివాళ్లు పోట్లాడుకున్నప్పుడు తగాదా అల్లుకుపోయే కారణాలుండవు కాని ఇద్దరు సోదరులు పోట్లాడుకున్నప్పుడు ఒకడేయందు తమ సమానాలు లోపించటమే రెండవవాడు హెచ్చుమీరటానికి కారణమవుతుంది ఎందుకంటే ఇక్కడ ఆశ నిరాశ అవుతున్నది నిరాశతో పాటు పగకూడా పెరుగుతుంది ఇట్టి మన స్తత్వమే లెబనాన్ ఇస్రేల్‌ల మధ్యా, ఇస్రేల్ అరబ్బులమధ్యా, అరబ్బుల యూదులమధ్యా, ఫ్రాన్సు జర్మనీలమధ్యా, క్రోట్స్, శ్లావ్స్, సెర్బ్సమధ్యా, గ్రీకుల ఇటాలియనుల మధ్యా, రష్యన్ జర్మన్‌ల మధ్యా వైషమ్యాలకు దారితీసింది ఇండియాలో బ్రిటిష్‌వారి నైపుణ్యంవల్ల ఏర్పడిన సరికొత్త దేశాన్ని (పాకిస్తానును) గురించి ఆలోచించినప్పుడు విభజన కోరిన వారూ, ఇష్టంలేకుండానే విభజనకు ఒప్పుకున్నవారూ వేరు వేరు ప్రాచీన జాతులలో సముద్భవించినవారు కారనీ, అందరూ ఒకే జాతిలో జన్మించినవారనీ మరువలేము పశ్చిమ పాకిస్తానుకు వలసవెళ్లిన వారూ, అది ఏర్పడక పూర్వం ఎంతో కాలం అక్కడనే ఉండినవారూ కూడా నాటికి 90 పాళ్లు తొలుత హిందువులుగా ఉండి ఆధునిక భారతీయ చరిత్రకాలంలోనే, హెచ్చుగా ప్రోద్బలంచేత మతం మార్చుకున్నవారే మతం మార్చుకున్న వారికీ, తమ పూర్వ మతాచారాలనే అనుసరించిన వారికీ మధ్య ఏర్పడిన వైరుధ్యం కూడా సనాతనమైనది కానేకాదు వీరికి జాత్య సామ్యం ఉన్నదనీ ఒకే చారిత్రక సంప్రదాయం, నైసర్గికఐక్యతా ఉన్న విషయం చాటు కావలసినంత కారణం లేదు ఈ రెండుపక్షాల మధ్య ఇంత సాన్నిహిత్యం ఉంటబట్టే ఇటీవల ఏర్పడిన విభేదాలు విషమించి అర్థరహితమైన ద్విజాతి సిద్ధాంతానికి దారితీశాయి 1947 48 లో జరిగిన దారుణ కార్యక్రమం ఫలితంగా పశ్చిమ పాకిస్తాను ఏర్పడటంతో ఈకుంటి సిద్ధాంతానికి కాళ్లు వచ్చినట్లయి, అక్కడ అచ్చగా ముస్లిముల రాజ్యం ఏర్పడింది తూర్పు పాకిస్తానునుండి అరకోటిమంది హిందువులను పంపివేసిన వైనం చూస్తే తూర్పు పాకిస్తానుకూడా పశ్చిమ పాకిస్తాను ననుసరించే ధోరణి కనపడింది అయితే పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం అనుభవం నుండి గుణపాఠం నేర్చుకున్నవారై ఇంకా ఒక కోటి మంది హిందువులు తూర్పు బెంగాలులో భయోత్పాతం మధ్యనే ఉండిపోయినారు రెండు సమీపదేశాలు, అందులో ఒకటి ద్విజాతిసిద్ధాంతాన్ని అవలంబిస్తున్నది రెండవది ఆ సిద్ధాంతాన్ని ఖండించటమేగాక తన అండన ఉన్న 4 కోట్లమంది ముస్లిములూ ఇతర జనాభాలో అంతర్భాగంగా భావిస్తున్నది

ఇండియా పాకిస్తానులు పరస్పర విరుద్ధ జాతీయ సిద్ధాంతాలు ఎలా ఏర్పడ్డాయో చూపటానికీ, పాకిస్తాను అల్పసంఖ్యాకుల పక్షాన అవలంబించే వైఖరి కారణంగా భారత దేశంలోని తీవ్రవాదులు ప్రతీకార వాంఛతో అదే ద్విజాతి సిద్ధాంతాన్ని ఆధారం చేసుకుని ఈ దేశంలో ఒకేజాతికి



ఉభయ బెంగాలులలోనూ, అసాం, త్రిపురాలలోనూ జరిగిన మత మారణహోమాలను చల్లార్చడానికిగాను పాకిస్తాను ప్రధాని ఢిల్లీ వచ్చి భారత ప్రధానితో 1950 ఏప్రిలు 8న ఒక ఒడంబడిక చేసుకున్నాడు ఇది ఉభయదేశ అల్పసంఖ్యాకుల ధనప్రాణ మానాలరక్షణకు సంబంధించినది పాకిస్తాను ఈఒడంబడికను పూర్తిగా అమలుజరపలేదు

స్థానమున్నదనీ రెండవజాతికి పాకిస్థానులోనే స్థానమున్నదనీ ఏవిధంగా వాదిస్తున్నారో రుజువు చేయటానికి ఇంతదీర్ఘంగా విషయ ప్రస్తావన చెయ్యవలసి వచ్చింది ఈ దేశంలో మత విచక్షణారహిత లౌకిక రాజ్యాంగ వ్యవస్థ ఏర్పరచటానికి అసలు జరగటానికి కాంగ్రెసు ప్రభుత్వం ఎంతగా కృషి చేసిందో, ఇందువల్ల ఇక్కడి అర్థ కోటి ముస్లిము ప్రజలలో ఎంత విశ్వాసం కలిగిందో పైవారికి తెలియదు హిందూ మహాసభ ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రతిఘటించుతూ తద్విరుద్ధ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నది ఇటువంటి సంస్థే ముస్లింలీగ్ కూడానూ ఈ రెంటిలోనూ సభ్యత్వంగల వారికి భారత జాతీయ కాంగ్రెసులో సభ్యత్వం లేదు జిన్నా తాత బోరా హిందువుడు, సర్ మహమ్మద్ ఇక్బల్ తాతకూడా హిందువుడే నన్న విషయం కాంగ్రెసు పరిగణిస్తున్నది తన మతాన్ని ఆరాధనా విధానాన్ని ఎవరైనా మార్చుకో వచ్చునని అంత మాత్రాన వ్యక్తియొక్క గత ఆచార సంప్రదాయాలు గాని భావి రాజకీయాశయాలు గాని మారవనీ కాంగ్రెసు వాదిస్తోంది

పాకిస్తాను గతాన్ని గురించిన ప్రధానాంశాలివే ,వీటిని సరిగా అవగాహన చేసుకుంటే, ప్రస్తుతం ఉభయ దేశాలూ అనుసరిస్తున్న విధానాలు బోధపడతాయి మన పాకిస్తాను సోదరులు గతాన్ని పూర్తిగా తుడిచిపెట్టి, తమ ప్రస్తుత విధానాలపై దాని ప్రభావం లేకుండా చేసుకోవాలని చూస్తున్నారు కాని ఇలా తుడిచిపెట్టడంలో గల సహజమైన అడ్డంకులు పాకిస్తాను నాయకుల ఆశయాలను విఫలం చేస్తున్నాయి ముఖ్యంగా తూర్పు బెంగాలులోని ముస్లిములు, పశ్చిమ బెంగాలులో లాగే, బెంగాలీభాష మాట్లాడడమే కాక పుస్తక రచనలో, బెంగాలీ భాషలో కవిత్వమూ, తాత్విక విషయాలూ రాయడంలో, హిందువులను మించిపోయినారు ఉడుపులు ధరించటంలోనూ, ఆచార వ్యవహారాలలోనూ, ఉర్దూ అరబ్బీ భాషలు తెలియక పోవడంలోనూ హిందువులతో సమంగా ఉంటారు ముస్లిం మతాభిమానానికీ ఉర్దూ అరబ్బీభాషా పరిచయానికీ ముడిపెట్టడానికి విశ్వప్రయత్నం జరుగుతున్నది గాని ఫలించడం లేదు సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలోకి మతవాదం ప్రవేశించడమూ, జాతీయైక్యతకు భాష తోడ్పడక పోగా మత వైషమ్యాలు కారణంగా దాని ప్రభావం నిర్మూలించబడటమూ ఈ యుగపు దౌర్భాగ్యమే

అంతఃకలహాలు సమసిపోతాయన్న ఆశతో అంగీకరించిన దేశవిభజన ఇండియా పాకిస్తానుల మధ్య మరింత పెద్ద అగాధం ఏర్పడడానికి కారణభూతం కావడం ఎంతైనా శోచనీయం 1948లో పాకిస్తాను బహిరంగంగా ఎట్టి జంకుగొంకులు లేకుండా తన సైన్యాలనూ యుద్ధ సామగ్రినీ కాశ్మీరుపైకి పంపకం చెయ్యడమూ ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాను చేసే నిర్భయ ఎడివాదాలూ బాహాటంగా అది అమెరికా బ్రిటనులనుండి ఇండియాకు విరుద్ధంగా మద్దతు యాచించడమూ కాశ్మీరు విషయంలో ఇండియా పాకిస్తానులకు గల తగాదాను పరిష్కరించడానికని ఆస్ట్రేలియా పెద్దలు ముందుకు వస్తాండడమూ—వీటిని బట్టి, ఈ తగాదా సాగదీసి విభేదాలు పెంచడానికి ముందే పన్నాగం జరిగినట్టు రుజువవుతోంది పరిష్కర్త తనకు తానై రాజీ కుదురుస్తానని తగాదా పడేవారి మధ్య కలగజేసుకోవడం ఎక్కడా విన్నదీ కన్నదీ గాదు తగాదా పడ్డవారిలో నే ఒకరుగాని, ఉభయులూ గాని మధ్యవర్తి వద్దకు వెళ్లి తగాదా పరిష్కరించ మనడమే రివాజు ఈ సందర్భంలో అటువంటి రివాజు పాటించబడకపోగా ఒక పక్షంవారు వొద్దో అని మొత్తుకుంటున్నా వినకుండా మధ్యవర్తులు వ్యవహారంలో జోక్యం కలిగించుకోవడాన్ని బట్టి తెర వెనకనుంచి వచ్చే ప్రేరణ పక్షపాతంతో కూడుకొన్నదే గాని, న్యాయంతో కూడుకొన్నది గాదని స్పష్టమవుతోంది

ప్రజాభిమతాన్ని కూడా తరుచు పాటించకుండా పాకిస్తానుతో సఖ్యం చేదామని ఇండియా సర్వవిధాలా ప్రయత్నిస్తున్నప్పటికీ ప్రతిసారీ ఇండియాకు విద్వేషం ఎదురు కావడమే గాక, పాకిస్తానుపై దురాక్రమణ యత్నిస్తున్నదన్న ఆరోపణకూడా జరుగుతోంది కాందిశీకుల ఆస్తులను వప్పగిస్తానని అపహృత స్త్రీలనందరినీ వప్పగిస్తానని చేసిన వాగ్దానాలను పాకిస్తాను పూర్తిగా చెల్లించనే లేదు వప్పగించిన కొద్దిమందికూడా ముసలివారూ, మూలిగే వారూ అని తెలుస్తున్నది తాను పాకిస్తానుకు చేసిన ఏడు యాత్రలను హాస్యధోరణిలో వర్ణిస్తూ ఒక రైల్వే ఇంజనీరు, తాను ఎట్లాగో ప్రాణాలతో ఇవతల పడ్డాననీ, రావలసిఉన్న 8 కోట్ల ఆస్తికిగాను 10లక్షల విలువగలది మాత్రమే తీసుకు రాగలిగాననీ అన్నాడు ఒక గాహోగ వైద్యుడు రెండు వారాలపాటు బొంబాయికి రాగా అతని ఆస్పత్రీ మందుల షాపూ స్వాధీనం చేసుకొని ఎవరో పాకిస్తానీవాడికి ఇచ్చే

(48-వ పేజీ చూడండి)



ఏప్రిల్ 8 ఢిల్లీ ఒడంబడిక ఉభయదేశ ప్రజలలోకన్న కూడా సరిహద్దులోగల ప్రజలకు ఆనందపారవశ్యం చేకూర్చింది హిందూముస్లిములు ఆలింగనం చేసుకున్నారు ఈ దృశ్యంలో ముస్లిము సిక్కుల ఆలింగనం కానవగును పాకిస్తాను దుశ్చర్యలవల్ల ఇండియా పాకిస్తానుల మధ్య శా తిభంగం కలిగితే అసంఖ్యాక ప్రజలకు తీరని చింతేర్పడుతుంది

పార్టీలు ప్రణాళికలు

శ్రీ వేలూరి తారకం

★

ఇంకొక ఆరుసెలలలో స్వతంత్ర భారత రాజ్యాంగం కింద వయోజన వోటుహక్కుతో జనరలు ఎన్నికలు జరుగబోతున్నాయి ఇదివరకు జనాభాలో నూటికి 14 గురికి మటుకే వోటువుండేది ఇప్పుడు నూటికి యాభైమంది వోటు చెయ్యవచ్చు మతి తిన్నగా వుండి 21 ఏళ్లు పైబడినవారంతా, చదువుకోనివారైనా సరే, ఆస్తిపాస్తులు అసలు లేకపోయినా సరే వోటుచెయ్యవచ్చు అంటే రాబోయే ఎన్నికల్లో సుమారు 17 కోట్ల మంది జనాభాకు వోటుచేసే హక్కువుంది ప్రపంచంలో ఇంతమంది వోటర్లతో ఎన్నికలు జరిపిన దేశం యింతవరకు యేదీలేదు

రేపు జరగబోయే జనరల్ ఎన్నికలలో అరడజనుకు పైగా పార్టీలు పోటీచేస్తాయి అధికారంలోకి తమ్ము రానిస్తే ప్రజలకు తాము చేయబోయే మేళ్లు ఏమిటో, అందుకు అనుసరించదలచిన విధానాలు ఏమిటో వివరిస్తూ ఆయాపార్టీలు ఎన్నికల ప్రణాళికలను ప్రకటించాయి ఈ ఎన్నికల ప్రణాళికలలో చేసే వాగ్దానాలను ఆపార్టీలు ఎంతవరకు అమలు జరుపుతాయి అన్నది వాటి చిత్తశుద్ధిమీదనూ దేశంలో వాటకిగల ప్రాబల్యం మీదనూ ఆధారపడి వుంటుంది ఒకవంక, చేసిన వాగ్దానాలను చెల్లించలేమని తెలిసికూడా ఉత్తరకుమారప్రజ్ఞలు పలికే పార్టీలూ వున్నాయి, అన్నివర్గాల ఓట్లూ సంపాదించడంకోసం ఒక్కసారిగా వేషభాషలు మార్చివేసుకున్న తీవ్రవాదులూ వున్నారు ఇక రెండోవంక చెప్పిన పనులన్నీ తప్పక చెయ్యాలనే ఆశయావేశంగల పార్టీలుకూడ వున్నాయి కాని చివరికి ఏమి సాధించగలుగుతాము అనేది కేవలం మన సంకల్పాలమీద, ఊహలమీదే ఆధారపడి వుండదు ఇప్పటి స్థితిగతులను సరిగా గ్రహిస్తేనే, ముందు చేయగలిగేది స్పష్టంగా బోధపడుతుంది కాబట్టి ఈ ప్రణాళికలు ఎంతవరకు వాస్తవిక దృష్టిని అలవర్చుకున్నదీ పరిశీలించటం ముఖ్యం, దేశంలోని నిజపరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవడం యిందుకు అవసరం

మనదేశపు మొత్తం ఆదాయం రూ 8700 కోట్లు మనదేశంలో సగటున వ్యక్తి ఆదాయం ఏడాదికి 50 డాలర్లు అయితే అమెరికాలో 1000 డాలర్లు నియంతృత్వ పరిపాలనకింద యెంతో కృషి చేసే రష్యాలో వ్యక్తి సగటు ఆదాయం 310 డాలర్లు అమెరికాలో పారిశ్రామిక యంత్రాలపై పెట్టుబడి 38,000 కోట్లు మన దేశంలో 750 కోట్లు అమెరికా జనాభాకు రెట్టింపు పైన మన జనాభా

మనదేశంలో భూమిసగటున వ్యక్తికి అర ఎకరంకూడా లేదు మనకన్న 6 రెట్లు 20 రెట్లు ఎక్కువ ఆదాయంవున్న రష్యా అమెరికాలను చూపులో పెట్టుకొని వాటితో ఒక్కసారిగా సమానమై పోవాలనుకుంటే అది భ్రమ మన ప్రజలలో నూటికి 80 మందికి పైగా చదువురానివారు మనకు ముఖ్యసమస్య ఆహారసమస్య ఈ నాలుగేళ్లలో కేవలం దిగుమతులపైనే 500 కోట్ల రూ ఖర్చుపెట్టాం జనాభా 1941-51 మధ్య 100 కి 13 పాళ్లు పెరిగింది

వీటి అన్నిటనిబట్టి తేలుతున్న దేమంటే ఏ పార్టీ ప్రణాళికనైనా రెండు దృక్పథాల నుంచి చూడాలి ఒకటి, అది ఆచరణ సాధ్యమా? రెండు ఆ పార్టీ ఆ ప్రణాళికను నిజంగా అమలు జరుపగోరుతున్నదా?

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

కమ్యూనిస్టు పార్టీవారు ఎన్నికల ప్రణాళిక అంటూ యింకా ప్రకటించలేదుగాని తాము అనుసరించబోయే కార్యక్రమాన్ని దిఙ్మాత్రంగా యిదివరకే సూచించారు. ఈ కార్యక్రమాన్ని చూస్తే, ఉట్టికే ఎగరలేనివాళ్లు స్వర్గానికి ఎగిరినప్పుడు మళ్లీ ఎల్లా బొక్కబోర్లగా పడి నేల కరవాల్సివస్తుందో అర్థం అవుతుంది నిజానికి ఈసారి కమ్యూనిస్టుప్రణాళిక విప్లవం యొక్క ఎర్రసిరాతో వ్రాసింది కాదు ఎక్కడా హాహూ్హ పెహూ్హ లేదు

అంతేకాదు, విదేశీయ పెట్టుబడిదార్లతో సంబంధం లేకుండావున్న "జాతీయ పారిశ్రామికులను" ఎంతో బుజ్జగిస్తున్నారు వీరి సహకారంకోసం ఎదురు చూస్తున్నారు విదేశీయ పెట్టుబడిదార్ల ఆస్తులను మటుకే జప్తుచేసుకుంటామనీ, జాతీయ పెట్టుబడిదార్లను కాపాడతామనీ, అభయహస్తం ఇచ్చారు!

ఇది నిజమా? కాదు ఎవరో కమ్యూనిస్టు పార్టీపేరిట ఫోర్జరీ చెసిన ప్రణాళిక ఇది అని కొంతమంది విప్లవాత్మకమైన దీక్షతో శంకించవచ్చు కాని ఇది యథార్థం

ఒకపక్క పరిశ్రమలను జాతీయం చెయ్యడం, మరోపక్కన భూమిని జాతీయం చెయ్యడం—మొదట్నుంచీ కమ్యూనిస్టుపార్టీకి ఇవి రెండూ ముఖ్య ప్రచార ఆయుధాలు ఈ రెంటినీ ఈసారి ఒరలోంచి తీయలేదు అసలు అడుగున పడేశారు చిత్రమేమంటే, "ఇంకా కాంగ్రెసైనా పదేళ్ల తర్వాత పరిశ్రమలను క్రమేపీ జాతీయం చేస్తానని అంటుంటే, కమ్యూనిస్టులు ఆ వూసే ఎత్తుకోలేదు పెట్టుబడిదారుల చేతుల్లో పరిశ్రమలు ఉండకతప్పదని పార్టీ ఇప్పటిధోరణి

స్వతంత్ర భారత చతుర్థ వార్షికోత్సవ సందర్భమున

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా హృదయ పూర్వక వందనములు

గ్యారంటీకి పని నైపుణ్యానికి, మన్నికకు ప్రసిద్ధి పొందిన



"రాజా బ్రాండ్"

బంగారు కవరింగు గాజులు.

కలరు 10 సం॥ గ్యారంటీ

అమూల్య లోహపు ముక్కలపైన దళసరి అసలు బంగారు రేకును వేడివల్ల అతికింపబడిన కట్టురేకు తీగెలతో తయారు చేయబడినవి ఆర్డరుతో 800 ఆభరణముల క్యాటలాగు వుచితంగా పంపబడును

నేడే ఆర్డరు వ్రాయండి:

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ, (రిజిష్టర్డు)

రాజా బిల్డింగ్సు, పార్కు రోడ్, మచిలీపట్నం

భూమి విషయంలోకూడా అంతే ఇక్కడ కమ్యూనిస్టుపార్టీకీ కాంగ్రెసుకూ, జమీందార్లకు నష్టపరిహారం ఇవ్వటంవిషయంలో తప్ప భేదం యెక్కువ లేదు సహకార వ్యవసాయ విధానం (*Cooperactive farming*), భూమిలేని వ్యవసాయ కూలీలకు పొలాలివ్వటం, ఒక్క కమ్యూనిస్టు పార్టీ విధానమే కాదు ఇంకా సోషలిస్టు పార్టీ ప్రణాళికే ఒక అడుగు ముందుకు వేసింది ప్రతి భూస్వామిదగ్గర్నుంచీ 30 ఎకరాలకు పైగానున్న భూమిని తీసేసుకొని వ్యవసాయకూలీలకు పంచిపెడతా మంటున్నారు సోషలిస్టులు అయితే కమ్యూనిస్టు పార్టీ రైతుల అప్పులను రద్దుచేస్తానంటోంది

ఈ మాట యింకే పార్టీ ప్రణాళికలోను కనపడదు రైతులకు చౌకబారు వడ్డీమీద ప్రభుత్వం అప్పులు ఇవ్వగలదని మిగతా పార్టీలు హామీలు ఇచ్చాయి కాని ఉన్న అప్పులను ఎగవేసిన ఊరుకుంటామని రైతులకు భ్రమ కల్పించలేదు అయితే కమ్యూనిస్టుపార్టీ విధానంలో ఇంత విప్లవాత్మకమైన మార్పు—నిజానికి దీని విప్లవవిరుద్ధమైన పరిణామం అనాలి—రావడానికి కారణం ఏమిటో తేలిగ్గానే ఉహించవచ్చు పాత వేషాలన్నీ పనికి రాకపోగా, కమ్యూనిస్టు పార్టీ ఈ కొత్తవేషంతో ప్రజల్ని బులిపించాలని చూస్తున్నది ఆరంభించిన విప్లవంలో నడుం విరిగి మళ్లీ పుంజుకోడానికి వేసిన ఎత్తే ఈ ప్రణాళిక నిజానికి కమ్యూనిస్టుపార్టీకి ఏకపక్ష నియంతృత్వంలోతప్ప బహుపార్టీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదు, అభిమానంలేదు వాళ్ల ప్రణాళికలో వాక్ స్వాతంత్ర్యం ప్రకటనాస్వాతంత్ర్యం గురించి హామీ ఇవ్వబడింది ఇది కేవలం హాస్యాస్పదం కమ్యూనిస్టు రాజ్యంలో వీటికి స్థానం లేదు

ఒతిస్వాతంత్ర్యాన్నీ వ్యక్తిస్వాతంత్ర్యాన్నీ కోల్పోదలచినవారే వచ్చే ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీకి వోటుచేస్తారు

మహాసభ మతం

ఇంక హిందూమహాసభ మహమ్మదీయులపై అక్కసుపడటం తప్ప ఈ పార్టీకి వేరే ఆలోచన లేదు అయినా వోటర్లకు వాగ్దానాలు చెయ్యాలి గాబట్టి తనూ ఒక ప్రణాళిక తయారుచేసింది భూమివిధానంలో మార్పులు తెస్తుండట గాని ఇది మటుకు సమయం కాదట మిగతా పార్టీలన్నీ ఈ భూసమస్యనుగురించే ముఖ్యంగా మథనపడుతూంటే, ఈ పార్టీకి సమయం ఇంకెప్పుడో వస్తుందట

పాకిస్తాన్‌ను ప్రజాస్వామిక విధానాల ద్వారా ఇండియాతో ఏకం చేస్తారట ఇది ఇంకే పార్టీకూడా అనని విషయం అందులో ఈ ఐక్యత హిందూమహాసభవల్ల సిద్ధించటం ఊహాగానం

పెట్టుబడిదార్లకు యెట్టి ఆటంకం లేకుండా వారికి పూర్తి స్వేచ్ఛను ఇవ్వటం వారి ప్రణాళికలో ఒక అంశం కంట్రోళ్ళను రద్దుచెయ్యటం మరొక అంశం ఇదివరలో ఎలా వున్నా, కంట్రోళ్లు ఉండటమే మేలు అనే అభిప్రాయం, నమ్మకం ప్రజలలో స్థిరపడినా ఒకసారి కంట్రోళ్లను తీయటం జరిగింది, దాని దెబ్బనుంచి మనం యింకా తెప్పరిల్లుకోలేకపోతున్నాం

యుద్ధం వస్తే అందులో మనం చేరాల్సిందే అని మహాసభ మతం


ఈ పార్టీకి కొద్దిగా బి తరగతి రాష్ట్రాలలోను పంజాబు బెంగాల్ లలోను అంతకంటె ఎక్కువగా యు పి లోను సీట్లు రావచ్చు.

కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ.. ఇత్యాదులు

కాందిశీకసమస్య, కాంగ్రెసు మీద అసంతృప్తి ఈ రెంటినీ పురస్కరించుకొని ఈ పార్టీ పుట్టింది ఉద్యోగులలో లంచగొండితనం, అవినీతి, నిర్మూలించాలనీ నేరస్థులను శిక్షించాలనీ వీరివాదం; ఇది ఎవరూ కాదనరు

ఇక విదేశాంగవిధానం గురించి వీరు చెప్పేదేమంటే, "ప్రపంచాన్ని రక్షించాలన్న వెర్రి తాపత్రయం విడిచిపెట్టాలి, ఏదిఏమయినాసరే, భారతదేశం తటస్థవిధానాన్నే అవలంబించాలి" ఈ తటస్థ విధానం కేవలం నేతివాదంగా కన్పిస్తున్నది అమెరికా కూటమికీ రష్యా కూటమికీ వచ్చే వివాదలలో భారతదేశం అనవసరంగా జోక్యం కల్పించుకోకూడదనిమాట నిజమే అయినా, ఇరుపక్షాలమధ్య సామరస్యం కుదర్చడానికీ తద్వారా ప్రపంచాన్ని రక్షించడానికీ ఎందుకు ప్రయత్నించరాదో అర్థం కావడం లేదు

(46-వ పేజీ చూడండి)




పై చెప్పబడిన వ్యాధి యెన్ని సంవత్సరములనుంచియున్ననూ యెంత సోడావుప్పు సేవించియున్ననూ ఏ వయస్సులో యున్ననూ గ్యారంటీగా బాగుచేయబడును

పి సుబ్రహ్మణ్యాం,
పరిణామశూలలకు స్పెషలిస్టు,
177 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1



నిత్య వ్యవహారాలలో నీరసించిన తండ్రికి జబ్బునుంచి కోలుకొంటూవున్న తల్లికి దిన దిన ప్రవర్థమాన మౌతూవున్న బాలునకు జీవామృతమే బలోత్సాలను ఇస్తూవున్నది



అసమర్థుని జీవితయాత్ర

"సురాజ్"

రుగుమీద కూర్చుని బీడీ దమ్ము లాగుతున్నాడు రామయ్య పంతులు - సందు చివార కునికిపాట్లు పడుతున్న పంచాయితీ బోర్డువాళ్ళ వీధి లాంతరుమీద దృష్టి నిలుపుతూ తలుపులు బార్లా తీసి వున్నాయి కేశిగాడు బ్రైడూ ములైటు గుడ్డి కాంతిలో కునికిపాట్లు పడుతూ అక్బరు పాఠాన్ని చదివిందే పదిసార్లు వల్లిస్తూన్నాడు లోపల రామయ్య తిన్న పింగాణి కంచంలో అన్నం వడ్డించుకుంటూ నరసమ్మ ఒక్కసారి కేక వేసింది. - 'ఓరే కేశీ! కునికిపాట్లు పడుతూ చదువుతే వళ్లు చీరెయ్య గలను!' అని

ఆ అరుపుతో వీధి లాంతరకేసి తదేక ధ్యానంతో చూస్తున్న రామయ్యా, గోడకి జార్లపడి నిద్రపోతూన్న కేశిగాడూ ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చారు

రామయ్య హుషారు రెట్టించి బీడీ దమ్ము లాగటం మొదలెట్టాడు కేశిగాడు నీళ్ళ ప్రవాహంలో "అక్బరు మొగలాయి రాజుల్లో గొప్పవాడు ఆయన హిందువులకి ముస్లిములకీ నచ్చిన క్రొత్తమతమును స్థాపించెను పలువురు రాజస్త్రీలను వివాహము చేసుకొనెను" అంటూ సహంసహం మాటలు మింగేస్తూ చదవటం మొదలు పెట్టాడు నోట్లో ఆవకాయీ అన్నం కలిపిన ముద్ద పెట్టుకునే మళ్ళీ నరసమ్మ ఉరిమింది - "ఓయ్ వెధవ కేశీ! తురకాడు హిందువులను పెళ్లి చేసుకోడం- హిందువు తురకాళ్లని-వెధవలు వాళ్లు గొప్పవాళ్లా? అలాంటి ఫాజీకోర్లను గురించి చదువుతే, వీపు చీరేస్తా! అక్బరుట! - లుచ్ఛా" ఉన్న పళంగా నోట్లోవున్న ఆవకాయీ అన్నమూ ఎదురుగుండావున్న ఆవకాయి రాచ్చిప్పమీద, అన్నం గిన్నెమీదా కూడ దబుక్కున పడింది

విసుక్కుంటూ నరసమ్మ అంది "ఓరి దురదృష్టపు వెధవా! రేపు ఆవకాయీ, అన్నం కూడా లేవు చావు వెధవా! నిద్దర మత్తు మొద్దూ నా యెంగిలి దానిమీద పడింది"

ఏడుపు మొహం పెట్టుకుని, కనుబొమ్మలు చిట్లించుకుంటూ పుస్తకం మూసి కేశిగాడు నరసమ్మవున్న గదిలోకి వెళ్లాడు.

ఏడుపు స్వరంతో మాటలు సాన వేస్తూ "మరి చద్దిఅన్నం లేకపోతే స్కూలుకి వెళ్లే దెలాగే" యింకా కేశిగాడి మాట పూర్తికాలేదు నరసమ్మ తిట్టడం మొదలు పెట్టింది

"ఎంగిలి వెధవా! యిప్పణ్ణుంచీ యిట్టాంటి యేబ్రాసి పనులు చేస్తావట్రా! బడికి వెళ్లకపోతే బుర్ర గొరిగించుకుని యింట్లో కూచో! ఏబ్రాసీ! వెళ్లు పుస్తకం దగ్గర తగలడు - వెళ్లవే!"

ఏడుపుస్వరం పెద్దది చేసి కేశిగాడన్నాడు - "అయితే మరి అక్బరుపాఠం చదవద్దన్నావ్?"

"అలాంటి వెధవ చదువులు చెప్పే కుర్రాళ్ళని పాడుచేసేది వరసంకలనం! ఆడాళ్లూ మొగాళ్లూ ఎందుకూ పనికిరాకుండా పోడానికి"

"అయితే పాఠం చదువుతే పాడవుతారటే అమ్మా"

"ఏడిశావ్! మరి ఆ ముండ కుంతి ఏం చేసింది! పక్కింటి వెధవతో లేచిపోలేదూ! పాడుముండ! మన సంసార మర్యాదంతా మంటగలిపేసింది"

'కుంతి అక్కని తిడతావెందుకే అమ్మా! అది బావతో వెళ్లిపోయింది! బావ మంచివాడే అమ్మా! ఎంచక్కా ఉంగరాల జుట్టూ, కళ్ళద్దాలూ——"

"వాళ్లగురించి మాట్లాడితే నోటికి వాతేస్తా వెధవా? బావ బాగుంటాట్ట! కాపవెధవ, బండివాడి క్రాపూ వాడూను కులం, గౌరవం తాహతూ! మరి కుంతికేం పొయ్యేకాలం! మిడిసిపడుతూండేది ముండ! ఏముంది దాని తల్లే అంత! శిరం టకపోయినా జీడికాదూ!"

"అమ్మోయ్! బావతమ్ముడు మొన్న మన గోడమీద జీడికి బంటెవరోయ్ అని రాసశాడే! పైగా నేను కొట్టపోతే మన అక్కయ్యే వాళ్ళ అన్నయ్యని తీసుకుపోయిందని అరుచుకుంటూ పారిపోయాడు! అమ్మ ఎక్కడేనా ఆడాళ్లు మొగాళ్లని తీసుకెడతారా!'


తింటూన్న కొత్తావకాయి అన్నం ఘూటూ, వాడి మాట్లధోరణీ సహించలేక పోయింది నరసమ్మ మంచినీళ్ల గ్లాసు చేతులోవుంటే దాన్ని వాడిమీదికి ఓవిసురు విసిరింది దెబ్బ తగిలిన చోట చేతులతో గట్టిగా పట్టుకుని గట్టిగా రాగాలు పెట్టుకుంటూ ఏడుస్తున్నాడు నరసమ్మ యింకా ఉక్రోషంలోనే "తెగు లణగిందా! చావు వెధవా!" అని అరుస్తోంది రామయ్య పంతులు విసుక్కుంటూ లోపలికి వచ్చాడు రక్తం చివురుస్తూన్న కేశిగాడికాలు చూసి "వాడిమీద అలా విరుచుకు పడతావెందుకూ అమ్మ శక్తిలాగ! చూడు పసివాడికి రక్తం ఎలా చివురుస్తోందో! కాళ్లు విరగ్గొట్టెయ్ యిక నీకు కోపం తీరుతుందేమో! శనిలా నా ప్రాణానికి చుట్టుకున్నావ్!" విసుక్కుంటూ అన్నాడు

కుర్రాడి కాలుకి కొబ్బరినూని రాస్తూ, "పోయిపడుకో వెధవా! నీ ఖర్మ నా ఖర్మ యిలా కాలింది" అన్నాడు బాధగా రామయ్యపంతులు

ఇక అంతటితో నరసమ్మ నెత్తిమీద నీళ్ళకుండ పగిలింది రాగాలాపన చేస్తూ మొదలు పెట్టింది కంచంలో ఓచేయీ నెత్తిమీద మరో చెయ్యీ పెట్టుకుని హంగామా చేయటం మొదలుపెట్టింది "ఔను మరి శనిగ్రహాన్ని కానూ! తిట్టండి! మా వాళ్లు మీరు తిట్టడానికే నన్ను మీకిస్తే! మరి ఆడబ్రతుకు ఏంజేస్తానూ! దాసీ దానిలా యింట్లో చాకిరీ చేయటానికీ మీ చేత చీవాట్లూ చెప్పదెబ్బలూ పడటానికీ నా బ్రతుకు అంకితంయిస్తే!"

ఇలా చిన్న విషయంతో ప్రారంభమై ఏడుపులూ పెడబొబ్బలూ పెరిగి పెరిగి పెద్దవై ఆ తింటూన్న అన్నం అలానే వుంచేసి అలకపాన్పు నరసమ్మ చేరి వెక్కి వెక్కి ఏడుస్తూ పడుకోవటమూ, రామయ్య పంతులు మరి పెదవేనా కదపకుండా అన్నీ సవరించి ఎంగిళ్లు సహితంలాగు చేసి తలుపులు జాగ్రత్తగా వేసుకుని పడుకోవటం అలవాటై పోయింది అది నరసమ్మకు అలవాటూ మిగతా పని యావత్తూ రామయ్యకు పరిపాటి ఎన్ని తిట్టుకున్నా తిమ్మకున్నా బుద్ధభగవానుడిలా, గు

(34-వ పేజీ చూడండి)



పిచ్చెక్కిన సత్యం

"శివం"

సుబ్రహ్మణ్యం తలెత్తి తన ముఖం చూసేడు మళ్లీ "మీరే ఏదో వకటి చెయ్యాలి అన్నట్లు

ఏం చేస్తాడు తను? చెయ్యగలిగిన దంతా యిదివరకే చేసేడు ఇంతకీ వాడికి బాగుపడే అదృష్టం లేనప్పుడు తన మాటలు ఎందుకు రుచిస్తాయి? ఇప్పుడే కాదు గత ఆర్నెల్లనుంచీ తన మాటలు చేదయిపోయేయి వాడికి తను కన్పిస్తే ఎక్కడ మాట్లాడవలసి వస్తుందో అన్నట్లు ముఖాన్ని ప్రక్కకి కూడా తిప్పుకుని తిన్నగా కారుని 'డ్రైవు చేసుకు వెళ్లిపోతూన్నాడు సత్యం ఈ తెలివితేటలు యితర విషయాల్లో కూడా వుంటే ఎంత బావుణు

గోళ్లు కొరుక్కుంటూన్న సుబ్రహ్మణ్యం వక్క క్షణం ఆగి అన్నాడు "అసలు నే నొచ్చిన దగ్గర్నుంచీ చూస్తున్నాగా బాబాయి అన్నయ్యని ఋషరం చేసేస్తున్నారు ఆ స్నేహితులంతా అసలు నా అనుమానం అన్నయ్యకి పిచ్చెక్కుతోందేమోనని కూడాను

టిన్నులోంచి సిగరెట్ వకటి తీసుకుని తిరిగి సోఫాలో కూలబడ్డాడు తను ఇది మొదటిసారి కాదు సుబ్రహ్మణ్యం తనవద్దకి రావడం గత నాలుగెల్లల్లోనూ ఆరుసార్లొచ్చేడు ఆరుసార్లు ఆరురకాల విషయాలు చెప్పేడు అన్నీ సత్యం ప్రవర్తనని గురించిన ఫిర్యాదులే

'చూడు బాబాయి ఇట్లా చేస్తే మన పరువు ప్రతిష్ఠలు ఏముంటాయి చెప్పు స్టుడియోదగిర ఎక్స్ట్రాలతోటి, క్లాప్ బాయిస్ తోటి ఆప్తబంధువులా అన్నాయికి—ఏమిటా కబుర్లు? ప్రొడ్యూసర్లు వాళ్లూ ఏమనుకుంటారో అనయినా వుండదాతనికి కొత్తవాళ్లొచ్చినప్పుడు మంచీ చెడ్డా మాట్లాడటం, ఛలోక్తులాడటం యిదేమీ లేదు ఏదో విరోధుల్ని చూసినట్టు చిరాకు పడతాడు వాళ్ళని చూడగనే అన్నాయి గొప్ప రచయిత కనక సరిపోయిందిగాని లేకపోతే యీపాటికి అవతలకి పొమ్మనేవాడు కాదూ ఇప్పుడైనా చెప్పు చూడు బాబాయి " అన్నాడు సుబ్రహ్మణ్యం మళ్లా

అవును ప్రఖ్యాత రచయిత కనకనే సరిపోయింది వాడిని యింత పైకి తేవడానికి అవస్థలు పడింది తను కనక యివన్నీ వినడానికి బాధగా వుంటుంది అసలు వాడికి చీకూ చింతా లేదు హాయిగా వున్నాడు

అసలీ దేశంలో కలం పుచ్చుకొని ఎందరు బాగుపడ్డారో తెలిస్తే వాడిలా ప్రవర్తించి వుండడు

ఈ పత్రికల్ని చదివేఅలవాటు ఎన్నడూ లేని తను, వాడికోసమే అన్నట్లు ఓ పత్రికని ఓవాడు తెరవటం గుర్తొస్తోంది తనకిప్పుడు సత్యం పేరుతో ఓ గేయం కళ్లపడింది చాలా చురుకుగాను, రసవంతంగానూ వుందది దానిలో బరువూ, తీవ్రతా, వేగమూ ఎంతో సజీవంగా కన్పించేయి ఎన్నడూ యీ 'సత్యం ది అనుకోలే తను తర్వాత ఆ పత్రికా సంపాదకుడు మాటల సందర్భంలో ఎవరో 'ఆఫీసు గుమాస్తా'ది అన్నాడు ఆతర్వాత తను సత్యం గేయాలకోసం ఆ పత్రికని ప్రతీవారం వెదకసాగేడు కథలు కూడా సత్యం కలంనుంచి వెలువడటం చూచేడు తను చాలా సునిశితమైన విమర్శతో కూడిన కథలవి ప్రజల అజ్ఞానం గురించి ఆవేదనా పీడితప్రజల నికృష్టజీవితం, స్వాతంత్ర్యకాంక్ష, తోడి మానవులపైన విపరీతమైన సానుభూతి యిదీ అతని కథాసా

మ్రగ్గి కొలది నెలల్లోనే సత్యం ఖ్యాతి ప్రజల్లో పాకిపోవడం చూచేడు తను

ప్రొడ్యూసర్ సుబ్బన్న చౌదరితో మాటల సందర్భంలో 'సత్యాన్ని' గురించి అన్నాడు తనో నాడు "వాడిచేత ఏదైనా రాయించి సినిమాకి వుపయోగించుకోరాదూ" అని కూడా అన్నాడు తను తన మాటమీద విలువున్న సుబ్బన్న చౌదరి 'సరే' అన్నాడు కాని సత్యం ఏ విధాన అంగీకరిస్తేనా? తనెన్నో రకాల చెప్పాల్సొచ్చింది వాడికో నాడు

"ఛ! ఛ! సినిమావాళ్లకి నేనేం రాయగలను" అని ప్రారంభించేడు సత్యం

"సినిమా కథంత తేలికవిషయం మరోటి లేదీ ప్రపంచంలో. ఏదో వకటి రాసెయ్యి"

"నే నట్లా రాయలేను"

"రాయలేకపోడమేంటి? ప్రయత్నం చెయ్యి ఏదో వకటి రాయి నీ పేరుంటే చాలు వాళ్లు కళ్ల కద్దుకుని తీసుకుంటారు"

"నేను రాయను" అంటాడు

"ఏం?"

"నా రచన లెవరికొక్కవాలిరా . నీకు పిచ్చిగాని" అంటాడు

"నీ రచన తీసుకునేట్లు చేసే భారం నాది నువ్వు రాయి ముందు నువ్వు వొట్టి చెత్త రాయి మరేం భయం లేదు వాళ్లకి కావాల్సింది చెత్తే"

వాడకేం అర్థం అయినట్లు లేదు వెర్రి నవ్వు వకటి నవ్వి, 'సరే, ప్రయత్నిస్తా బాగుండకపోతే నన్ను తిట్టద్దుసుమా' అన్నాడు

ఇన్నాళ్లు యీ ప్రపంచంలో వీ డెట్లా బతికేడో తనకి అర్థం కాదు

మాంచి కథొకటి రాసేడు తను పోరగా పోరగా ఆ కథని తీసుకుని వాడ్ని పట్టుకుని సుబ్బన్న గారిక్కి అప్పజెప్పి వచ్చేడు తను సుబ్బన్న, డైరెక్టర్ గారితో బాటు సత్యాన్ని కూర్చోబెట్టి తన యిష్టం వచ్చినట్లు కథని మార్పించుకొని చక్కగా సినిమా తీసి పారేశేడు సత్యానికి నాలుగొందలు ముట్టచెప్పేరు కూడాను ముందుగానే

ఆ చిత్రం బోలెడు డబ్బు చేసుకుంటూండగానే సత్యాన్ని మరోడు తన్నుకుపోకుండా సుబ్బన్న గారొచ్చి మరో కథ కావాలండీ అన్నారు తనతో ఈసారి డైలాగ్సు కూడా 'సత్యం' వే అని అన్నారాయన, అప్పుడే తనకు కూడా ఆ కంపెనీలో భాగం తీసుకున్నాడు ఎందుకైనా మంచిదని

సత్యాన్ని కలుసుకొన్నాడు తను "ఇంకో కథ కావాలిట ఓ పదిరోజుల్లో రాసివ్వరా ఈసారి "స్క్రీన్‌ప్లే" కూడా నీదే"

"నా కథని మార్చేసి తగలేసేరు మళ్ళీ యీ జన్మలో రాయను మీ పాడు సినిమా వాళ్ళకి" అన్నాడు వాడు

తనకి నవ్వొచ్చింది ఏ పత్రికలో చూసినా ఆ చిత్రాన్ని, కథని పొగిడేస్తూంటే వీ డిల్లా నసుగుతాడేమిటి? ఇప్పటికి ఆ చిత్రంమీద మూడు లక్షలు లాభం వొచ్చింది ఏం బాగుండకే కాబోల్ను!

"ఉన్నదున్నట్టుగానే నీ కథలూ గేయాలూ అచ్చేసేరు నాలుగేళ్లకాలం .. ఏం వొచ్చింది?" అన్నాడు తను

"మొదట్లో కనక కొంత అక్కడక్కడ మార్చేరు ఈసారి ఎట్లా రాస్తే బావుంటుందో నీకే తెల్సిపోతుంది వాళ్లేం మార్చరుగా యిక" చెప్పేడు తను.

"నీ యిష్టం వచ్చినట్లు రాయి తీసే బాధ్యత వాళ్ళది కనీసం నాలుగువేలన్నా ముడతాయి నీ దరిద్రం తీరుతుంది" బోధించేడు తను

"ఆలోచించుకో మరి" వదిలేసేడు తను విసుగెత్తి

తనకి కనబడటమే మానేసేడు వాడు తర్వాత వాళ్ళమ్మ ఏడ్చింది యిదేమిట్రా అని ఆఫీసు స్నేహితు లంతా తిట్టేరుట! ఎట్లాగైతేనేం రాసేడు రెండో చిత్రానికి కూడా చిత్రం రిలీజు కాగానే అయిదు కొంట్రాక్టు లొచ్చి పడ్డాయి

మళ్లీ మొదలు రభస!

అక్కడెక్కడో హాస్యంపెట్టి తన కథ బిగువును చెడకొట్టేడట

ఇంకోచో టెక్కడో డేని చేతో నాట్యం కాని నాట్యం చేయించి sex *instonet* తెచ్చుకొట్టేరుట అమాయక ప్రజల్లో!

మరోచోట హీరోచేత మర్మంగా తను రాయన్ని (బూతు) మాటల్ని అన్పించేరుట

ఇంకోసా రెప్పుడో డైరెక్టరు గారు హీరోపాత్రని యిష్టంవచ్చినట్లు మళ్లీ బలవంతంగా తనచేత మార్పించేరుట!

తన తాతలు దిగివచ్చేరు సత్యంచేత ఆ కొంట్రాక్టులు వప్పించేసరికి అడ్వాన్సుగానే తను పదివేలు చేతులో వేయించేడు చిత్రాలు అయ్యేక మరో పదివేలు!

సినిమా ఫీల్డులో పడితే వాడు రాణిస్తాడని తనెన్నడో గ్రహించేడు వాడి బుద్ధి మళ్లీ అటు యిటు పోకుండా వుండేందుకని తను వాడ్ని ఆఫీసు వుద్యోగంలోంచి మాన్పించేసేడు కూడాను చక్కటి బంగళాలోకి వాళ్లమకాం మార్పించేడు! 'ఒద్దు మొర్రో' అంటూన్నా మళ్లీ నాలుగు చిత్రాలకి కథల డిమాండు తగలగానే ఆ డబ్బెట్టి చక్కటి 'ఓల్డ్సు మొబైలు' కొన్పించేడు సత్యంచేత ఎట్లాగైతేనేం వాడిని కారులో ఎక్కించేడు తను తర్వాత మాత్రం ఓ అరలక్షన్నా వాడిచేత బ్యాంక్‌లో వేయించేడు తను తనేంచేస్తే మాత్ర మేమిటి వాడు ఆ హోదాని నిలబెట్టుకోలేనప్పుడు?

సుబ్రమణ్యం లేచి నిలబడి "మరేం చేసేది లేదంటారా? ఏదో ఆలోచించి మీరే చెయ్యాలి ఇట్లాగైతే ఆ వున్నది కాస్తా యిట్టే హారించుకుపోతుంది రోజూ ఓ అరడజను మంది స్నేహితులు సుష్టుగా అక్కడ భోజనాలు సాగిస్తే ఎన్నాళ్లు సాగుతుంది? ఆ వొచ్చే స్నేహితులైనా వొట్టి పనికిమాలిన రకం ఏ డైరక్టర్లో, ప్రొడ్యూసర్లో అయినా ప్రయోజనం వుందనుకోవచ్చు"

"సరే, ప్రయత్నిస్తా నువ్వు వెళ్లిరా"

సుబ్రమణ్యం వెళ్లిపోయిన అరగంట వరకు తను సత్యం సంగతే ఆలోచిస్తూ కూర్చున్నాడు

ఒక్క సుబ్రమణ్యమే కాదు, చాలామంది వింతవింతగా చెబుతున్నారు వాణ్ణి గురించి మధ్య ఎవరెవర్నో తీసుకొచ్చి భోజనాలు పెట్టడమే కాదు అవస్థలో వున్నానన్న వాడి కల్లా యాభయి, వంద, బదుళ్లని యిచ్చి మరచిపోవడం, తెనుగుముఖం కన్పిస్తే వాడ్ని కౌగిలించుకునేంత పని చేయడమే కాకుండా, వాడి కుద్యోగాలు యిప్పించే

(41-వ పేజీ చూడండి)

రు 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లు దాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టినివృద్ధి పరచి తల నొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8-0తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి హెచ్చుగ తెల్లబడితె 3-8-0 (మూడు ఒకసారి 9-0-0) తలంతా తెల్లబడితే రు 5 0 0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

Bharat Kalyan Aushadhalaya

Post Bag No 6725, Calcutta (A P)

ప్రయత్నం చెయ్యడం, అడిగినవాడికల్లా కారునిచ్చి తను బస్సెక్కి స్టుడియోకి పోవటం యివన్నీ వాడు చేసే పనుల్లో కొన్ని మాత్రమే ఇంతే కాదు కథ, మాటలు రాసి ప్రొడ్యూసర్ చేతిలో పారేసి 'మీ యిష్టం వచ్చినట్లు ఏడ్వండి, నన్ను మాత్రం యిక పిలవకండి' అనడం, ఊళ్ళోను, పత్రికల్లోనూ అంతా తను కథ రాసిన చిత్రాన్ని పొగడుతూంటే, "అదా! అది వొర్రి చెత్త మూర్ఖులు మెచ్చుకోవలసిందే" అనడం, "సినిమాలవాళ్ళకి బుర్రలు లే"వనడం, "ప్రజ లొట్టి అమాయకులు సుమా!" అని కూడా అంటున్నాడుట ఎంత ఆలోచించినా యీ సత్యం సంగతి అర్థం కాదు తనకి ఏమైపోతున్నాడు సత్యం!

* * *

చూడసాగేడు తను, వా డెక్కడైనా అగుపిస్తాడేమోనని ఈసారి ఏమైనాసరే వాడ్ని కూర్చోబెట్టి నాల్గు విషయాలు క్షుణ్ణంగా మాట్లాడ నిశ్చయించుకున్నాడు తను ఒకటి రెండుసార్లు తన కారుని దూరంనుంచి చూడగానే, ఠెంగున ప్రక్కకి దూకి ఏ బస్సులోకో 'ట్రాం' లోకో జారిపోయేవాడు ఒకసారి పిలుస్తూన్నా, కారులో స్నేహితుల్తో (చిరిగిపోయిన చొక్కాలూ వాళ్లూ-వాళ్లూ స్నేహితులు) కూర్చుని తిన్నగా వెళ్ళిపోయేడు ఆపకుండా

ఆఖరికి దొరికేడు సత్యం ఆ వేళ ట్రిప్లికేన్‌లో ఎవరో స్నేహితులని వొదిలి కారెక్కబోతూన్నాడు తిరిగి తన కారుని యింటికి తీసుకుపొమ్మని తన డ్రైవర్‌తో చెప్పి తను సత్యం కారెక్కేడు సత్యం ఏదో వూహించుకుంటున్నట్లే గుభావంగా కూర్చున్నాడు కారుమింగేస్తూన్న రోడ్డువైపే చూస్తూ

కారులోంచి వెనక్కి చూచేడు తను కారులోంచి దిగినవాళ్ళు ముగ్గురూ ప్రెసిడెన్సీ బుక్ షాప్ లోకి అదృశ్యమవుతున్నారు మకిలిమొహాల్తో కవులు కాబోల్ను లాల్చీలు వాళ్ళు

ఖాళీగావుంది తన సిగరెట్ 'టిన్' సత్యంవైపు చూచేరు తను, తన ఖాళీ డబ్బాను వాడికి చూపుతూ సత్యం స్టీరింగ్ వైపు తిన్నగా చూస్తూనే, చెప్పేడు "'నా టిన్' వాళ్ళకిచ్చేసేను ఆపైన ఎక్కడైనా కొందాం"

అనవసరం అని తెలిసికూడా అడిగేడు తను "ఎవరు వాళ్లు"

"రచయితలు"

"చాలా బాగా రాస్తారేం?"

"ఆ నాకంటె చాలానయం స్వతంత్ర భావాలు వెలిబుచ్చగల్గుతున్నారు"

"చూడు సత్యం నీకు పరువు ప్రతిష్ఠలున్నాయి దౌర్భాగ్యులందరితోటి తిరుగుతూంటే నలుగురు ఏమనుకుంటారు?"

వాడు నవ్వేడు "అనుకోనీ "అన్నాడు

"అనుకుంటారులే, అనుకోక మానతారేమిటి? ఇంచుమించు, డైరెక్టర్ సుదర్శనం, ప్రొడ్యూసర్ వెంకన్న మొదలైన వాళ్ల సమానస్థాయీలో వున్న నువ్వు యిట్లా తిరుగుతే, మిగతావాళ్ళ హోదాకి కూడా భంగమే చూడు వాళ్ళు నీతో కలియడానికి భయపడతారు నువ్వంటే యీనాడు అందరికీ భక్తిగౌరవా లున్నాయికదా అవైనా కాపాడుకోవద్దూ"

"అవసరం లేదనుకుంటా" అన్నాడు వాడు

"నీ వెనక తల్లీ, తమ్ముడూ వున్నారు చూడు వాళ్ళని పోషించాల్సిన బాధ్యత నీ మీద ఎంతైనా వున్నప్పుడు నువ్విట్లా అందర్నీ కాదనడం"

"ఇదివరకు కంటె ఎక్కువ హాయిగా వుంటాను అంతేనా?" అడిగేడు

"నీ పేరు ప్రతిష్ఠల మాటో?" కొంచెం చిరాగ్గా అడిగేడు తను

సత్యంముఖం క్రోధంతో జేవురించింది ఒక్కక్షణం స్టీరింగ్ మీది చేతిప్రేళ్లు వణికేయి గట్టిగా అరిచేడతను "పేరు ప్రతిష్ఠలా? ఈనాటి సత్యం పేరెవరిది? మీ అందరిదీ కాదూ? ఈ కథలు, ఈ భావాలు నావేనా? మీరంతా డబ్బుకోసం, ప్రజల్ని వెర్రివాజమ్మల్ని చెయ్యడానికి, వాళ్ల డబ్బు గుంజడానికి నా పేరుతో ఎక్కించినవి కావూ? మీ యిష్టం వచ్చినట్లు రాసుకున్నవి కావూ నా పేరుతో ఇన్ని చిత్రాల్లో నేను రాసిన వక్క స్వతంత్రభావం వుండనిచ్చేరూ మీరంతా కలిసి?"

'సత్యం -' ఆప ప్రయత్నించేడు తను

సత్యం ఆగలేదు కాని కారుమాత్రం ఆగింది సత్యం తన మేడమీద కొచ్చి తన సిల్కులాల్చీని పట్టుకుని గుంజుతూ అరిచేడు "ఈ పతనానికి నువ్వు కదూ కారణం? నెలకి వందరూపాయలు తెచ్చుకుంటూ నా అవస్థ నేను పడేవాడిని ఆరోజుల్లో వక్కళ్ళకి హానిచేసి ఎరగను నా చుట్టూ తిరిగి, నా ప్రాణాన్ని పిండి, నా శక్తిని గుంజి, నా చేత యీ చెత్తంతా రాయించేరు ప్రజల పుర్రెల్లోకి వెర్రివెర్రి భావాలు ఆశలు పూర తొక్కించేరు వీళ్లంతా ప్రజలా? ఆ కథల్లోని హీరోల్లా, హీరోయిన్లలా యీ యథార్థ ప్రపంచంలో కూడా ప్రవర్తించాలని యాతనపడే వీళ్ళు ప్రజలా? ఏమైపోతున్నారు వీళ్లంతా? ఎందుకిచ్చేరు నాకింత డబ్బుని వాళ్లని మోసంచేసి నా అభాగ్యమిత్రుల్తో కూడా మాట్లాడనీయని యీ గౌరవ ప్రతిష్ఠలు వక జీవితమా? దరిద్రులకుకూడా పనికిరానీయని యీ ధనం ఒక భాగ్యమా? వాళ్లని కార్లో ఎక్కించేననే కదూ మీబాధ? వాళ్ళకి అడక్కుండానే డబ్బు, సిగరట్లు యిస్తున్నాననేకదూ మీబాధ? ఇతర్లలాగ మీ మత్తెక్కిన ధనికుల అడుగులకి మడుగులు ఎత్తడం లేదనే కదూ మీ ఆవేదన? ఛీ! ఈ కారులో నాతోపాటు కూర్చోడానికి కూడా అర్హుడివి కావు నువ్వు ఒట్టి పురుగువి దిగు ముందు"

వాడి కళ్లు జ్యోతుల్లా వున్నాయి ముఖంలోని నరాలు పైకుబుకుతున్నాయి పళ్లు పటపట కొరుకుతున్నాడు కూడాను వాడు తన నొక్క తోపు తోసి

దిగేడు తను కార్లోంచి తెలుసుకున్నాడు తను వీ డిదివరకు సత్యం కాదని వాడు కారెక్కని సత్యం, కాని వీడా? వీడు పిచ్చెక్కిన సత్యం! భయంతో రోడ్డుకి అడ్డంగా పరుగెత్తేడు తను ★

కళాప్రపూర్ణ కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారి ఉత్కృష్టరచన

ఆంధ్రవాఙ్మయ చరిత్ర

వెల రు 2-0-0 లు,

తపాలాఖర్చు ప్రత్యేకము

నపుంసకతైలం

అంగ, నరములు బలహీనత ఎంత చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది

1 సీసా రూ 10/ వి పి రూ 1-0-0

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్

సీరియల్:

పెద్దకథ...

వారసులెవరు?

శ్రీ ఘట్టి కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

3

వెంకయ్య వొచ్చేప్పటికే షావుకారు మహాదేవయ్యగారు మంచంమీద యిటూ, అటూ పొర్లుతూ మూలుగుతున్నాడు

అప్పుడే డాక్టరు వచ్చి చూసి వెళ్లాడు, గాజుగ్లాసులో కలిపిన మందు అలాగే చేత్తో పుచ్చుకుని మహాలక్ష్మమ్మగారు మంచం పక్కగా నిల్చునివుంది

వెంకయ్య వొచ్చి రావడంతోనే "బావా" అని బిగ్గరగా పిల్చాడు, మహాదేవయ్యగారు కళ్లు విప్పి అతడివంక చూశాడు

"యీ మందుకాస్తా గొంతులో పోసుకో!" అన్నాడు

"సరే పొయ్యి" అన్నాడు నిస్పృహగా

వెంకయ్య మందు తాగించాడు గ్లాసు అందుకుని కిందబెట్టి విసనకఱ్ఱ తీసుకుని మెల్లిగా విసురుతోంది మహాలక్ష్మమ్మగారు

కొంతసేపటివరకూ యేవో కబుర్లు చెపుతూ అక్కడే కూర్చుని, "ఫరవాలేదులే, పడుకో బావా! నేను యిప్పుడే అన్నంతిని వొస్తాను" అంటూ ధైర్యంచెప్పి యింటికి వెళ్లిపోయాడు వెంకయ్య

ఆ యింట్లో యెంతమంది నౌకర్లూ, చాకర్లూ వున్నా యెవ్వరూ దగ్గరకు రాసాహసించరు అదీగాక మొన్న జరిగిన కూతురు పెళ్లికే బంధువులంతా వొచ్చి వెళ్లారు ఇంతలోనే యెవర్నీ రమ్మని ఉత్తరం కూడా రాయలేదు అసలు రాయడానికి యెలా మొహం జెల్లుతుంది కనకా!

అందుకనే వారి ఆచూకీ తీసుకోడానికి యెలాటి ప్రయత్నమూ చెయ్యకుండానే దిగులుతో దించుకుపోయాడు మహాదేవయ్యగారు మరెవ్వరూ కూడా అందుకు సిద్ధం కాకూడదని గట్టిగా ఆదేశించారు ఆయన మనసులో యేదో చెప్పవలవి కాని వ్యధ—

కొడుకు ఎటోపోతూవుంటాడు ఇంక ఆయనకో తగిన సపర్యలన్నీ చేయడానికి మహాలక్ష్మమ్మగారు వొక్కతే

కొంతసేపు అలా విసరగా మహాదేవయ్యగారికి నిద్రమత్తు వచ్చింది అప్పటికే రాత్రి ఝాముపైన పొద్దుపోవడంవల్ల తను కూడా నాలుగు మెతుకులు యెంగిలిపడి వద్దామని విసనకఱ్ఱ తలాపిదిక్కునబెట్టి మెల్లిగా కదిలి వెళ్లింది మహాలక్ష్మమ్మగారు

ఆవిడ వెళ్లిన కొద్దిక్షణాలకే మహాదేవయ్యగారికి వోకరావడం, అందులో ఆయన బెంబేలుపడి మంచంమీదనుంచి క్రిందికి దొర్లిపోయి, మందూ, పాలూ యిచ్చి అక్కడే వుంచిపోయిన గాజుగ్లాసుమీద పడిపోవడం అవి ముక్కలయి మహాదేవయ్యగారి డొక్కలో దిగిపోవడం, ఒక్కక్షణంలో జరిగిపోయినయ్

గదంతా నెత్తురు కాలవలు గడుతోంది ఆ రక్తపు మడుగులోనే కాళ్లాచేతులా తన్నుకుంటూ, పిలవడానికి గొంతు పెగలక వేటగాని బాణాహతికి గురయిన దుప్పిలాగ అలాగే పడివున్నాడు

అన్నం తింటూ తింటూనే, లేచారేమో చూసి రమ్మని వంటమనిషిని పంపింది మహాలక్ష్మమ్మగారు అది గిరుక్కున తిరిగి వచ్చి చెప్పినమాటలతో ఆపళాన లేచివచ్చిందావిడ

ఆ యిల్లాలు యెన్నడైనా యింత రక్తం చూసి యెరుగునా? యెవ్వరో తెచ్చి వండి వడ్డిస్తే మాంసం రుచిగా భుజించడమే తప్ప!—

ఆవిడగారికి కళ్లు గిర్రున తిరిగిపోయినై దరవాజా పట్టుకుంది తలుపు ఊతగా చేసుకున్నది, కాని మూర్ఛరావడంతో మెల్లగా జారి క్రింద పడిపోయింది ఇదే కాదు, గుండె చెదిరిపోయే యేసంఘటన చూసినా, కబురు విన్నా ఆమెకు ఇదే వరస

అప్పుడే గడపలో అడుగు బెట్టిన వెంకయ్య ఇదంతా చూసి నిర్ఘాంత పోయాడు తూర్పు వాడెవడో మహాదేవయ్యగారిని ఖూనీచేసి వుంటాడని వెంటనే వొక వూహ ఆయన మెదడులో మెలుపులా మెరిసింది తక్షణం షావుకారు దామోదరానికి కబురంపాడు, సైకిలిచ్చి స్టేషనుకు ఉరికించాడు తను గదిలో అడుగుబెట్టాడు

అప్పటికి మహాదేవయ్యగారు బ్రతికే వున్నారు, సున్నం చల్లితే రక్తం కక్కుకుని గిలగిలా తన్నుకుంటున్న జలగలా పడివున్నాడు.

"అయ్యో బావా!" అని పెద్దగా అరిచాడు అందరూ పోగయ్యారు కాని యెవ్వరూ దగ్గిరికివెళ్ళ సాహసించలేదు చివరకు వెంకయ్యే ధైర్యంచేసి దగ్గరకు వెళ్లి వొంగి దీపంపెట్టి చూశాడు పగిలిన గాజుముక్కలు పక్కనే చిందరవందరగా పడివున్నయ్ అసలు సంగతి యెవ్వరికీ అర్థంకాలేదు—

డాక్టరువచ్చి తనకు చేతనైన ప్రాథమిక చికిత్స చేశాడు, హాస్పిటల్‌కు తీసుకు వెళ్లమని సలహా యిచ్చాడు

"బండీ కట్టండ"ని వెంకయ్య కమతగాళ్లకి హుకుమిచ్చాడు

బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెండ్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసనగల మహామోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వే[illegible] పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరక వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మె[illegible] డుకు చలవనిచ్చును ఉన్మాదము తలనొప్పి వగైరా జబ్బులరానీయదు జ్ఞాపకశక్తి"ని కం[illegible] చూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 6-8 సగము నెరసివుంటే ఒకసీసా రూ 3 8- 3 సీసాలు రూ 9/- పూర్తిగ నెరసివుంటే ఒ[illegible] సీసా రూ 5/- 3 సీసాలు రూ 12/- ఇది ప[illegible] చేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES

No 795/3 P O Begusar ai(Monghyr

షావుకారు దామోదరం ఇంతలోనే వొక పోలీసువాన్‌తో రివ్వున వచ్చి వాలాడు -

"ఇది ఖూనీయేనా?" అని దర్యాప్తు చేశారు, ముందుగా కట్టుకట్టిన డాక్టరువద్ద వాఙ్మూలం తీసుకున్నారు -

ఇదేదో తూర్పువాళ్లు చేసివుంటారని వెంకయ్య గట్టిగా అరిచాడు కసికొద్దీ పేరు పెట్టి తిట్టాడు

"వీళ్లపొగరు అణిచేస్తా"నని మీసం మెలేశాడు దామోదరం అనుమానంవున్న వాళ్ల పేర్లు కొన్ని యేకరువు పెట్టాడు వెంకయ్య

"సరే - వాన్ అటు పట్టించ"మన్నాడు సబ్ ఇన్‌స్పెక్టర్.

ఈ మాటలన్నీ వింటూన్న మహదేవయ్య గారు వాళ్లకు "వెళ్లవద్దు" అన్నట్టు చెయి వూపాడు

చాలాభాగం రక్తం కారిపోయినందున అతి నీరసంగా పడివున్నాడు నోట మాట రావడంలేదు

మరోసారి చెయి వూపి శోష వచ్చినట్లు తల వాల్చేశాడు

అదేమిటో అర్థంకాక అందరూ నిర్ఘాంతపోయి చూస్తున్నారు అప్పుడే మూర్ఛనించి తేరుకున్న మహాలక్ష్మమ్మగారు వీళ్లందర్నీ చూసి కెవ్వున కేక వేసింది "ఫరవా లేదులే అక్కా!" అని ఓదార్చాడు వెంకయ్య—

మహదేవయ్యగారిని యెలాగో బండీ యెక్కించారు అయిదు మైళ్ల దూరంలో వున్న హాస్పిటల్ కు పయనమైనారు పోలీసులారీ కూడా వెళ్లింది—

హాస్పిటల్‌లో డాక్టరు కట్టుకట్టిం తరువాత కొంచెం స్తిమితంగా పడుకున్నట్టున్నారు మహదేవయ్యగారు ఆయనకు వినిపించకుండా యివతలకు తీసుకువచ్చి ఇలా చెప్పాడు డాక్టరు

"సీసంపెంకులు దిగిపోవడంవల్ల కడుపులో అతి ముఖ్యమైన కొన్ని పేగులు తెగిపోయినయ్ ఇంకా కొన్ని పెంకులు సన్నని నలుసులు లాంటివి లోపల ఊపిరితిత్తుల్లో మిగిలిపోయినట్టు అనుమానంవున్నది ఆపరేషన్ చెయ్యాల్సిన అవసరం కూడా వుంది కాని, అది ప్రాణాలతో చెలగాటలాడడంవంటిది అన్నీ నిశ్చయించుకుని అందుకు సంసిద్ధమయితే ఆపరేషన్ చెయ్యడానికి తనకేమీ అభ్యంతరం ఉండబోదు.

ఇలాంటి అవస్థలోనే అట్టే పెడితే ఇక మొక గండంగా 36గంటలకంటే యెక్కువ కాలం జీవించే అవకాశంలేదు అందుకని ఆయనవద్ద వాఙ్మూలం తీసుకోవడం ఉచితం" అని—

ఏదైనా కేసు బనాయించడానికి వీలుంటుందేమో అని పొంచిచూస్తున్న సబ్ ఇన్‌స్పెక్టరికి దీంతో నిరాశ కలిగింది "ఇది ఖూనీ కాదు ప్రమాదంవల్ల జరిగినదే," అని స్పష్టంగా చెప్పి వేశాడు డాక్టరు

ఈ సంగతి తెలిసిం దగ్గిర్నుంచీ వాళ్ళవూరినుంచి జనసందోహం సముద్రం కెరటాలుగా వచ్చిచేరుతోంది హాస్పిటల్ దగ్గిర

అందరిలోనూ గుసగుసలు ప్రారంభమయినయ్ పెద్ద కలకలం దానితోపాటు అంతకుమించిన కోలాహలం చెలరేగినై

ఆ రాత్రంతా ఆ వరసని జనం పోగౌతున్నా, ఊరిమీద వూరొచ్చి పడినంతటి అల్లకల్లోలం జరుగుతున్నా మహాదేవయ్యగారు ఏదో లోకంలోంచి ఇదంతా ఆలకిస్తున్నట్టు కళ్లు పెట్టుకు చూస్తున్నారు అంతకుమించి ఆయన మరేమీ గ్రహించలేకపోతున్నాడు

వెంకయ్య, దామోదరం మొదలైన సహాయక వర్గమంతా కాళ్లు విరగదొక్కుకుంటున్నారు ఆదుర్దాగా యేవో సంప్రదింపులు జరుపుతున్నారు ఒక్కొక గంటె గడచినకొలదీ మహాలక్ష్మమ్మగారికి ఆందోళన అధికమౌతోంది "ఏం నాయనా డాక్టరుగారు ఏమంటున్నారు" అని మాటిమాటికీ వెంకయ్యను అడుగుతుంది

అమాటే కొడుకునూ అడుగుతుంది, అక్కడకు వచ్చిన అందర్నీ అడుగుతుంది ఎవ్వరూ ఆమెకు సరియైన సమాధానం చెప్పడంలేదు

ఇంతలో వెంకయ్య వచ్చి మహదేవయ్యగారి కొడుకును సెయిపుచ్చుకు లాక్కుపోయాడు మరి కొందరు షావుకార్లు కలిసి కుడిపైపునున్న గానుగచెట్టుకింద ఏవో మంతనాలు సాగిస్తున్నారు

అతగాడిని వెంకయ్య తొందర జేస్తున్నాడు, దామోదరంకూడా వెంకయ్యకే వంతపలుకుతున్నాడు మిగతా వాళ్లందరూ వడగళ్లు కురిపించడంతో అతను ఏమీ ఆలోచించుకోలేని స్థితిలో గజిబిజి అయిపోతున్నాడు

గదిలోనించి మహాలక్ష్మమ్మగారు కళవళంగా కేకేసింది "అమ్మ పిలుస్తోంది" అంటూ లేచాడతను వెంకయ్య, దామోదరం యిద్దరూ అతణ్ణే అనుసరించారు

"ఫరవాలేదు లేవమ్మా! దాహం అన్నప్పుడు కాసిని గ్లూకోస్ నీళ్లు గొంతులో పోస్తూవుండు" అని ధైర్యంచెప్పి వాకిట్లోకి వచ్చేశాడు వెంకయ్య దామోదరంతో కలిసి మళ్ళీ చర్చ సాగిస్తున్నారు

భళ్లున తెల్లవారింది పొద్దు కరకరా పైకి వస్తోంది ఫరవాలేదనుకుని యెవరిపనుల మీద వారు పోగా, మిగిలినవాళ్లందరూ హాస్పిటల్ గేటువద్ద గుమిగూడివున్నారు. తోచినరీతిగా తలకొక విధంగా మాట్లాడుకుంటున్నారు

ఇంతలో యెర్ర తలపాగాతో యెర్ర రంగు సైకిలెక్కి రివ్వున వచ్చి వాలాడు "మెసింజర్" అందరూ ఆదుర్దాగా అతనివైపే చూశారు "మహదేవయ్యగారికి టెలిగ్రాం" అన్నాడతను

వెంకయ్య అతణ్ణి వెంటబెట్టుకుని మహదేవయ్యగారున్న గదిలోకి తీసుకువెళ్లాడు పట్టు బలవంతాన పిచ్చిగీతలుగా పొడిక్షరాలతోనే ఆయనచేత సంతకం చేయించాడు దామోదరం టెలిగ్రాం చదివి వినిపించాడు "మేమిక్కడ క్షేమంగానే వున్నాము మీ క్షేమం తెలుపండి కమల" అని వున్నది మద్రాసులోని వాళ్ల అడ్రస్ వ్రాయబడివుంది మహదేవయ్యగారు విని ఊరుకున్నాడు, ఏమీ సమాధానం చెప్పలేదు

"మద్రాసులో వున్న వాళ్లని ఏమీ చెయ్యలేక చేతులు ముడుచుకూర్చున్నాడు! ఎవణ్ణి పంపినా జుట్టుపట్టుకు లాక్కొచ్చే పని!" అంటూ తేలిగ్గా నవ్వి ఊరుకున్నాడు దామోదరం

క్షణం ఊరుకుని మహాలక్ష్మమ్మగారు ఇలా అన్నది - "నాన్న యిట్టా వున్నారని

Grand concession
ANY SHAPE SAME PRICE
Each Guaranteed 5 Years



PRICE Rs.26/— EACH
5 J Sup Chrome 28/- Rolled gold 35/
15 Jewels Chrome 35/- Rolled gold 45/
13" Size round 17/ Centre second 20/-
Pocket Watch 12/- Superior 14/
MODEL PEN SUPPLIERS
POST BOX NO. 6772 CALCUTTA-7

టెలిగ్రాం యివ్వండి నాయనా! ఒక్కసారి కళ్లజూసి పోతుందేమో!"

"ఛీ - ఆ కిరస్తానీదానికి టెలిగ్రాం యివ్వమంటావ్! ఇంతవరకూ తెచ్చింది చాలక మళ్ళీ కొంపజేర్చ మంటావ్ ఈ వెంకయ్య గొంతులో ప్రాణంవుండగానే" అంటూ మాటమధ్యలో వుండగానే కసిరి కొట్టాడు వెంకయ్య

"ఏమో నాయనా, కన్నకడుపు అట్టా అనిపిస్తుంది! ఈయన జూడబోతే యీవ జాన పడివున్నారు, భగవంతుడు నన్నేం జేస్తాడో" అంటూ పైట చెంగుతో మొహం కప్పెట్టుకుని కుమిలిపోయింది ఆ యిల్లాలు

కమల పేరు వినేటప్పటికి కోటేశ్వరరావుకు ధైర్యం వచ్చింది మొదణ్ణించి అతగాడిది అదోక తరహా అక్కా, తనూ కలిసి చదువుకోవడంవల్ల, మరెవరూ లేనందువల్ల ఆమెతో సంప్రదించనిదే ఏ పనీ చెయ్యడు అతడి జీవితంలో యింతవరకూ అక్కను విడిచి వుండలేదు ఆమె లేనిదే యీ ప్రపంచంలో దమ్మిడీకి కొరగానని అతడి భావన పెళ్లి అనడంతోనే అక్కయ్య ఇలా వెళ్లిపోయిందని తెలిసిననాడు చాటుగా వెళ్లి గుండె చెరువయేలా యేడ్చాడు ఇప్పటికీ అలా యేడుస్తూనే వున్నాడు

అక్కయ్య క్రిష్టియన్ యువకుని వివాహమాడిందని, అతనికి యెలాటి దిగులూ లేదు ఆమె తన ఆచోకీ తెలియకుండా వెళ్లిపోయిందనే అతని ఏడుపంతాను

మద్రాసులో వున్నట్టు అక్కయ్య అడ్రసు తెలియగానే యింత క్లిష్టపరిస్థితిలో వున్నా సంతోషంతో అతని ఒళ్లు పొంగిపోయినట్టయింది ఇంతవరకూ అతనిలో లేని ఉత్సాహము, ధైర్యము పొలపొంగులా వచ్చేసినయ్ "అక్కయ్యకు నేను టెలిగ్రాం యిస్తానమ్మా!" అంటూ కోటేశ్వరావు సైకిలెక్కి రెప్పపాటుకాలంలో బాణంలా దూసుకున్నాడు

అందరూ కళ్ళప్పగించి చూస్తూ వుండిపోయారు

అకాలంలో అకారణంగా అతనిలో పుట్టుకొచ్చిన ఉత్సాహాతిరేకానికి విస్తుపోయారు వెంకయ్య, దామోదరం యిద్దరూను అతగాడిని చేతికింద వేసుకుని కావల్సిన వ్యవహారమంతా నల్లేరుమీద బండిలా నడుపుకుపోదా మనుకున్నారు ఇటు మహాలక్ష్మమ్మగారు కూతురికి టెలిగ్రాం యివ్వమనడమూ, అతడూ పరుగెత్తడమూ-ఇవన్నీ చూశాక వాళ్ళఒళ్ళు కంపరమెత్తుకొస్తోంది, వ్యవహారమ్మంతా చెయిదాటిపోయే ధోరణి కనిపిస్తోంది

అటువైపున తూర్పువాళ్ళంతా కలిసి గుసగుసలు ప్రారంభించారు

"ఇదంతా పసిగట్టేస్తారా యేమిటన్నట్టు దామోదరాన్ని పలకరించాడు వెంకయ్య

"అసలు వీళ్ళ నందర్నీ యీపాటికి నోళ్ళు మూయించేవాణ్ణి ఈ డాక్టరొకడు అడ్డం వచ్చాడుగానీ" అంటూ కోరలుతీసిన తాచులా బుసలు విడుస్తున్నాడు దామోదరం

కబురంపిన కరణంగారు, రాజయ్యగారు ఇద్దరూ వచ్చేసరికి ప్రాణం కొంత కుదటబడినట్టయింది వెంకయ్యకు కాని, ఏ క్షణానికి యేం జరగబోతుందో అని గుండెల్లో పీచుపీచుమంటూనే వున్నది

అందరూ సంప్రదించుకున్నారు గనుక చెట్టుకిందకు చేరుకున్నారు

మహాదేవయ్యగారిని చూసే ఉద్దేశ్యంతో మరికొందరు షావుకార్లు అక్కడకు చేరుకుంటున్నారు ఒకవంక పరిస్థితిఅంతా వాళ్ళకు వివరించుతూ, మరోకవంక, కాగల కార్యాన్నిగూర్చి దామోదరాన్ని హెచ్చరిస్తూ ఆసులో కదురులాగ ఇటూ, అటూ విధి విరామం లేకుండా తిరుగాడుతున్నాడు వెంకయ్య

ఎవరు వచ్చివెళ్లినా యెవరే పనులుచేసుకుపోతున్నా ఏవీఁ గ్రహించలేని స్థితిలో పడి కొట్టుకుంటున్నాడు మహాదేవయ్యగారు

వెంకయ్య మనసుకు ఏం అనుమానం వేసిందో, కరణం రాజయ్యగార్లను వెంటనే యిళ్ళకు పంపించివేశాడు

డాక్టరు మరోసారి వచ్చి 'ఆపరేషన్' సంగతి ప్రస్తావించగానే మహాలక్ష్మమ్మగారు గావురుమన్నది

'స్టెతస్కోప్' ఆయన చెవులో యేదో రహస్యం వూదింది డాక్టరు తలపంకించి ఇంకోసారి హెచ్చరించి వెళ్లాడు

మద్రాసుకు టెలిగ్రాం యిచ్చి సైకిలుమీద వేగంగా వచ్చి వాలాడు కోటేశ్వరరావు

వెంకయ్యా, దామోదరం ఇద్దరూ అతగాడినేవీఁ పలకరించనైనా లేదు అతడు సరాసరి మహాదేవయ్యగారి గదిలోకి లేచిపోయాడు "అక్కయ్య వస్తోందమ్మా?" అంటూ సంతోషంతో పొంగిపోతున్నట్టు కేకపెట్టాడు కాని, అది తాత్కాలికోద్రేకమే అయిపోయింది, వెంటనే యథాస్థితికి దిగజారిపోయాడు అతడిదో వింత మనస్తత్వం!

వెంకయ్య వెన్ను చరిచి దామోదరాన్ని తరిమా డొక్కడికో

పహరావాడిలా వేయికళ్లతో అంతా కనిపెడుతున్నాడు ఆలోచనలు ముప్పిరిగొన్నట్టు నిశ్చలంగా అడుగులు వేసుకుంటూ, వరండాలో అటూఇటూ పచార్లు కొడుతున్నాడు.

ఓ క్రమాలకి గది గుమ్మంలో నిల్చుని మహాలక్ష్మమ్మగారితో అన్నాడు వెంకయ్య "భోజనంవేళ దాటిపోతోంది ఇద్దరూ వెళ్లి కొళాయిదగ్గిర కాళ్లూచేతులూ కడుక్కురండి! ఇంటిదగ్గిర్నించే అన్నాలు వస్తాయి!" అని

"అన్నమూ దాన్నమూను - నా కేటూ పాలుపోవడం లేదు డాక్టరుగారు ఏమంటున్నారు?" అనడిగింది ఆవిడ, ఒక చేత్తో విసనకఱ్ఱ పట్టుకు విసురుతూ

"దానికేముంది? - పొద్దుకూకుమాటికే తేలిపోతుంది, లేకపోతే ఆపరేషన్ చేస్తారు, మరేం ఫరవాలేదులే, లేచి పదండి!" అని హెచ్చరించాడు, మహాదేవయ్యగారికి దగ్గిరసా వెళ్లి ఆయనమొహంలోకి వొంగిచూశాడు వెంకయ్య—

"పొద్దునకంటె తేటగానేవుంది, నువ్వెందుకు అనవసరంగా దిగులడతావ్? అంటూ "బావా" అని పిల్చాడు

ఆయన మాట్లాడలేదు మామూలుగానే ఊపిరి పీల్చుకుంటున్నాడు, గుండెలు కొట్టుకుంటూనే ఉన్నయ్—

"బావకి కునుకట్టింది మీరిప్పుడే లేచి వెళ్లండి అదుగో అన్నంకూడా వస్తోంది!" అని తొందరచేశాడు వెంకయ్య

మహాలక్షుమ్మగారు మెల్లగా మంచందిగి చప్పుడు కాకుండా యివతలకు వచ్చేసింది. తాను వచ్చేదాకా కోటేశ్వరరావును అక్కడే వుండమన్నది "వాడెందుకు ఇద్దరూ వెళ్లండి!" అన్నాడు వెంకయ్య "పోనీలే నేనిప్పుడే తిరిగొస్తాగా! లేకపోతే నువు వెళ్లి తినిరారా అబ్బాయీ!" అన్నది ఆవిడ

"నువ్వే వెళ్లు!" అన్నాడు కోటేశ్వరరావు

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నికాక్క, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము——

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి వి & కంపెని ఆయుర్వేదసమాజం

దేపి-పెరి నెల్లూరు జిల్లా

"ఎవ్వరూ అక్కర్లేగు ఇక్కడ నే నున్న దెందుకు మరి?" అన్నాడు వెంకయ్య ఆమాట సరిగా వినిపించుకోకుండానే ఆమె వెళిపోయింది అతణ్ణి కూడా వెళ్ళమని కసిరాడు వెంకయ్య కాని, అతగాడు వోపట్టాన కదిలి వెళ్ళ లేదు

• నాలుక చివర ముని పళ్ళతో కొరుక్కున్నాడు చేతులో చెయి వేసి చరుచుకున్నాడు కొరకొరా కొరికేస్తున్నట్టు చూస్తూ బయటకువచ్చేశాడు వెంకయ్య

మహాలక్ష్మమ్మగారు వచ్చిరావంతో నే కోటేశ్వరరావు వెళ్లిపోయాడు "నువుకూడా వెళ్లు!" అన్నదావిడ

"వెళ్లకేంజేస్తాలే!" అని గొణుక్కుంటూ సరాసరి రోడ్డుమీదకు వచ్చేశాడు వెంకయ్య

చుట్ట వెలిగించి కల్లీకొట్టుదగ్గిర పొగలు వదుల్తున్న వెంకయ్యకు దూరంగా దామోదరంవెంట వస్తున్న కరణం, రాజయ్యగార్లు కనుపించారు "ఎవళ్లొచ్చి యేం లాభం, అంతా చెయిదాటిపోయాక?" అని చుట్ట చివర కొరికి తుపుక్కన ఉమ్మేశాడు కాని మనసెంతో చిరాకుతో చిటచిట్లాడి పోతోంది మెల్లిగా వాళ్లూ దగ్గరసా వొచ్చారు "ఏమైంది?" అన్నట్టు ప్రశ్నార్థకంగా చూశాడు దామోదరం "ఏమా తుంది, వల్లకాడౌతుంది ఆముదనష్టపాగు అక్కడే చచ్చాగు ఎవడో చెప్పి పంపినట్టు ఇంకా నేనేం చేస్తాన? సరేగానీ, అసలు రాయడం పూర్తయిందా?" అనడిగాడు

"కాకేంలే, అదేదో మెల్లిగా చూసుకోవచ్చు మనమిక్కడే కూచుంటే తలో విధంగానూ అనుకుంటారు లోపలికే వెడదాం పదండి!" అన్నాడు రాజయ్యగారు

అందరూ అందుకు వొప్పుకున్నారు •

మధ్యాహ్నం గడిచిపోయింది పొద్దు వాటాగుతోంది మరొకసారి డాక్టరు వచ్చి తీవ్రంగా హెచ్చరించి వెళ్లాడు "సాయంత్రంలోగా మీరేదో వొక నిర్ణయించేసుకోవాలి లేకపోతే కేసు, విషమస్వరూపం దాలుస్తుంది" అని

"సరే-ఇక ఆపరేషన్ తప్పదు అందుకు ముందుగానే రాతకోతలు ఏవైనావుంటే చూసుకోవాలి" అని అందరూ నిర్ణయించారు

ఆ సంగతే మహాలక్ష్మగారితో చెప్పాడు వెంకయ్య కోటేశ్వరరావు కూడా అక్కడే వున్నాడు

మహాలక్ష్మమ్మగాగు పెదవి విప్పి అటూ ఇటూ, ఏవీ చెప్పలేకపోతోంది లోపల్నించి కెరటాలుగా ముందుకు పడదోసుకు వస్తున్న దుఃఖాన్ని గొంతులో అణుచుకోలేక సతమతమైపోతోంది "ఎంతగతి పట్టిందిరా భగవంతుడా?" అని లోలోన కుమిలి పోతోంది

ఇంతమంది యిన్ని విధాల ఆదుకో జూస్తున్నా "తన" అని చెప్పుకోదగినవాళ్లెవరూ లేనట్లు, అసహాయురాలివలె వాపోతున్న దావిడ

వెంకయ్య ఇలా చెప్పుకు పోతున్నాడు-

"ఇప్పుడు ఏమనుకుంటే యేమిలాభం? ఇంతవరకూ వొస్తుందని యెవరనుకున్నారు? మనం అనవసరంగా జాగు చేస్తే డాక్టరుగారు చెప్పినట్లు అదెట్లా మాగుతుందో మరి

"బావ ఇదివరకే కొంత రాయించి అట్టే పెట్టాడు అది రిజిస్టరు చేయిద్దామనుకుంటూవుండగానే యీ అవాంతరం వొచ్చింది

"రాత పని అంతా రాజయ్యగారే చేశాడు ఇక చెయ్యగలిగితే ఆయనచేత సతకం చేయించడం, లేకపోతే వేలుముద్ర అన్నా వేయించి రిజిస్టర్ చేయించడం రిజిస్ట్రారు ఇప్పుడే వస్తాగు కబురు పంపించాము

"నీపేరనున్న ఆస్తిమినహాయించి తక్కిన దానికంతకీ విల్లురాయించాడు బావ అరిగులో చాలాకాలంనించీ, ఆయనకీ, మాకూ వున్న లావాదేవీలు, పరిష్కారాలు అన్నీ రాయించాడు బావ అవి అంతగా నీకు తెలియకపోవచ్చు

"ఒకసారి వేలంలో కొట్టేయించుకున్న గరువు పొలం 40 యకరాలు కొన్ని కారణాలవల్ల నాపేర సగం, దామోదరం పేరున సగం పెట్టాడు దానికి బదులుగా మరోచోట, మేం వొదులుకున్నాం కూగా"—

ఇదే ధోరణిలో యింకా చెప్పుకు పోతున్నాడు వెంకయ్య ఆమె చెవులకు శూలాల్లా తగులుతున్నయ్ ఆ మాటలు "ఏవిటీ పాడుసోదంతాను" అని కసురుకున్నది

"మీ వాడు ఇంకా మైనరే కనక వాడితో అన్నివిషయాలూ సంప్రదించలేదేమో అసలాయన కెంగుకు బుద్ధి పుట్టిందో మరి" తన ధోరణి మానలేదు వెంకయ్య—

అందరూ మూగుతున్నారు ఎవరి మొహాల్లో చూడబోయినా అంతులేని ఆదుర్దా వ్యక్తమవుతోంది ఏం జరగబోతుందో, అని ఎవరికివాళ్లే కాళ్లు విరగదొక్కుకుంటున్నారు

మహాదేవయ్యగారి పరిస్థితిలో మార్పులేదు వీళ్లమాటలన్నీ వింటున్నాడో లేదో

పొద్దుకూకోస్తోంది ఒకవంక డాక్టరు తొందరపెడుతున్నాడు

రిజస్ట్రారువచ్చి బండీ దిగాడు ఇక విల్లుమీద మహాదేవయ్యగారి వ్రేలిముద్ర వేయించడం రిజస్ట్రారు ఆమోదముద్ర పడడమూ తరువాయి

అయిదుగంటలకే బెజవాడలో ఎక్స్‌ప్రెస్, దిగి ఒక టాక్సీ, మాట్లాడుకుని వెంటనే వాయువేగంతో వచ్చి వాలారు, కమల, మోజస్సు, ఇద్దరూను

నైతికంగా తమ ప్రవర్తనను గురించిగానీ చట్టవిరుద్ధమైన చర్యనుగురించిగానీ, ఏ విధమైన ఆందోళనా, భీతీ వారి మొహాల్లో వ్యక్తం కావడంలేదు తాము ఎవరిమధ్యకు వస్తున్నారో కూడా విచారించకుండా సరాసరి గది గుమ్మంముందుకు రానిచ్చి కారుకు బ్రేకు వేయించాడు మోజస్

కారులోనించి దిగగానే అందరూ రెవరికళ్ళను వాళ్లు నమ్మలేకపోయారు

"అక్కయ్యా?" అని అరుచుకుంటూ యెదురు వచ్చాడు కోటేశ్వరరావు "మన ఆస్తంతా విల్లు రాశారే!" అన్నాడు అతనికే తెలీకుండా

"నాన్న ఎలా వున్నాడు, అసలు జబ్బేమిటి?" అని అడుగుతూ కాళ్లు తడబడుతూ గదిలో అడుగుబెట్టింది కమల

(36-వ పేజీ చూడండి)

బిడ్డల అజీర్ణమా?

GRIPE LIX



గ్రైపెలిక్స్ త్రుటిలో వారి కడుపునొప్పి, వాంతి, భేదులు, ఉబ్బరము, జ్వరము, దగ్గు, ఈడ్పులు మొదలగు వాని నెల్ల హరించి, వారికి హాయి, మీకు ఆనందము గూర్చును. ఏమరకండి ఈదివ్యామృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడుచు, బలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది

Mfrs Synthetic Medical Products
Madras 10 — Ongole
Stockists Standard Drug & Chemicals
131, Nainiappa Naik St, Madra

రేముక్క - పగలుముక్క

తారామూర్తి

ఇటువంటి సంఘటనలు యీనాడు దేశంలో, ముఖ్యంగా ఆంధ్రలో అనేకమైనవి జరుగుతున్నాయి కాని అడిగేదాత తీర్చేత్యాగి లేడు మనరోజులు బాగోలేనంతకాలం, మన కర్మని నిందిస్తూ, మన నాయకుల ఉపన్యాసాలు వింటూ కాలక్షేపం చేసుకుందాం కాని భావప్రకటన మన జన్మహక్కు కాబట్టి జరిగిన సంఘటన నివేదిస్తాను

* * * *

పేపరు నేలకివేసి కొడదామనిపించింది ఒకటే పనికొచ్చేవిషయం లేదు పేపరంతా, కొరియాయుద్ధంగురించే ఆకలి మరణాలగురించే కాని ఆరోజు లక్ష్మివారం కనుక పజిల్ ఫలితాలు చూస్తూ కూర్చున్నాను యింతలో కేకలు "బాబూ " నేను వినిపించనట్లే ఊరుకున్నాను

"తల్లీ! రాజుల తల్లీ రతనాల తల్లీ, అన్నపూర్ణాదేవీ ఆకలి తల్లీ అన్నం లేదు నాల్గురోజులనుండీ కనికరించు తల్లీ " యింకా అరుస్తున్నాడు

"పోరా దుక్కలాగున్నావు కూలి చేసుకో" అన్నాను పేపరు అడ్డు తియ్యకుండానే

"లేదు దొరా! పుట్టుగుడ్డోణ్ణి! మీ కడుపున పుడతాను దొరా! రెండుగింజలు వెయ్యండి!" పేపరు ముఖానికి అడ్డుతీశాను చింకి లాల్చీ చేతులో జోలె వాడి వెనకాతలే, ఒక చిన్న కుర్రవాడు వాడికి సహాయం కాబోల్సు లోపలికి వెళ్ళి బియ్యండబ్బా చూశాను ఖాళీ నా తెలివితక్కువతనానికి నాకే నవ్వు వచ్చింది పూర్వంరోజులు కనుకనా బియ్యం బస్తాలతోనీ, డబ్బాలతోని ఉండటానికి శ్రీమతిని పిల్చాను "కామేశ్వరీ " కామేశ్వరి ఎసట్లో బియ్యం పోసిందికాబోల్సు కలుపుతున్న గరిటతోనే వచ్చింది

"ఏమండీ అంత తొందరగా పిలచా"రన్నది పైటచెంగు నడుంకి దోపుతూ

"బియ్యం ఉండాలి పెట్టిలో" అన్నాను

"ఆఁ మీరు కొన్నారు కదూ బస్తాడు పాతబియ్యం అవి నిన్న ఉన్నాయి పాపం'

ఆదెబ్బ నాకే తగిలింది

"నా ప్రయోజకత్వానికి నువ్వు నన్ను హేళన చెయ్య నవసరం లేదు కాని, తవ్వలో పోసి కాసిన్ని బియ్యం యియ్యి" అన్నాను

"బాగుంది వరస! యింక ముష్టివాళ్లకి కాబోల్సు యీరాత్రికి మనం బియ్యానికి బయలుదేరాలి బియ్యం నిండుకున్నాయి" అన్నది

నాగుండెల్లో రాయిపడింది యింకో ఆరోజు లక్ష్మివారం అంటే శుక్ర, శనివారాలు పూర్తిగా గడవాలి నాకంటే శనివారం నియమం కామేశ్వరికి లేదుగా నేనే వెళ్లి తవ్వచూశాను అందులో చారెడుబియ్యం ఉన్నాయి

"కామూ, యిందులో ఉన్నాయేం బియ్యం ?"

"నాకు నమలడానికి కావాలం"డీ అన్నది గర్భిణీస్త్రీలకి ఏదో నములటం అలవాటు కాబోల్సు "సరేలే చూద్దాం" అని ఆబియ్యం ముష్టివానికి వేశాను

'మీ కుటుంబం వర్ధిల్లాలండీ" అంటూ



వెళ్లిపోయాడు నేను నాలో నవ్వుకున్నాను


నేను బియ్యం ఎట్లా సంపాదించడమా అని ఆలోచనలో పడ్డాను నాకు సమయానికి వెంకటేశ్వరరావు జ్ఞాపకానికి వచ్చాడు యింతకు పూర్వం వెంకటేశ్వరరావు "బియ్యం కిట్టుబాటయిన ధరకి యిప్పిస్తా" నన్నాడు కాని తీరా ఆరోజు ఆఫీసుకి వెంకటేశ్వరరావు రాలేదు యింటికి కబురు పంపితే "ఊరు వెళ్లారు అని వార్త ఆఫీసులో అంతా యిదే ఆలోచన తంతులాన్వేషణ ఎలాగా అని

సాయంత్రం యింటికొచ్చేసరికి కామేశ్వరి సంచీ అందించింది "బియ్యం పట్రాండి" అని కాని ఎలాగు? అన్న విషయం అక్కరలేదు ఆడజాతి సంచీ పట్టుకొని బయల్దేరాను ఎక్కడ తేవటం? యింతకీ ఆరాత్రికో? తిరిగి వెనక్కి వెళ్లాను "యీరాత్రి మాట?" అన్నాను శ్రీమతితో

"యిందాకట్ల పక్కింటి క్రిష్ణవేణి గోధుమలు ఎండికొట్టించాను రొట్టెలు చేస్తా" నన్నది

ఆ నల్లమార్కెట్ జరిగేచోటు మాయింటికి రెండుమైళ్లు కాని విధి! అసలు అన్ని పాపాలలోనూ బ్రాహ్మణ జాతిలో మొగవాడై పుట్టటం పరమ పాపం అందులో నుపుట్టి ఎన్ జి ఓ కావటం మరీ పాపం వస్తూఉంటే దారిలో జట్కా ఎదురయింది అందులో గుణవతి, రామం వరుసకి గుణవతి మా అక్క దాన్లోనే పలకరించింది 'ఏం తమ్ముడూ?" అని అంటే ముక్కోంమాయింట్లోనే అన్నమాట "వెళ్లండి మీ మరదలు యింట్లో ఉన్నాది వస్తా" నన్నాను వడివడిగా నడవటం ప్రారంభించాను ఆస్థలం చేరుకొనేసరికి చీకటి పడ్డాది అది పెద్ద మైదానం

వరుసగా బుట్టలలో పెట్టుకొని కూర్చున్నారు నేను వెళ్లేసరికి "బాబూ! బాబూ అన్నారు ఒక లేట్టని సమీపించాను



"ఎంతనోయి సేరు?" అన్నాను

"అరణాలు బాబూ" అన్నాడు

ఆశ్చర్యపోయాను ఇంత చవకా అని ప్రక్కాయన అన్నాడు "అంటే రూపాయిమీద అరణాలని" అది అక్కడ పెర్మినాలజీ అన్నమాట నా గుండెలో రాయిపడింది కనీసం నాల్గు శేర్లంటే కాని, మర్నాడు గడవదు నాల్గుశేర్లకి డబ్బుయిచ్చి "యిందులో పొయ్యవోయ్ అన్నాను ఆవ్యక్తి తలెత్తి నావైపు చూశాడు ఆశ్చర్యం! వాడు పొద్దున్న మాయింటికొచ్చిన ముష్టవాడు వాడు నన్ను పోల్చుకోలేకపోయాడు! దొంగ వెధవ! పుట్టుగుడ్డి అన్నాడు కాని అర్ధ రాత్రయినా ఆనవాలు కట్టగలడు మనిషిని!! యిల్లు చేరుకున్నాను ఆరాత్రి పూర్తిగా అన్నం తిన్నాం ఆశ్చర్యపోయాను నేను బియ్యం తెచ్చేసరికి వంట అయిపోయింది రాత్రి అడిగాను కామేశ్వరిని "ఎక్కడివీ బియ్యం?" అని

"రేషనింగు ఆఫీసరు భార్య యిచ్చింది అన్నది

"అప్పుగానా?" అన్నాను


"కాదు శేరు రూపాయిన్నర" అన్నది నానోరు పెగల్లేదు ప్రభుత్వోద్యోగులే యిలా చేస్తే యింక న్యాయం ఏదీ?

* * * *

ఆ మర్నాడు పేపరు చదువుతూ ఉంటే వచ్చాడు వాడు "బాబూ పుట్టుగుడ్డోణ్ణి' గుణవతిని, కామేశ్వరిని, రామాన్ని ఎల్చి అంతా చెప్పాను

"ఓ! యిదా! మా ఊళ్లో కూడా మామూలే! నీకెంత పంచదార కావల్సినా తాసిల్దారుపెళ్లాం వీశ 3 0-0 కి, ఎన్ని బియ్యం కావల్సినా రేషనింగు ఆఫీసరు భార్య శేరు 1 8 0 కి సప్లయి చేస్తా" రన్నాడు

నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు



బంధు ఆగమనం

శ్రీ దండమూడి మహీధర్‌కుమార్

1

[ఇప్పుడే గుంటూరినుంచి బెజవాడ రావలసిన రైలు వచ్చి ప్లాటుఫారంమీద ఆగింది రాత్రి 11 గంటలు రైల్లోనుంచి సీతారామయ్యగారు, ఆయన కొడుకు శీనూ దిగి ఎవరినో వెదుకుతారు, చివరకు స్టేషన్ బయటికి వచ్చేటప్పటికి రిక్షావాళ్లూ, జట్కావాళ్లూ 'బండి కావాలా బాబూ! రండి, రండి!' అంటున్నారు సీతారామయ్యగారు పన్నెండేళ్ల శీనుగాణ్ణి ప్రశ్నించారు 'ఏంరా! అబ్బాయ్! జట్కాలో వెళదామా, రిక్షాలో వెళదామా' అని! ఇలా అడుగుతూండే రిక్షావాళ్లూ, జట్కావాళ్లూ వనకటలాగా ముసురుకొని 'ఎక్కడికండీ! రండి! రండి!' అంటూ గోలపెడుతున్నారు ఆఖరికి ఒక రిక్షాలో ఎక్కి సూర్యారావుపేటకు బయలుదేరారు]

సీతా కాస్త తొరగా లాగవోయ్

రిక్షా చిత్తం బాబూ!

సీతా ఏంరా శీనూ! ఇప్పుడు ఆ హరి పురుషోత్తంగారు ఇంటిదగ్గర వుండేనా?

శీను నాకేం తెలుసు!

సీతా కాస్త స్టేషనుకు రమ్మని ఉత్తరం కూడా వ్రాశాను, రాకూడదూ?

రిక్షా బాబూ ఎటెల్లాలండీ!

సీతా నేరుగా పోవోయ్! పో, కాస్త పరుగెత్తు!

రిక్షా రోడ్డు సరిలేదండీ! రాళ్లూ, గోతులూ!

సీతా అయితే, రిక్షా ఎందుకు లాగుతున్నావోయ్, ఇంట్లో కూచోలేకపోయావా?

రిక్షా ఎలా గడుస్తదండీ!

సీతా సరే, పదవోయ్, అధిక ప్రసంగం చేయక! ఆ మహానుభావుడు వున్నాడో లేదో?

* * *

కాస్త ముందుకు పోనిచ్చి, ఆ కన్పించే యలక్ట్రిక్ దీపం దగ్గిర ఆపు! – ఆఁ, అక్కడే!

2

రిక్షా : సూర్యారావుపేట చివర బజారులో ఆగుతుంది

సీతా ఎంత ఇవ్వమంటావురా!

రిక్షా మీకు తెలియందేముందిబాబూ! పదణా లిప్పించండి!

సీతా పదణాలా, పదిరూపాయలా? అర్ధరూపాయిస్తే జట్కావస్తుంది నిన్నెందుకు పిలవటం? ఇదిగో ఈ పావలా తీసుకో!

రిక్షా. లేదు, బాబూ! పగటిపూటయితే స్టేషన్‌నుంచి ఆరణాలు తీసుకుంటాం బాబూ! రాత్రి పన్నెండు గంటలప్పుడు, ఇద్దర్ని మోసుకొచ్చానండి కష్టాన్ని చూచి ఇవ్వాలండీ!

సీతా ఈ కుర్ర వెధవనుకూడా ఒక నిండుమనిషిక్రింద జమకట్టావు వీడి వయస్సెంత, వీడి ఒరు బరువెంత? అయినా మీ రిక్షాలాగేవాళ్లు వట్టి మొండి ఘటాలు!

రిక్షా కష్టానికి తగ్గ ఫలితం ఇప్పించమని కోరుతున్నా, స్వామీ! నేను ఊరికే మిమ్మల్ని అడగటంలేదండీ!

సీతా సమాధానాలు చెప్పటానికేమోయ్, ఎన్నయినా చెప్పొచ్చు! ఇదిగో తీసుకో ఈ ఆరణాలు!

రిక్షా లేదండీ, న్యాయం ఆలోచించండి, బాబూ!

సీతా ఏమి న్యాయమోయ్? న్యాయమెక్కడుంది? నేను పది సంవత్సరాలనుంచి గుమస్తాగిరీ ఏడుస్తున్నాను ఈ పది సంవత్సరాల్లోనూ నేను చూసింది అన్యాయం తప్ప న్యాయమెక్కడా కన్పించలేదు! తీసుకో, పోనీ ఈ అర్ధరూపాయి!

రిక్షా (తీసుకొని) ఇంకో అణా ఇప్పించండి!

సీతా లేదు వెళ్లవోయ్ గొడవచేయక!

రిక్షా : ఏమి న్యాయమండీ? ఎన్నో ఖర్చులు చేస్తారు, ఎంతో దుబారాచేస్తారు, బీదవాళ్ళకు ఒక అణా ఇవ్వవలసివచ్చేటప్పటికి బాధపడతారు!

సీతా ఏడిశావులే నడవోయ్, వెధవ నీతులు!

3

[రిక్షావాడు ఏదో గొణుక్కుంటూ వచ్చినదారినే రిక్షాను దడదడ మనిపించుకుంటూ వెళ్తున్నాడు - సీతారామయ్య - రిక్షావాడి గొడవవిని ఆ చుట్టుపక్కల వున్న వాళ్లు నిద్రనుంచిలేచి బయటికొచ్చి నిల్చున్నారు! ఒకళ్లిద్దరు మంచాలమీదనే కూచుని - కళ్లు నలుపుకుంటూ 'ఎవరయ్యా అర్ధరాత్రివేళ మద్దెల దరువూ' అంటున్నారు ఎదురింటి రంగయ్యగారూ, ఆయన పెద్దకొడుకు వాసూ వసారాలో నిల్చున్నారు ఆ పక్క పోర్షన్‌లో వుంటున్న ఆదిశేషయ్యగారు పసికుర్రాణ్ణి ఎత్తుకొని 'ఎవరండీ' అంటూ బయటికి వచ్చాడు వేసవికాలం గనుక బయట బజార్లో మంచాలమీద పడుకున్న సుబ్రమణ్యంగారూ, శేషావతారంగారూకూడా లేచి గోచీ సరిజేసుకుంటూ రంగయ్యగారింటిముందుకు వచ్చారు]

రంగయ్య ఎవరు కావాలండీ మీకు?

సీతా హరిపురుషోత్తంగారిల్లు ఇదే గదండీ!

వాసు. హరిగారిల్లా మీకు కావలసింది?

ఆదిశేషయ్య ఏం? మనింటికనుకున్నావా?

సుబ్రమణ్యం కాదు, మా ఇంటికనుకున్నాడు వాసు! తరచు మా ఇంటికే వస్తుంటారు-చుట్టాలు పొద్దుపోయి!

శేషావతారం. సరే బాగానే వుంది, మీ సంభాషణ! ఆ పెద్దమనిషి నిల్చునుంటే హరిగారిల్లేదో చెప్పకుండా నేనాఇదంతా!

రంగయ్య అయినా, ఈ బెజవాడలో, ఎవరి నడిగినా హరిగారిల్లు చెబుతారు. ఇక సూర్యారావుపేటలో, ఈ 'వెన్నపూసవారి సందు'లో వేరే అడగాలా?

సీతా ఈ ఎదురిల్లేగదండీ!

ఆదిశే సరే, మళ్లా మొదటికొచ్చారూ!

సుబ్ర ఏ ఇల్లో తెలీకుండానే ఈ అర్ధరాత్రి వచ్చారా?

శేషా సందేహ నివృత్తికోసం అడుగుతున్నారు! తెలిసివున్నదాన్నే మళ్లా మళ్లా అడిగి తెలుసుకోటం, ఎందుకైనా మంచిదే!

ఒకసారి ఏం జరిగిందనుకున్నారు? క్రిందటి సంవత్సరమనుకుంటాను మా ఇంటికి రావలసిన బంధువులు అమూలమీద వున్న కోమటి సుబ్బయ్యగారింటికెళ్లి నా భార్య పేరుపెట్టి 'సీతామాలక్ష్మీ! సీతామాలక్ష్మీ!!' అని పిలిచేప్పటికి, కోమటి సుబ్బయ్యకాస్తా భయపడి, భార్యను లేపి దొంగలు! దొంగలు!! అని అరిచాడు. బజారంతా ఒకటే గొడవ అప్పటికి మీరీ ఇంట్లోకి రాలేదు! ఆఖరికి అంతా కలిసి నన్నే అన్నారు ఆ వచ్చే బంధువులికి సరైన చిరునామా ఇవ్వలేకపోయావా, లేకపోతే పగటిపూటయినా రమ్మని ఉత్తరం వ్రాయలేకపోయావా, అని!

రంగయ్య అప్పటిదాకా ఎందుకండీ? ఒక వారంరోజులక్రితం - వాసు మేనమామ ఇక్కడికి వచ్చాడు రెండోసినిమాకు వెళ్లి వచ్చి తలుపు తట్టాడు వాసుకు అతడు సినిమాకు వెళ్లినట్లు తెలీదు! తలుపు తట్టగానే కర్ర ఒకటి చేతులో పుచ్చుకొని తలుపు తీశాడు! చూస్తే వాళ్ళ మేనమామ! అంతా ఒకటే నవ్వు! దొంగ అలా వచ్చి తలుపు తడతాడటండీ! అలాంటిది జరిగితే, బొంబాయి, కలకత్తాల్లో జరగాలి!


శేషా చూచారూ, వారలాగే నిలబడ్డారు! ఏమండీ తమ రెక్కడనుంచి వస్తున్నారండీ?

సీతా గుంటూరునుంచి వస్తున్నానండీ!

రంగయ్య గుంటూరునుంచా? ఏమిటోనండీ, గుంటూరు పేరెత్తితేనే మాకు భయం!

వాసు మా ఫ్రెండ్ ఒకడు మలేరియాతో చనిపోయాడు!

ఆదిశేషయ్య ఒక్క మలేరియా ఏంటి బాబూ, అన్నిరకాల అనారోగ్యాలూ అక్కడే వున్నాయి! నీళ్లు దొరకవు గదా, అద్దెకొంపలు అసలే దొరకవు! అథవా దొరికినా నీళ్ళఏర్పాటు వుండదు. నూతులు చూడబోతేనేమో. చేంతాళ్లు చాలవు - మోకులు కావాలి! వీటన్నిటికీ మించింది అక్కడ జీవిత పరిమాణం ఇతర పట్టణాలకంటే చాలా ఎక్కువ! ఎందుకో మరి!



సుబ్రమణ్యం కాలేజీల్లోని విద్యార్థుల సంఖ్య ఎక్కువ కావటంవల్ల ప్రతిదాని ధరా మండిపోతూవుంటుంది వాళ్లకేం! ఎంత చెబితే అంత!

శేషావతారం అయితే, ఏమండీ- తెలీక అడుగుతాను గుంటూరు కాలేజీలలో ఎప్పుడు స్ట్రయిక్సు లేనటుగా?

శీతా వెనక అలాగే వుండేవి, కాని ప్రస్తుతం కొస్త నయమేనండి!

వాసు అప్పుడు కమ్యూనిస్టుకుర్రాళ్లు జాస్తిగా వుండేవారు, ఇప్పుడంతా సఫా అయిపోయిందిగా! అందుకని శాంతంగా వున్నాయేమో, కాలేజీలు!

సీతా అబ్బే, అలా అంటూరు కాని వాళ్లననాల్సిన పనిలేదు! ఆ సమస్యలే ఇప్పుడూ ఉన్నాయి! ఇంత కాలమాయె- మన గవర్నమెంటు వచ్చి! గుమాస్తాల జీతం పెరిగిందా? స్కూలుమాష్టర్ల జీతాల్లో ఏమైనా భేదం వచ్చిందా? ఇంకా జీవితావసర వస్తువుల్లో ఏమైనా మార్పు వచ్చిందా అంటే ఏమీ లేదు-అన్నీ పెరిగిపోతున్నాయి! ఇక ఆహారపదార్థం సంగతి వేరే చెప్పాలటండీ! అయినా మనం ఈదుకొస్తూనే ఉన్నాం!

రంగయ్య. తమరు చెప్పింది, అక్షరాలా సత్యమండి! ప్రతివాడికీ బాధగానే వుంది!

ఆది అందుకే కాంగ్రెసులో ముసలం పుట్టింది! కృపలానీ వేరేపార్టీ లేవదీశాడుగా!

సీతా ఏమండీ ఇలా క్రొత్త పార్టీలు తలెత్తటం అవసరమే నంటారా?

సుబ్రమణ్యం అవసరమేటండీ, అవసరం న్నర! ఏదో ఒక ఎదురు పక్షం లేకపోతే ప్రస్తుతం వున్న గవర్నమెంటు ఇంకా ఇలాగే తప్పటడుగులు వేస్తూ వుండొచ్చు!

శేషావతారం. నా అభిప్రాయం ప్రకారంగా అయితే ఇన్ని పార్టీలుండటం అనవసరం! అటు పాట్నాలో కృపాలనీగారు ఒక పార్టీని నిర్మిస్తే ఇక్కడ ఆంధ్రలో 'ప్రజాపార్టీ' లోనే మరల రెండుపార్టీలు! చీలికలు! అభిప్రాయభేదాలు!! ఎందుకొచ్చిన గొడవలండి? ఎవరొచ్చినా తాతా, బిర్లా, డాల్మియాలకు స్నేహితులుగా తయారయి, సామాన్యపౌరునికి శత్రువులుగా తయారవుతారు!

సీతా సామాన్యుడి జీవితం చాలా దుర్భరంగా వుంది! నేను తాలూకాఫీసులో గుమాస్తాగా వుంటున్నాను! 90 రు వస్తున్నాయి ముగ్గురు పిల్లలూ! దేనికి చాలదూ! ఏదో జీవిస్తున్నాం!

శేషా ఇంతకూ రంగయ్యగారిలాగా, ఆదిశేషయ్యగారిలాగా ఏదైనా వ్యాపారంలోకి దిగితే బావుండును!

రంగయ్య: సాధక బాధకాలు ప్రతిదానిలోనూ వున్నాయనుకోండి!

సుబ్రమణ్యం ఎలాగయినా, నాకూ శేషావతారానికీ ఈ మాష్టరుఉద్యోగం మానేస్తేనే బావుండు ననిపిస్తోంది

శేషా ఇదుగో చూచారా, వారలాగే నిలబడ్డారు! వీరు మంచి రసజ్ఞులులాగా కన్పిస్తున్నారు!

సీతా ఏమి రసజ్ఞతండీ! ఈ కుర్రవాడు మా పెద్దవాడు ఆరోగ్యం సరి లేదండీ ఇక్కడ హరిపురుషోత్తం స్నేహితుడు - ఒక డాక్టరున్నాడు ఆయనకు చూపించవచ్చునని - తీసుకొచ్చాను

శేషా హరి వున్నాడో లేదో మరి! సీతా ఒరే శీనూ కొస్త ఆ తలుపుదగ్గర కెళ్లి చూడు!

[శీను తలుపుదగ్గర కెళ్లి హరిపురుషోత్తం గారూ! హరిపురుషోత్తంగారూ!! అని పిలుస్తాడు కాని జవాబు వుండదు]

రంగయ్య నిన్న సాయంత్రం నాకు మంగళూర్ సెంటర్ లో కనిపించాడు

వాసు సినిమాకు వెళ్లివుంటాడేమో?

ఆదిశేషయ్య ఇప్పుడేమి సినిమా?

సుబ్రమణ్యం ఇప్పుడెంతయింది టైం?

వాసు ఒంటిగంటకు పది నిమిషాలు తక్కువ!

శేషా అరే చాలా పొద్దుపోయింది ఒరే, అబ్బాయీ! కొస్త తలుపు తట్టి చూడు మళ్లీ!

4

[శీను మళ్లీ తలుపు గట్టిగా తట్టి హరిపురుషోత్తంగారూ! హరిపురుషోత్తం గారూ!! అని బిగ్గరగా కేకలు పెడుతూ తడుతూనే వుంటాడు

ఈ చప్పుడుకు రంగయ్యగారింట్లో వున్న ఆడవాళ్లూ, ఆదిశేషయ్యగారి భార్య - సుబ్రమణ్యంగారింట్లోనుంచి ఆయన విధవ తల్లీ - శేషావతారం పెద్ద కూతురూ లేచారు 'ఏమిటే గొడవ!' అని ఆదిశేషయ్యగారి భార్య బయటికొచ్చి చంటిపిల్లాణ్ణి విసురుగా లాక్కొని వెళ్తుంది రంగయ్యగారి భార్య - 'ఎవరండీ' అంటుంది! ఎవరూ సమాధానం చెప్పరు ఒక్కరొక్కరే రంగయ్యగారు తదితరులూ హరిగారింటి ముందుకొచ్చి ఆగుతారు]

రంగయ్య: ఆడవాళ్లనుకూడా ఇంటికి పంపించేశాడు ఈ మహానుభావుడు ఏ స్నేహితుని ఇంటిదగ్గరో మకాం వేసి వుంటాడు!

శీను లోపల గడియ వేసి వుందండీ!

రంగయ్య. అలాగా! అయితే చూడు శేషావతారం!

[శేషావతారం తలుపుదగ్గరి కెళ్లి తలుపు గట్టిగా తట్టి 'హరీ! హరీ!!' అని బిగ్గరగా పిలుస్తాడు ఈ చప్పుడుకు ఆ బజార్లో వున్న మరికొన్ని ఇళ్లనుంచి మగవాళ్లూ ఆడవాళ్ళూ వచ్చి 'ఏమిటండీ, ఏమి జరిగింది?' అని అడుగుతున్నారు!]

రంగయ్య నల్లమందుభాయీలాగా ఇంత మొద్దు నిద్దరేంటి?

శేషా మీ రిక్కడే వుండండి నేనూ మా దొడ్లోగుండా వాళ్ల దొడ్లోకి వెళ్లి పైకి వెళ్లి చూస్తాను - బహుశా డాబామీద పడుకున్నాడేమో!

5

[శేషావతారం వాళ్లింట్లోగుండా లోనికెళ్లి అక్కణ్ణుంచి డాబామీది కెళ్లి హరిపురుషోత్తంగారిని లేపుతాడు]

హరి (గాభరాగా లేచి) ఏంటిరా గొడవ! నీ వెలా వొచ్చావ్? తలుపులు తీసే ఉన్నాయా?

శేషా లేదు, నెనూ మా దొడ్లోనుంచి దూకి వచ్చానులే!

హరి ఏం జరిగింది?

శేషా మీ ఇంటికి ఎవరో వచ్చారు!

హరి ఎవరు? [అంటూనే గబగబా లేచి బయటికొస్తాడు]

[బయట జనం గుమిగూడివున్నారు రంగయ్యగారూ, ఆదిశేషయ్యగారూ, సుబ్రమణ్యంగారూ - సీతారామయ్యగారితో 'పాలిటిక్స్' మాట్లాడుతున్నారు ఇంకా ఏమీ తేలకుండా వుంది వాళ్ళకు వెనకగా, క్రొత్తగా లేచి వచ్చిన మరికొంతమంది మగవాళ్లు వీళ్ల మాటల్ని ఆలకిస్తున్నారు ఇంకొంచెం దూరంలో ఆడవాళ్లు నిల్చొని 'పాతాళభైరవి' సినిమాను గూర్చి చీరెలను గూర్చి మాట్లాడుకుంటున్నారు

హరి వీళ్ళందర్నీ చూచి భయపడి

(36-వ పేజీ చూడండి)

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి



పాపలు పూవులు

శ్రీసావ. వేదం జానకిరామశర్మ

పల్లెగాపున మంచి పంటచేనుంది
పల్లెలో అందాల పాపలున్నారు!
మాయింటిలో పాప మారాజుబిడ్డ
నవ్వితే వెన్నెల్లు నాట్యమాడేను
పాకితే బంగారు పంటపండేను
మాయింటిలో పాప మారాజు బిడ్డ!
తల్లి కానందాల దాతయై నాడు
కళ్ళల్లో వెలుగు చక్కని చుక్కవీడు
పల్లెదాపున మంచి పంటచేనుంది
పల్లెలో అందాల పాపలున్నారు!

పూవులు పూవులు రంగుల పూవులు
పూలతోటలో పూసిన పూవులు
మంచి మంచి చేమంతి పూవులూ
రంగు రంగుల గులాబి పూవులు
కొల్లలు కొల్లలు తెల్ల మల్లెలూ
పచ్చ పచ్చ సంపంగి పూవులూ
సన్నజాజులూ పొన్నపూవులూ
పారిజాతములు బంతిపూవులూ
మొగలిపూవులూ ములు గోరింటలు
మంకెన పూవులు మందారములూ
గన్నేరులు చెంగల్వ పూవులూ
కమ్మని వాసన కలిగినపూవులు
పూవులు పూవులు రంగుల పూవులు



జరిగిన కథ —

1537 వ సంవత్సరంలో ఇంగ్లండురాజైన హెన్రీకి ఎడ్వర్డు అనే కొడుకూ నిరుపేద జాన్ కాంటీకి టామ్ అనే కొడుకూ ఒకేరోజున జన్మిస్తారు అదేం విచిత్రమోగాని ఇదరిదీ ఒకేపోలిక ఒకరోజున టామ్ రాజభవన కేసి వెళ్లగా యువరాజైన ఎడ్వర్డు అతన్ని లోనికి తీసుకుపోయి ఆదరిస్తాడు ఒకరి జీవితం ఒకరు చూడాలనే ఆసక్తితో దుస్తులు మార్చుకుంటారు ఎడ్వర్డు పేదదుస్తుల్లో బైటకురాగానే ప్రజలతన్ని పేదబాలుడుగానే భావిస్తారు అతడు తను యువరాజునంటున్న కొద్దీ అవమానిస్తారు అక్కడ యువరాజు వేషంలో ఉన్న టామ్‌ను ఎడ్వర్డే అని అంతా అనుకుంటారు అతడు తను పేదవాడినని చెప్పినా వినరు యువరాజుకే పిచ్చెక్కినట్లు భావిస్తారు ఈలోగా వృద్ధరాజు హెన్రీ చనిపోవడం, యువరాజుగా చెలామణీ అయ్యే టామ్ రాజు కావడం జరుగుతుంది అసలు రాజు ఎడ్వర్డును జాన్ కాంటీ తన కొడుకేనని భావించి బాధిస్తూ ఉంటాడు అతని చేతుల్లోంచి ఎడ్వర్డును మైల్స్ హెండన్ అనే వీరయువకుడు రక్షిస్తాడు హెండన్ తండ్రి కోపానికి గురై పదేళ్ల కాలం విదేశాల్లో గడిపినవాడు అతడు ఎడ్వర్డును అనేక అపాయాల్లోంచి తప్పించి తనతో స్వగ్రామం తీసుకుపోతాడు అక్కడ హెండన్ తండ్రి చనిపోవడం, తమ్ముడు హ్యూ ఆస్తికి సర్వాధికారై తిరిగివచ్చిన అన్నను దొంగ అని ఖైదులో వేయించడం జరుగుతుంది ఇక చదవండి

29

జైల్లో గదులన్నీ కిక్కిరిసి ఉన్నాయి అందుచేత మనమిత్రులిరువురినీ ఒక పెద్దగదిలో సంకెళ్లు వేసి బంధించారు అక్కడ వీరుగాక ఇంకొక ఇరవైమందిదాకా నేరస్థులు జోడాలు జోడాలుగా సంకెళ్లు వేయబడిఉన్నారు వారిలో ఆడ మగ, చిన్నా పెద్దా అన్నిరకాల వాళ్లూ ఉన్నారు అలగాజనం

అనువాదం:

శ్రీ

నండూరి రామమోహనరావు

మధ్య తన్నిలా పడేసి, తన రాజరికాన్ని అవమానించినందుకు బాలరాజు ఎంతైనా చిరచిరలాడాడు, కాని హెండన్ ఏదో ఆలోచనలో పడి, అదోమాదిరిగా ఉన్నాడు పాపం ఎన్ని ఆశలు పెట్టుకుని ఇంటికి వచ్చాడు? ఇన్నేళ్ల ప్రవాసజీవితం

తర్వాత, తానింటికి వస్తే తనవాళ్లు ఎంతో ఆనందిస్తారని ఆశించాడు కాని అందుకు విరుద్ధంగా ఇంట్లోనుంచి గెంటివేయబడ్డాడు, జైల్లో నీచ నేరస్థులతోపాటు కూలదోయబడ్డాడు తా నొకటి తలిస్తే, దైవం మరొకటి తలిచాడు మేఘధ్వని విని, సంతోషపరవశురాలై నృత్యం చేయబోయిన నెమలికి నెత్తిమీద పిడుగుపడినట్లుంది, తన పరిస్థితి!

క్రమంగా అతని ఆలోచనలు సద్దుకుని ఒక దారికి వచ్చాయి. ఎడిత్ ప్రవర్తననుగూర్చి తలపోశాడు. అన్ని వేపులనుండి ఆమె వింతధోరణిని పరిశీలించాడు కాని అతని కేమీ అర్థం కాలేదు. ఆమె తన్ను గుర్తించిందా, లేదా? ఇదీ సమస్య చివరికి ఎడిత్ తన్ను గుర్తించేఉండాలని, వేరే కారణాలవల్ల ఎరగనని అన్నదనీ నిర్ధారణ చేసుకున్నాడు ఆమెను కసితీరా తిట్టేద్దామనుకున్నాడు, కాని పది పదిహేనేళ్లనుండి ఏవ్యక్తిని తన హృదయంలో పూజాపీఠంమీద నిలిపి పూజిస్తూ వచ్చాడో, ఆవ్యక్తిపై ఒక్కసారిగా ఉరదపులమడానికి సాహసించలేకపోయాడు.

జైలు అధికారులు సప్లయిచేసిన పాతకంబళ్లు కప్పుకుని బాలరాజు, హెండన్ ఎలాగో ఆ రాత్రి గడిపారు. తోటి ఖైదీలు కొందరు పహారావాళ్లకు లంచాలిచ్చి సారా తెప్పించుకున్నారు. సారాఫలితంగా బూతుపాటలు, తిట్లు, దొమ్మీ, గలాటా చెలరేగి జైలు మార్మోగిపోయింది. చివరికి సురాపానమత్తచిత్తుడైన ఒక ఖైదీ మరొక ఆడఖైదీని చిత్తుగా చావగొట్టడంతో, ఆ రోజు గందరగోళం శిఖరా లందుకుంది. జైలుఅధికారి స్వయంగా అడ్డంవచ్చి మగఖైదీని ఉతికేదాకా కల్లోలం సర్దుకోలేదు వాడికి మత్తుజారిపోవడంతో మిగతా ఖైదీలు కూడా మత్తు దిగి మామూలులోకంలో పడ్డారు. ఆతరవాత జైల్లో శాంతిభద్రతలు నెలకొని, అంతా మొద్దు నిద్ర పోయారు.

దాదాపు వారంరోజులు ఇలాగే గడిచాయి చెప్పుకో దగినంత మంచి సంఘటనలేమీ జరగలేదు పగటిపూట ఊళ్లోవాళ్లు కొందరు హెండన్ను చూసి పోదామని వచ్చేవారు వీళ్లందర్ని మైల్స్ గుర్తుపట్టగలిగాడు కాని, వాళ్లు హ్యూ హెండన్‌పైన తమకు గల భక్తిని ప్రకటించడంలో పోటీలు పడ్డారు. మైల్స్‌ను గజదొంగ అనీ, మోసగాడనీ, రౌడీవెధవ అనీ, ఇష్టమొచ్చిన కూతలు కూశారు వీరంతా మైల్స్‌ను చూసిన క్షణంలోనే గుర్తుపట్టికూడా, ఈ నాటకం ఆడారు పగలు ఈ నాటకం, రాత్రిళ్లు ఖైదీల దొమ్ములాట నాటకం, వీటితో బాలరాజు కొద్ది రోజుల్లో నిజంగా పిచ్చెక్కే స్థితికి వచ్చాడు

ఒకరోజున జైలుఅధికారి ఒక ముసలివాణ్ణి తీసుకునచ్చి, "తాతా! ఆ మోసగాడిక్కడే ఉన్నాడు. గుర్తుపట్టగలవేమో చూడు," అన్నాడు.

హెండన్ తలెత్తి చూసి వృద్ధుణ్ణి గుర్తుపట్టాడు "బ్లేక్ ఆండ్రూస్ ఇంకా బతికే ఉన్నాడే మాఇంట్లో ఇతడు నేను పుట్టక ముందునుంచీ పనిచేశాడు చాలా విశ్వాసపాత్రుడే ఆరోజుల్లో. ఇప్పుడెవర్నీ నమ్మశక్యం కాకుండా ఉంది ఈ తాతకూడా నన్ను గుర్తిస్తాడు అందరిలాగానే ఎరగనని తిట్టి చక్కాపోతాడు," అని హెండన్ అనుకున్నాడు

తాత అందరికేసీ పరకాయించి చూశాడు

"ఇక్కడ దొంగచచ్చినాళ్లు తప్ప ఇంకెవరూ లేరే మీరు చెప్పిన ఆపుండాకోరు వెధవ ఏడీ?" అని అడిగాడు.

అధికారి భొళ్లున నవ్వి డొక్కన్నంతపని చేశాడు

"అడుగో కనిపించటంలా, ఆ జంతువు, దున్నపోతులా మదమెక్కి పొగరుమోత్తనంగా చూస్తున్నాడే, వాడు"


తాత దగ్గిరకొచ్చి హెండన్‌ను కళ్లుచిట్లించుకుని పరీక్షగా చూశాడు.

"ఈరౌడీ యేనా? మైల్స్ హెండన్‌ను నేను నా చేతుల్తో ఎత్తుకు పెంచాను ఆయన్ని నేను 'గుర్తుపట్టలేనా? వీడెవడో మోసగాడే నండయ్యా!"


"రైట్. బగా అన్నావు నీ చూపు ఇంకా వాడి తగ్గలా. వీడు నిజంగా దొంగే నేనేగనక సర్హ్యూనైతే వీణ్ణి ఈపాటికి డొక్కచించి డోలుకట్టించేవాణ్ణి"


"మంచిమాటన్నారు బాబూ! నేనైతే ముక్క ముక్కలుకింద కోసి ఉప్పులో అద్దుకుని తినేసేవాణ్ణి," అన్నాడు తాత అధికారి మళ్లీ భొళ్లుమన్నాడు, కాని ఆ

(26-వ పేజీ చూడండి)



సిండరెలా దశదిశలా సౌందర్య ప్రభలు చిమ్ముకుంటూ, రాజహంసివలె ఒయ్యారమైన మంద
గమనంతో నగరిలో అడుగుపెడుతుంది ఆమెను ఎవ్వరూ-ఆఖరికి ఆమె సవతితల్లి, చెల్లెళ్లు కూడా
గుర్తుపట్టలేక "ఎవరా ఈ అప్సరస" అని ఆశ్చర్యపోతారు యువరాజు ఆ అందాల రాశిని చూసి
సమ్మోహితుడౌతాడు ఎవరూలేని ఏకాంత స్థలంలో, పూలతోటల్లో, వెన్నెల నీడల్లో, వారిద్దరూ
చేయి చేయీ కలిపి నృత్యంచేస్తారు చాటున పొంచుండి సవతితల్లి ఇదంతా చూస్తూ "ఈ పి





సిండరెలా కాదుగదా" అని అనుమాన పడుతుంది సిండరెలా వెళ్లిపోవలసిన సమయం వస్తుంది. "ఇంత త్వరగా వెళ్లిపోతావా?" అని యువరాజు దీనంగా అడుగుతాడు, ఇంకా కాస్సేపాగమంటాడు, "కనీసం నీపేరైనా చెప్పగూడదా" అని బ్రతిమిలాడతాడు కాని సిండరెలా ఏమాటా వినిపించుకోకుండా పరిగెత్తిపోతుంది ఆతొందరలో కాలిజోడొకటి మెట్లమీద జారిపోతుంది అది తీసుకోటానికైనా ఆగకుండా ఆమె రథమెక్కి హుటాహుటిగా ఇంటికి బయల్దేరుతుంది



నవ్వు దగ్గులోకి దిగడంచేత పొట్ట చేత్తో పట్టుకుని అవతలకు వెళ్ళిపోయాడు

అధికారి వెళ్ళగానే తాత మోకరించి మెల్లిగా అన్నాడు

"మైల్స్ బాబూ! మీరు వచ్చారని వినగానే నాకు ప్రాణం లేచి వచ్చింది. మిమ్మల్ని చూస్తే మళ్లీ పెద్దబాబును చూసినట్టే వుంది మీరు యుద్ధాల్లో చచ్చిపోయారనే ఈ ఏడేళ్లనుంచీ నమ్మాను బాబూ! నేను ముసలివాణ్ణయిపోయాను. మీ ఇంట్లో పని చాలించుకున్నాను కాని మీ ఉప్పు తిన్న విశ్వాసం నాలో చావలేదు. మీరు 'ఊ' అనండి ఈ క్షణంగా వెళ్ళి నిజం చాటేస్తాను, హ్యూబాబు నన్ను ఉప్పుపాతర వేయించినా సరే"

"వద్దు తాతా! దానివల్ల ఏం లాభం లేదు పైగా నువ్వు నాశనమైపోతావు నువ్వైనా నన్ను గుర్తుపట్టి రెండు మంచిమాటలాడావు అదే చాలు నాకు మానవజాతిలోనే నాకు నమ్మకం పోతుందేమో అనిపించింది నువ్వు మళ్లీ ఆ నమ్మకాన్ని ఉద్ధరించావు," అని కృతజ్ఞతతో అన్నాడు మైల్స్

తాత ఆ పిమ్మట రోజూ కనీసం రెండు సార్లయినా వచ్చి మైల్స్‌ను చూసి పోతూవుండేవాడు మోసగాణ్ణి తిట్టడానికనే వంకతో వచ్చేవాడు వచ్చినప్పుడల్లా చాటుగా కాస్త డబ్బో, మంచి మంచి తినుబండారాలో తెచ్చి ఇచ్చేవాడు ఆ తినుబండారాలను మైల్స్ బాలరాజుకిచ్చేవాడు జైల్లో ఖైదీలకు పెట్టే పురుగులకూడు తినవలసివస్తే బాలరాజు ఎప్పుడో హరీమారిపోయేవాడు ఇప్పటికే తిండి సరిగా అమరక చిక్కి సగమైపోయాడు

తాత ఇంకోవిధంగా కూడా సహాయపడ్డాడు ఈ పదేళ్లలోనూ జరిగిన చరిత్ర యావత్తూ కాస్త కాస్త చొప్పున నివేదించాడు మిగతా వాళ్లకు వినబడేట్టు గొంతెత్తి తిడుతూనే మధ్యమధ్య సమాచారమంతా తెలియజేశాడు

ఆ చరిత్ర ఇది మైల్స్ అన్న ఆర్థర్ చనిపోయి ఆరేళ్లయింది ఆర్థర్ పోవడం, మైల్స్ తిరిగి రాకపోవడంచూసి సర్ రిచర్డు మనోవ్యాధితో మంచమెక్కారు ఎడిత్‌ను హ్యూకిచ్చి పెళ్లిచేసి మరీ చచ్చిపోవాలనిఆయనకోరిక మైల్స్ చచ్చిపోయినట్టు దొంగఉత్తరం రాగానే ఆయనవ్యాధి ముదిరింది త్వరగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశారు కాని ఎడిత్ మైల్స్ ఇంకా వస్తాడు, ఇంకా వస్తాడు, అని నిరీక్షిస్తూ ఇంత కాలమూ వాయిదా వేసింది మైల్స్ చనిపోయినట్లు తెలియగానే మామ బలవంతానికి లొంగిపోయి పెళ్లికి ఒప్పుకుంది పెళ్లి సర్ రిచర్డు మరణశయ్య వద్దనే జరిగింది ఆ తరవాత హ్యూ దగ్గర కొన్ని కాగితాలు చూసి, మైల్స్ మరణించినట్లు వచ్చిన ఉత్తరం దొంగ ఉత్తరమని ఎడిత్ కనుక్కుంది ఆసంగతి ఆమె బయటపెడుతుందేమోనని హ్యూ ఆమెను ఎంతో హింసించి లొంగతీసుకున్నాడు. తండ్రి పోయినతర్వాత హ్యూ మరీ రాక్షసుడైపోయాడు భార్యను, నౌకర్లను, ప్రజలను అందరినీ హింసించ సాగాడు

తాత చెప్పిన విశేషాల్లో కొన్నిటిని, బాలరాజుకూడా శ్రద్ధగా ఆలకించాడు.

"కొత్తరాజుకు పిచ్చెక్కిందని పుకారుగా ఉంది. కాని నేను చెప్పానని ఎవరితోనూ చెప్పకండి ఆవిషయంగూర్చి నోరెత్తితే ఉరిశిక్ష పడుతుంది."

"రాజుకు పిచ్చీ ఎక్కలేదు, ఏమీ లేదు కనుక నీకు అనవసరమైన విషయాల్లో జోక్యంచేసుకోక ఇంకేదైనా మాట్లాడు," అని బాలరాజు కుపితుడై అన్నాడు.

"ఏమిటీ అబ్బాయి అంటాడు," అని తాత బాలరాజువంక విస్తుపోయి చూస్తూ అడిగాడు. హెండన్ కనుసన్న చేశాడు, దాంతో తాత మళ్ళీ ప్రశ్నించకుండా సంభాషణ సాగించాడు.

"చనిపోయిన రాజుగార్ని ఒకటిరెండు రోజుల్లో విండ్సర్‌లో ఖననం చేస్తారుట కొత్త రాజుకు వచ్చే ఇరవయ్యో తారీకున పట్టాభిషేకం చేస్తారుట"

"ముందు కొత్తరాజును వెదికి పట్టుకోవాలిగా. అది వాళ్లు జాగ్రత్తపడాల్సిన విషయం, నేనూ నా జాగ్రత్తలో ఉంటాను," అని గొణిగాడు బాలరాజు.

తాత ఏదో అనబోయాడు, కాని హెండన్ కనుసన్న చూసి మళ్ళీ కబుర్లలో పడ్డాడు

"సర్ హ్యూ పట్టాభిషేకానికి వెడతారుట రక్షక ప్రభువు దగ్గిర ఆయనకు చాలా పలుకుబడి

వుందిట. అంచేత 'సర్'గా వెళ్లి "ప్రభువు"గా తిరిగి రాగలననే ధీమాతో ఉన్నారు సర్ హ్యూ"

"రక్షకప్రభు ఎవరు?" బాల రాజు అడిగాడు

"సోమర్సెట్ సామంతుడే."

"ఎవరాతడు?"

"ఎవరా?" ఒక్కరే ఉన్నారు ఆలాంటివారు, పాతరాణి జేన్‌సే మూర్ సోదరుడు, హెర్ట్‌ఫర్డు ప్రభువు -"

బాలరాజుకు కోపం హెచ్చు తోంది.

"ఆయన ఎప్పట్నించీ రక్షక ప్రభు వయ్యాడు?"

"జనవరి ఆఖరు తేదీనుంచి"

"ఆ పదవి ఎవరిచ్చారు ఆయ నకి?"

"ఆయనంతట ఆయనే మంత్రి వర్గం ఒప్పుకుంది. రాజుగారు 'ఊ' అన్నారు."

"ఏ రాజుగారు?" అని గర్జిం చాడు బాలరాజు. "ఏ రాజుగారో చెప్పు"

"ఏరాజు గారా? (ఈఅబ్బాయి పిచ్చివాడు కాదు గదా!) మన కున్న రాజుగారొకరే — ఆరవ ఎడ్వర్డు రాజుగారు అబ్బో! ఆయన చాలా మంచివాడట పిచ్చెక్కిన మాట నిజమైనా కాక పోయినా, ఆయన నందరూ పొగిడేవారే అందరూ ఆయన నాశీర్వదించేవారే ఏచర్చిలో చూసినా ఆయన కల కాలం ఆయురారోగ్యవంతుడై రాజ్యం సుభిక్షంగా ఏలాలని ప్రార్థ నలే అసలాయన మంచితనం మొదటి రోజునే బయట పడింది నార్ఫోక్ సామంతుని ప్రాణాలు రక్షించడంతో ప్రారంభించి, ఇప్పుడు క్రూరమైన శాసనాలను ఒక్కొకటిగా రద్దుచేస్తున్నారు

ఈవార్త బాలరాజును ఆశ్చర్య చకితుణ్ణి చేసింది దీర్ఘాలోచనలో మునిగి, తాతవాగుడు వినడం మానేశాడు. కొత్తరాజు, కొత్త రాజు అంటారు, అత డెవరు? త నిక్కడే ఉన్నాడు గదా! కొంపతీసి ఆరోజున రాచనగరులో తనదుస్తులు తొడిగి వదిలివచ్చిన బిచ్చగాళ్ల కుర్రాడు కాదు గదా! అబ్బే, అదెల్లా? ఆ టామ్‌గాడు వేల్సు యువరాజునని చెప్పుకుంటే ఎవరు నమ్ముతారు? వాడిమాట, వాడి వాలకం, ప్రవర్తన అన్నీ పేదగానే ఉంటాయి వాణ్ణి ఎప్పుడో గెంటి వేసివుంటారు కోటలోంచి లేక పోతే దర్బారులో ఏదో కుట్ర జరిగి ప్రభువంశపు బాలుణ్ణి ఎవరినైనా సింహాసన మెక్కించారేమో? ఊహు.

ప్రమాదరక్షణకు ప్రశస్తమైనది భీమా

ఎప్పుడేప్రమాదం వచ్చేదీ, ఏక్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాల్లో

అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం

నౌకా * ఫయిడిలిటీ గ్యారంటి * మొదలైన భీమాలకు

మాతో సంప్రదించండి :

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యురెన్సు కంపెనీ లిమిటెడ్,

"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"

ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone 4241. Telegrams : "UNIGEN"

బ్రాంచీలు :

విజయవాడ - బెంగుళూరు - బొంబాయి - కలకత్తా

న్యూఢిల్లీ - పాట్న - హుబ్లి - కొలంబో - సింగపూరు.

తనమేనమామ హెర్ట్ ఫర్డు ఉండగా అలాంటిది జరగదు ఈ సమస్య ఎంతకీ తెగేట్టులేదు. చివరికి తల నొప్పి పుట్టి కునికిపాట్లు పడసాగాడు.

ఎప్పుడు లండన్ పోదామాఅని బాలరాజుకు క్షణక్షణం ఆత్రుత ఎక్కువైపోతోంది కారాగారం దుర్భరంగా ఉంది హెండన్ అతన్ని ఉపశమింపజేయడానికి ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది కాని వీరిద్దరి ప్రక్కన బంధింపబడిన ఇద్దరు ఆడఖైదీలు బాలరాజు హృదయానికి ఊరట కలిగించారు వారి చల్లని మాటలతో అతని ఆవేదన శాంతించింది అతనికి వారంటే కృతజ్ఞతాభావం, వారి పక్కన ఉండటంలో ఒకతేలికదనం కలిగింది. 'మీ రేం నేరం చేశా'రని అడిగాడు వారు తాము 'బాప్టిస్టుల' మన్నారు. (క్రైస్తవులలో శిశువు పుట్టగానే పుణ్యస్నానం చేయిస్తారు. ఈస్నానం చేయనివాళు నరకానికి పోతారని వారి నమ్మకం శిశువు పుట్టగానే ఈ స్నానం చేయించడంలో అర్థంలేదనీ, ఆ శిశువు పెద్దైతనంతట తను క్రైస్తవమతంలో విశ్వాసం ప్రకటించేదాకా పుణ్యస్నానం చేయించరాదనీ 'బాప్టిస్టు' లనబడే శాఖవారు అంటారు ఇది ఆ రోజుల్లో చర్చిఆచారాలకు విరుద్ధం, కనుక నేరం.)

"ఇదేనా మీ నేరం? బహుశా మిమ్మల్ని త్వరలో విడుదల చేసారనుకుంటాను. మీరు లేకపోతే నా కేమీ తోచదు," అన్నాడు బాలరాజు అమాయకంగా.

స్త్రీ ఖైదీలు మాట్లాడలేదు. వారిముఖాలు చూస్తే బాలరాజుకు గాబరా ఎక్కువైంది.

"మీరు మాట్లాడరేం? నాకు మనసిచ్చి చెప్పండి మీకు వేరే శిక్ష ఏదన్నా వేస్తారా? వెయ్యరు కదూ?"

స్త్రీలు విషయం తప్పించాలని చూశారు. కాని బాలరాజు ఊరుకోలేదు.

"మిమ్మల్ని కొరడాతో కొడతారా? ఊహు. అంత క్రూరంగా ఉంటారనుకోను. కొట్టరుగదూ? చెప్పండి"

పాపమా స్త్రీలు దఃఖం ఆపుకోలేకపోయారు ఒకామె గద్గద కంఠంతో అన్నది

"నాయనా! నీలాగ మమ్మల్ని ఇంతవరకూ ఎవరూ ఆదరించలేదు. అందుచేతనే మా కష్టాలు చెప్పి నిన్నింకా బాధపెట్టకూడదనుకున్నాము ఆదేవుడే రక్షించాలి ఇంక -"

"అంతేనన్నమాట మిమ్మల్ని పాపం కొరడా దెబ్బలు కొడతారన్నమాట, ఆ పాషాణ హృదయులు. వద్దు వద్దు ఏడవకండి. నా గుండె బద్దలవుతుంది. ధైర్యంగా ఉండండి నాకు మంచి రోజులు రాగానే మిమ్మల్ని తప్పకుండా పోషిస్తాను, మీ కష్టాలు తీరుస్తాను"

బాలరాజు తెల్లారి లేచాక

శ్రీ అంబాళ్

ఆఫీసరస్ నస్యము



1 తులము టన్నులలో అన్ని చోట్ల దొరుకును

శ్రీ అంబాళ్ అండు కంపెని,

తపాలు పెట్టె నెం 8 మదరాసు

చూస్తే ఆ స్త్రీలు లేరు చాలా సంతోషపడ్డాడు.

"పాపం వాళ్లను విడిచిపెట్టారు. ఏశిక్షా లేకుండా వదిలేశారు." మళ్లీ ఇలాగనుకున్నాడు "కాని వాళ్లిక్కడ ఉన్నంతకాలమూ నా కష్టాలు మరిచిపోయాను. ఎంత మంచివాళ్లో –"

స్త్రీ ఖైదీలు వెళ్లిపోతూ జ్ఞాపకార్థం చెరొక రిబ్బన్‌ముక్క వదిలిపెట్టిపోయారు. బాలరాజు ఆ ముక్కలు ఎల్లప్పుడూ దాచుకుంటాననీ, త్వరలో వాళ్లని వెదికించి పోషణభారం వహిస్తాననీ అన్నాడు.

ఇంతలో జైలు అధికారి పోలీసులతోవచ్చి ఖైదీలను జైలు ఆవరణలోకి నడవమన్నాడు. మళ్ళీ నీలాకాశాన్ని చూసేందుకు, మంచిగాలి పీల్చేందుకు అవకాశం కలిగిందిగదా అని బాలరాజు సంతోషపడ్డాడు

ఆవణలో ఖైదీలు ఒకరిప్రక్క ఒకరుగా నుంచున్నారు, వారు ముందుకు రాకుండా పొడుగాటి తాడు కట్టబడివున్నది. పోలీసులు విచ్చుకత్తులతో పహరాకాస్తున్నారు. ఇంకా చలిచలిగానే ఉంది. రాత్రి కురిసిన మంచు కరగలేదు. అందుచేత నేలమీద తెల్ల తెల్లగానే ఉంది.

ఆవరణమధ్య, రెండు గుంజలకు కట్టబడి ఉన్నారు ఇద్దరు స్త్రీలు వారిని చూడగానే తన స్నేహితులేనని పోల్చుకున్నాడు బాలరాజు "అరెరె! ఇక్కడే ఉన్నారే వీళ్లు! పాపం ఇంత మంచివాళ్లకి కూడా కొరడాదెబ్బలు తప్పలేదు. హు ఎక్కడో అనాగరిక దేశాల్లో ఇలాంటిది జరిగిందంటే అర్థంవుంది. కాని ఇక్కడ ఈక్రైస్తవ భూమిలో, ఇంగ్లండులో ఇంత అన్యాయమైన శిక్ష విధించబడుతోందంటే ఎంత సిగ్గుచేటు! నా కెంత అవమానం! ఒక దేశానికి రాజునై ఉండికూడా నా స్నేహితుల్ని కాపాడలేకపోతున్నాను. కానియ్, కానియ్ ఈ దుర్మార్గులను నేను శిక్షించక మానను నేను తిరిగి రాజునయ్యాక ఈరోజున వారు కొట్టే ప్రతిఒక్క దెబ్బకీ వంద దెబ్బలు చొప్పున కొట్టిస్తాను"

ఒక పెద్ద గేటు తెరవబడింది. జనం మందలుగావచ్చి స్త్రీ ఖైదీల చుట్టూమూగి బాలరాజు కడ్డంగా నుంచున్నారు వారి వెనుక ఒక ఫాదరీవచ్చాడు. అతడు కూడా కనిపించకుండా మనుషులడ్డం వచ్చారు. తరవాత ఏవో మాటలు వినిపించాయి అధికారులు, పోలీసులు అటూ ఇటూ తొందర తొందరగా తిరుగుతూ ఏమిటో సన్నాహాలు చేస్తున్నారు క్రమంగా సందడితగ్గి నిశ్శబ్దం నెలకొన్నది.

అధికారులు ఆజ్ఞ ఇవ్వగానే చుట్టూమూగిన జనం రెండు వరసలుగాచీలి పక్కగా నుంచున్నారు. బాలరాజుకు ఎదురుగా హృదయవిదారకమైన భయానకదృశ్యం గోచరించింది స్త్రీలిద్దరి చుట్టూ చితి పేర్చబడింది ఒకడు దానికి నిప్పు అంటిస్తున్నాడు. స్త్రీలు తలలువంచి చేతులతో ముఖాలు కప్పుకున్నారు. అగ్ని జాజ్వల్యంగా మండుతోంది టపటప లాడుతూ కట్టెలు తగలడుతున్నాయి. ఆ ప్రదేశమంతా ధూమావృతమైంది ఫాదరీ అరచేతులు పైకెత్తి ప్రార్థించ సాగాడు. ఇంతలో ఇద్దరు బాలికలు గేటులోంచి దూసుకుని వచ్చారు. వారి ఆక్రందనం వినశక్యంకాకుండా వుంది సరాసరి వెళ్లి వాళ్లు చితి మధ్యఉన్న స్త్రీలను కౌగలించుకున్నారు పోలీసులు వాళ్లను ఇవతలకులాగేసి గట్టిగా పట్టుకున్నారు.



కాని ఒక బాలిక విడిపించుకుని రివ్వునపోయి తన తల్లిని కౌగలించుకున్నది తను కూడా తల్లితోపాటు తగలబడిపోతానన్నది. మళ్లీ ఆ పిల్ల నివతలకు లాగారు. లాగటంలో ఆమె గౌను కొంచెం అంటుకుంది ఆభాగం గబుక్కున లాగేసి విసిరేశారు ఇంతలో బాలికల రోదన ధ్వనిని మించిన కేకలు వినబడ్డాయి. అవి తగలబడుతున్న ఇద్దరు స్త్రీల హాహాకారాలు వారి దుస్తులు గప్పున అంటుకున్నాయి వర్ణించడానికిశక్యంగాని ఆదుర్మరణదృశ్యం చూడలేక బాలరాజు కళ్లు మూసుకుని చతికిలబడ్డాడు

ఆరోజున జైల్లోకి కొత్తఖైదీలు వచ్చారు వీరిని దేశంలోని వివిధ కేంద్రాలకు పంపించడానికి ముందు తాత్కాలికంగా ఇక్కడకు తీసుకువచ్చారు. బాలరాజు అందరి పరిచయము చేసుకున్నాడు ముందు ముందు తను రాజ్యపాలన చేయబోతున్నాడు గనక సామాన్య ప్రజల కష్టసుఖాలన్నీ తెలుసుకుని ఉండటం మంచిదని అతని ఆలోచన. ఒక్కొక్కరి కథా వింటుంటే అతడు నిలువునా కోపంతో, నిస్సహాయతతో దహించుకుపోయేవాడు. ఖైదీలలో ఒకామె గజమో, రెండు గజాలో గుడ్డ దొంగిలించింది దానికై ఆమెకు ఉరిశిక్ష వేశారు మరొకడు ఎవరిదో గుర్రాన్ని దొంగిలించాడని అన్యాయంగా నేరం మోపారు, అది ఋజువు కాలేదు, విడిచిపెట్టారు కోర్టు దాటగానే, అతడు రాజుగారి అరణ్యంలో లేడిని చంపాడని నేరం మోపారు, ఇది ఋజువైంది, ఫలితం ఉరిశిక్ష! ఇంకొక డున్నాడు, అతడికొక రోజున ఎక్కడో కోడిపెట్ట దొరికింది. అది ఎవరిదో తెలియకపోయినా, దొంగతనం మోపి మరణశిక్ష వేశారు


బాలరాజు ఈ అన్యాయాలన్నీ విని నిస్సహాయంగా చేతులు పిసుక్కోవడం, జైలు కటకటాలు విరిచెయ్యాలని వ్యర్థప్రయత్నాలు చెయ్యడంతప్ప ఇంకేమీ చెయ్యలేకపోయాడు. ఎలాగైనా పారిపోవాలనీ, వెస్టుమిన్‌స్టర్ చేరుకుని రాజదండం ధరించి ఈ అభాగ్యుల ప్రాణాలను రక్షించాలనీ అనుకున్నాడు. ఈమాటే హెండన్‌తో కూడా అన్నాడు అతడు నిట్టూర్పులు విడిచి, "అయ్యో! నా మిత్రుడికి పిచ్చి అంతకంతకు ముదురుతోందిగాని తగ్గడం లేదు," అనుకున్నాడు.

ఖైదీలలో ఒక వృద్ధుడున్నాడు. అతడు లాయరు. మూడేళ్ల కిందట ఉన్నతన్యాయాధికారి (లార్డు చాన్సెలర్) చేసే అన్యాయాలను బయటపెడుతూ ఒక పత్రం ప్రకటించాడు ఈ లాయరు అందుచేత అతని చెవులు కొద్దిగా కోసేశారు, వృత్తినుండి తొలగించారు, మూడువేల పౌనులు జరిమానా వేశారు, యావజ్జీవశిక్ష వేశారు. జైలులో ఉంటూనే అతడు మళ్ళీ ఇంకో పత్రం రాశాడు ఈసారి అతని చెవులు మొదలంట నరికేస్తారు, చెంపలు కాలుస్తారు, అయిదువేల పౌనుల జరిమానా వసూలు చేస్తారు

బాలరాజుకు తన కథంతా చెప్పి లాయరు తనజుట్టు తొలిగించి తొడిమల్లాగా వేళ్లాడుతున్న చెవులు చూపించాడు

బాలరాజు ఆగ్రహావేశుడై అన్నాడు.

"నన్నెవరూ నమ్మరు, నువ్వ





ఒక వూళ్లో ఒక జమిందారు ఉండేవాడు. ఆయనకు ఒక్కగానొక్క కొడుకు కలిగాడు. అందుకని ఆయన అతనిని ఎక్కువ ప్రేమతో చూసుకుంటూ బాగా విద్యాభ్యాసం చేయించాలని తలపుతో మంచి మేష్టరుగారిని నియమించాడు ఆ మేష్టరుగారు కూడా శ్రద్ధగా అనేక విధములుగా బోధ చేస్తూ బాగా చదువు చెపుతుండేవాడు

ఒకనాడు గురు, శిష్యులిద్దరూ అడవిలో షికారువెళ్ళ సృష్టిలోని విచిత్రాలని చూస్తూ పోతున్నారు. ఇంతలో వారికొక చెట్టుక్రింద ఒక పాత చెప్పుల జత కనబడ్డది. ఆ ప్రక్కనే ఒక చిన్న గొడ్డలి కొద్దిగా కట్టెలపోగు ఉండటంచూసి బహుశా అది కట్టెలు కొట్టే వానిదై ఉంటుందని భావించారు. అప్పుడు జమిందారు గారబ్బాయికి ఒక తమాషా ఏదైనాచేసి చూడాలనే కుతూహలం కలిగి గురువుగారితో "బహుశా ఈ చెప్పుల సొంతదారు నీళ్ళకోసమో దేనికో ఎక్కడికో వెళ్ళి ఉంటాడు. వాడు వచ్చేలోగా ఆ చెప్పుల్లో సన్నని కంకర రాళ్లు వేసి పెడతాను వాడువచ్చి వాటిని తొడుక్కున్న తరువాత తమాషా చూద్దాం," అన్నాడు.

"నీవు తమాషా చూడాలంటే యింకొక ఉపాయం చెప్తాను ఆ ప్రకారం చేశావంటే ఇంకా బాగుంటుంది ఆచెప్పులలోగులక రాళ్ళకు బదులుగా ఒక్కొక్క దాంట్లో ఒక్కొక్క రూపాయి పెట్టు. ఆ తర్వాత ఏమి తమాషా జరుగుతుందో చూద్దామని" గురువుగారన్నారు


మాష్టరుగారి సలహా ప్రకారం ఆ అబ్బాయి కట్టెలవాని రెండు చెప్పులలోను రెండు రూపాయలను ఉంచి ఇద్దరు దగ్గరనే గుబురుగావున్న ఒక చెట్టుమీద దాగుకొని ఏమి జరుగుతుందో చూస్తూ కూర్చున్నారు

కొంచెము సేపటికి ఆ కట్టెలవాడు కాళ్ళు, చేతులు కడుకొని వచ్చి జోళ్ళు తొడుగుకొని పనిలోకి వెళ్దామని కొంచెము దూరము నడిచాడు. కాని కాలికి ఏదో కరినముగా తగిలిందని చెప్పులు వదలి వంగి చూశాడు. వెంటనే

(33-వ పేజీ చూడండి)

కూడా నమ్మను. కాని నేను శపథం చేస్తున్నాను నెలరోజుల్లోగా నిన్ను విడుదలచేస్తాను అంతేకాదు, నిన్ను అవమానించిన శాసనాలను, ఇంగ్లండుకు మాయని మచ్చను తెచ్చిపెట్టిన ఈ క్రూర చట్టాలను సమూలంగా నాశనం చేస్తాను-"

(ఇంకా వుంది)



కోతిపిల్లల తిరుగుబాటు

శ్రీ ఆకెళ్ల వెంకటరెడ్డి శాస్త్రి

వినోదానికి కథలు చెప్పుకోడం మంచిది ఈ కథకూడా కొంచెము నీతిని, వినోదాన్ని ప్రసాదిస్తుంది పూర్వకాలంలో "గిరిమన్యం" అనే అడవిలో అనేకమయిన కోతులుండేవి ఆ కోతుల కొక రాజుండేవాడు అతడు చాలా బుద్ధిశాలి, కార్యదీక్షాపరుడు ఆ రాజుగారు భావికాల కపిరాజ్య వీరులయినటు, వంటి కోతిపిల్లల్ని చాలా కట్టుదిట్టాల్లో ఉంచేవాడు ఇలావుండగా ఆ ఎల్ల కోతుల్లోకూడా స్వాతంత్ర్యాభిలాష పెరిగిపోయింది తమ స్వాతంత్ర్యం గురించి పెద్ద కోతులతో పోరాటం మొదులెట్టాయి తమ స్వాతంత్ర్య పోరాటానికొక నాయకుడుండాలని ఆ పిల్ల కోతులన్నీ తీర్మానించుకొన్నాయి

ఆ వేళ పిల్లకోతులన్నీ మర్రిచెట్టుక్రింద హాజరయ్యాయి నాయకుణ్ణి ఎన్నుకోడానికి ఆ ఎల్ల కోతులలో వకకోతి అధ్యక్షపీఠం అలంకరించింది అధ్యక్షుడు యీవిధంగా ఉపన్యాసం దంచేశాడు

"సభికులారా! అల్పుడనయినటువంటి నన్ను, ఈ సభాధ్యక్షపదవికి ఆహ్వానించినందులకు నేనెంతో గర్విస్తున్నా మన పెద్దలంతా మనమేమో చాతకాని వారమని, తెలివితక్కువవారమని తలుస్తున్నారు వారికి మనం ఎంతో, మన ఘనత యేమిటో తెలియజేయాలి మనం జేయవలసిన కార్యక్రమంలో ముందుగా చేయవలసిన పనులు ఏమంటే మనం మన పెద్దల నుండి విడిపోవాలి స్వతంత్రంగా జీవించాలి ఘనకార్యాలుచేసి మన పెద్దలు మనయొక్క గొప్పతనం తెలిసికొనేలాగ చేయాలి ఇంతటితో నేను విరమిస్తున్నా" అని కూచున్నాడు అతని గంభీరోపన్యాసానికి ముగ్ధులై ఎల్లకోతులన్నీ అతన్నే తమనాయకునిగా యెన్నుకున్నాయి అంతేకాకుండా వుప

న్యాసంలో నాయకుడు చెప్పిన పనులన్నీ అక్షరాలానిజం చేశాయి. పెద్ద కోతులన్నీ వాటికి బుద్ధివస్తే అవేవస్తాయి అని వాటి జోలికి పోలేదు. తమ ఘనకార్యానికి పిల్ల కోతులన్నీ మురిసిపోయాయి.

ఆదినం పౌర్ణమి. పిల్ల కోతులన్నీ చెఱువుగట్టమీద నున్న మఱ్ఱిచెట్టుమీద పడుకున్నాయి. ఇంతలో నాయకుడికి తెలివొచ్చి కిందికి చూచేడు అతడికి నిశ్చలమయిన నీటిలో చంద్రుని ప్రతిబింబం కనిపించింది అతడు గబగబా మిగతా కోతుల్ని లేపి ఇలా చెప్పాడు. మనం చేయదల్చుకున్న ఘనకార్యానికి తగిన సమయం యీనాడు కలిగింది. చంద్రుడు నీటిలో పడిపోయాడు. ఇప్పుడు మనం చంద్రుడిని చెరువులోంచి రక్షించాలి. దీంతో మన ఘనకార్యం పెద్దలకు తెలుస్తుంది."

వెంటనే పిల్లకోతులన్నీ చంద్రుడిని రక్షించడానికొక ఉపాయం పన్నాయి. ఒక కోతి మఱ్ఱిచెట్టు తాలూకు కొమ్మ పట్టుకు వేళ్లాడింది దానితోక వరొకటి, దానితోక వేరొకటి, యిలా పట్టుకొని త్రాడులాగ తయారయ్యాయి. చివరను నాయకుడు వేళ్లాడాడు అతడు చంద్రుడిని పట్టుకోడానికి చేతులు చాచాడోలేదో చెట్టుకొమ్మ పటుక్కుని విరిగిపోయింది కోతులన్నీ చెఱువులోపడి భలే గల్లంతుచేస్తున్నాయి. ఈ అలికిడి విని పెద్ద కోతులు చెఱువుదగ్గరకొచ్చి అన్ని కోతుల్ని రక్షించాయి నాయకుడుమాత్రం చచ్చిపోయాడు. అప్పటి దగ్గర్నుంచి వాటికి స్వాతంత్ర్యాభిలాష చచ్చిపోయింది. చూచేరా! అందుకే పెద్దలమాట ధిక్కరించి తెలివితక్కువ వెధవల వెనకపడితే కష్టాలు తప్పవు. ★

మంచి గమ్మత్తు

(31-వ పేజీ తరువాయి)

ఆ చెప్పుల్లోనుంచి రెండు రూపాయలు తీసి ఆశ్చర్యంతో యిటూ, అటూ పరీక్ష చేసి చూశాడు ఆతర్వాత పైకిచూస్తూ రెండు చేతులు జోడించి నమస్కారము చేస్తూ, భగవానుని ప్రార్థిస్తూ కృతజ్ఞతా పూర్వకంగా యిలా అన్నాడు, "దేవా ఏమి నీ చమత్కారము. ఏ పుణ్యాత్ముడు ఆలకించినన్ను కష్టములనుండి తొలగించేందుకు పరిగెత్తుకుని వచ్చాడు? రోగంతో మంచాన మూలఁబడి బాధతో మూలుగుతున్న నాభార్య దీనాలాపాలకు సమాధానము యీ దాత పుణ్యకార్యమా లేక పోతే నాలుగు రోజులనుంచి తిండి లేక మల మల మాడి పస్తుంటున్న నా పిల్లల దిక్కులేని గోడు ఫలితమాయిది? నేను కాటికి కాళ్ళు చాచుకొని ఏమీ చేయలేని ముసలివాణ్ణి ఇలాంటి పరిస్థితుల్లో యీ మాత్రం సహాయం దొరకటమే నీ గొప్ప ఉదార మహాత్మ్యం. ఈ గుప్తదానము చేసిన ఆ మహానుభావుడెవరో భగవంతుడా, నీవు అతనికి సకల సంపదలు, దీర్ఘాయువు నిచ్చి రక్షింపుము తండ్రీ!" అని భగవంతునికి నమస్కరిస్తూ ప్రార్థించాడు.

ఇది చూస్తున్న కుఱ్ఱ వానికి కన్నులు అశ్రువులతో నిండిపోయి తనపనికి సంతోషిస్తూ మాస్టరు గారితో "మాస్టరుగారూ మీకు నే నెంతో కృతజ్ఞుణ్ణి ఆముసలి వాడి హృదయం ఎంత సంతోపించిందోగదా! ఇప్పుడు మనము వాడికంటె ముందు వాని ఇంటికి పోయి అతనిభార్యకు మందులకు, ఆ పిల్లలకు అన్నపానాదులకు ఏర్పాటుచేసేదాకా నాకు ఏమాత్రం మనశ్శాంతివుండదు. నిజంగా మీరు నాచేత చేయించిన తమాషాయే ఎంతోబాగున్నది"

మాస్టరు గారు సంతోషంతో, నాయనా, నేను చెప్పిచేయించిన తమాషా నీకు నచ్చినందుకు నాకు చాల ఆనందంగా ఉన్నది. నీవు పెద్దవాడవైన తర్వాత కూడా ఇదే విధంగా బీదవాళ్ళని అనాధులను ఆదరిస్తూ మీ వంశ పూర్వీకుల పేరుకు వన్నె తీసుకొని రావాలని భగవంతుని వేడు కొంటున్నాను" అని తన ఆనందాన్ని వెల్లడించాడు. ★

ఉత్తమ శైవమతగ్రంథము

పండితారాధ్యచరిత్ర

వెల రు 5-0-0 లు

ప్యాకింగిపోస్టేజి రూ. 1-4-0.

అసమర్థుని జీవితయాత్ర

(8-వ పేజీ తరువాయి)

...ని రాతి దేముడిలా విననట్టు, తనని కొనట్టూ మసులుకోవటం అలవాటు చేసుకున్నాడు అందుకే యీ యిదేళ్ళా అంత రాద్ధాంతాలు లేకండా ...డిపేయటం నేర్చుకున్నాడు అయినా యీరోజున రామయ్య మనస్సుకి బాగా కష్టం తోచింది కొడుకుమరీ! పాపం! కాశిగాడు, పదేళ్ళ కుర్రవధవ కొలువిరిగేలా ...గాసుతో కొట్టింది ఎంత మొండిదీ రాక్షసీ కాకపోతే కొడుకుని జ్ఞానాజ్ఞాన విచక్షణ లేని పసికందురక్తం కళ్ళ చూడటానికి దానికి చేతులెట్లా వచ్చాయ్! పూర్వ జన్మలో ఏ భూతమో కాకపోతే రామయ్య ఏమేమో ఆలోచిస్తూన్నాడు కాశిగాడు కునుకుతీస్తూ కూడా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు వాడికేం తెలుస్తుంది పాపం! తల్లిలా రాక్షసి పట్టులేదు పాపం! అక్కయ్య అంటే పడిచస్తాడు. దానితో అరక్త సంబంధం!

చెక్కిళ్ళమీదనించి యింకా కన్నీరు కారుతోంది కంచంలో ఆవకాయా అన్నంకూడా నీళ్ళు కారుతోంది నరసమ్మ తీరువడిగా శోకాలాపన చేస్తూంది రామయ్యపంతులు కొడుకుని జోకొడుతూన్నాడు కొత్త తమాయించింది నరసమ్మ బతుకు దేముడా అనుకున్నాడు రోజూగా జరుగుతుందేమో అనుకున్న రామయ్య పంతులు ఆలోచనకి నిరాశ గావించి నరసమ్మ మామ్మూలుగా అన్నం తిండానికి ఉపక్రమించింది జేబులోంచి బీడీ, అగ్గిపెట్టె తీసుకొని బీడీ ముట్టించాడు అమ్మయ్య అని బరువుతీసినట్టుగా ఆకాం తిలో బాగా విశదంగా కనిపిస్తోంది రామయ్యపంతులు ముఖం బాగా ముడతలు పడిపోయింది వయస్సులో కాకపోయినా కష్టాలలోవృద్ధుడైనాడు జీవితంలో గడిచే ప్రతిఘడియా అతనికి ఓ అమూల్యమైన అనుభవంగా పరిణమించింది అగ్గిపుల్ల చిన్న కాంతిలో పెరిగి, నెరసిన గడ్డమూ, సంస్కారంలేని జుట్టూ నుదుటిమీద విశదంగా కనుపించే గీతలూ, దైన్యమూ, జాలీ, కష్టమూ ఆ ఆకృతిలో జీవిస్తున్నాయేమో అనిపిస్తుంది నెరిసి వెండిలా వున్న వెంట్రుకలు ఆ కాంతిలో వింత రంగుల్ని వెదజల్లుతున్నయి అగ్గిపుల్ల ఆరిపోయింది రామయ్య అనుకున్నాడు మానవ జీవితంకూడా యింతేకదా అని రామయ్య పంతులు ఉత్తమసనాతన కుటుంబంలోనే పుట్టాడు మనిషిలో ఓర్పు, తాలిమి సంస్కారానుగతంగానే సంపాదించుకొన్నాడు అతను స్వతహాగా సంస్కారి కాకపోయినప్పటికి సంస్కారులను మెచ్చుకోవటం నేర్చుకొన్నాడు అతనికి కోపం రేదు అయినా కోపిరిని సహించగలుగుతున్నాడు అదే ఆ సంసారానికీ ముఖ్యంగా నరసమ్మకి ఓ మహాప్రసాదంగాను, ఏగొడవా లేకుండా కూర్చుంది ఆటలు సాగుతున్నకొద్దీ, తన పట్టు నెగ్గుతున్నకొద్దీ నరసమ్మ హంగామా, అట్టహాసమూ బాగా పెరుగుతున్నాయ్

మరి అదేం పుణ్యమో కాని కోపం, పట్టుదలనీ బాగా జీర్ణించుకుని మరీ పుట్టింది నరసమ్మ ఆ కేళ్ళ ఆడపిల్లవున్నా యింటో పొయ్యిమీద కుంపఎక్క దిక్కు లేదని రెండో పెళ్ళికి వప్పుకున్నాడు తనశోభనం నాడే తెలుసుకున్నాడు ఆయన అయిగు వందలూ పోసి యీ పిల్లని కట్టుకోవటం బుద్ధిపొరపాటని అయినా జరిగిపోయిందానికి విచారించకూడదని రామయ్య నమ్మకం పొగ్గున్నపోయి మధ్యాహ్న భోజనానికి రావటం మళ్ళామధ్యాహ్నం ఓ అరగంట నడుంవాల్చి బళ్ళోకి వెళ్ళటం, సాయంకాలం వున్నవాళ్ళు ప్రైవేట్లు చూసుకొని రాత్రి రావటమూ రామయ్య దినకార్యక్రమం సాధారణంగా జరిగే నరసమ్మ హంగామాతో పనులు పూర్తిచేసుకుని మరి ఆలోచించుకోటానికేనా సావకాశం లేకండా అలిసిపడుకోవటమూ జరిగేది

'శకుంతల! అక్షరాలా దాని తల్లి పోలికే అది' రామయ్య సగంలో ఆరిపోయిన బీడి మళ్ళా అంటించుకుంటూ అనుకున్నాడు మొదటిభార్యని తలుచుకునే టప్పటికల్లా ఏదో పెద్దరాయి గుండెలమీద ఉన్నంత బాధపడ్డాడు "పాపం! అది తనకేం లేకపోయినా నాగురించే తంటాలు పడేది పిల్లకి ముద్దుగా శకుంతలా అని పేరు పెట్టుకుంది ఎంత సాత్వీకం మనిషి! ఆరోసంవత్సరంవరకూ ఏడు మల్లెపువ్వుల ఎత్తుగా శకుంతల్ని పెంచింది! అది పోయింది! నాఖర్మ కాలింది" విచారంతో నయనాలు చెమ్మగిల్లినై! పాపం! బడిపంతులు రామయ్య జీవితంలో నరసమ్మ ఓ పెద్ద తుపానుగా కూర్చుంది ఇంట్లో కాలు పెట్టింది రామయ్య జీవితంలో తీరని అశాంతిని రేకెత్తించింది తన ప్రథమకళత్ర చిహ్నంగా ప్రేమతో చూసుకుంటున్న శకుంతల్ని చీటికీ మాటికీ కసరేది అలాగే పెరిగింది పెద్దదయేవరకూ రామయ్యపంతులు బడిలోనే, నరసమ్మకు యిష్టం లేకపోయినా చదివింది అలే యిప్పటికీ అనుకుంటాడు రామయ్య జీవితంలో తన కూతురుకి యిచ్చినది అజ్ఞానం మాత్రమే అని తన బడిలోనే చదువుకుంటున్న అప్పారావుతో స్నేహంగా తిరిగినా వప్పుకునేవాడు మాసీ మాడనట్లు వూరుకునేవాడు నరసమ్మ మాసినప్పుడల్లా అనేది రామయ్య మీద విరుచుకుపడుతూ, యీడొస్తూన్న పిల్ల పక్కింటిపాడితో మాట్టాడుతే లోకం ఏమనుకుంటుందండీ అని ఒక్కొకప్పుడు రామయ్యకి తెలీకుండా —,

"ఓసి కుంతకుండా! వాడిమాట ఎత్తుతే వళ్లు చీరేస్తా అని మొత్తేదికూడా అలాగే పెరిగింది శకుంతల! చదువుకొని పట్నం వెళ్లాడు అప్పారావు యిక పెళ్లివిషయంలోనే వచ్చింది పెద్దచిక్కు నరసమ్మ చిన్నతమ్ముడు వెంకటావధాన్లకి యిమ్మంటుంది రామయ్యతో రోజూ కంచంలో అన్నంపెట్టి ఇదేమాట అనేది " మా చిన్నతమ్ముడుకి కుంతిని యిస్తేనేమండి! నిక్షేపంలా వైదికం చేస్తూ రోజుకి రెండూమూడు గడిస్తున్నాడు అన్నీకలిసి ఓఎకరంన్నర కట్నం కింద యిద్దాం! మరి మా నాన్న ఎలాగా లేడాయె చిన్నవాణ్ణి యింగిలీసు చదవయ్యాలని మా అమ్మ సరదాపడుతూంది ఆ రెండే మనం తీర్చాల్సినవి "

రామయ్యవిన్నట్టే రెండునెలలు గడిపాడు మూడో అట్లవంతినాటిరాత్రే పెద్ద గొడవ జరిగింది తన తమ్ముడికి ఎకరంన్నర భూమితో శకుంతలని యిచ్చితీరాలని లేకపోతే నుయ్యోగొయ్యో చూసుకుంటాననీ కూర్చుంది నరసమ్మరాగాలు పెరిగాయ్. శకుంతల అభిప్రాయ మేమన్నట్టు ఆమెకేసి చూశాడు, పాపం! భవిష్యత్తు భయంకరరూపం తలుచుకుంటూ వెక్కి వెక్కి ఏడుస్తోంది ఉండబట్టలేక అన్నాడు, "అది చూడు! ఎలా ఏడుస్తోందో! దానికి యిష్టంలేని సంబంధం ఎలా చేయటం చెప్పు అయినా అంతకట్నం ఎలా యిచ్చుకోటం? ఉన్న నాలుగెకరాల్లోనూ కట్నంక్రింద యిచ్చే ఎకరంన్నరా పోతే మనగతేం కాను!" నరసమ్మ తన శక్తి వంచన లేకుండా అట్టహాసంచేసింది ఆరోజు మొదలు మూడు రాత్రులూ పగళ్లూకూడా నిద్రాహారాలు లేకుండా ఏడుస్తూనే కూర్చుంది అవకాశం చిక్కించుకుని కేశిగాణ్ణి బాదేశేది. యింటికి భరించలేని బాధగా ఏర్పడింది. రామయ్య కృంగిపోయాడు మరేంచేయ లేక పోయాడు

'సరే' అన్నాడు అంటూనే తన కూతురు జీవితాన్ని కోసేసినట్టు బాధ పడ్డాడు అయినా నరసమ్మపోరు తగ్గిందని సమాధాన పడ్డాడు ఆనాటినుంచీ శకుంతలలో రోజురోజుకీ కాంతి తగ్గిపోయింది కళ్లు లోతుకు పోయాయి వివాహ మహోత్సవ ముహూర్తం దగ్గరపడ తున్నకొద్దీ శకుంతలబాధ, కూతుర్ని చూసి రామయ్య పంతులు ఆరాటం పెరుగుతున్నాయి పెళ్లి హడావిడి యావత్తూ నరసమ్మ చేతులు మీదుగా స్వయంగా జరుపుతోంది అక్క బాధ చూసి కేశిగాడు "అమ్మా అక్క ఏడుస్తోందే" అంటే వాడివీపుగూడా పగిలేది

అప్పారావు శలవలకని పట్నంనుంచి వచ్చాడు అంతే వాళ్ళ తమ్ముడిద్వారా శకుంతల నరక యాతనా సన్నాహం గురించి విన్నాడు

పెళ్లి రేపనగా శకుంతల కనిపించలేదు శలవలు పూర్తికాకముందే అప్పారావూ వెళ్లిపోయాడు ఉదయానికల్లా ఊరంతా పాక్కిపోయింది నరసమ్మ యింటిపరువూ ప్రతిష్టా, సంసార మర్యాదా ఆచారమూ అన్నీ మంటగలిపి ఆ కొపవెధవ అప్పారావు గాడితో కుంతిముండ లేచిపోయిందని గోలపెట్టింది వెంటనే పోలీసులకి కబురు చేయమనీ పట్నంవెళ్లి వాకబుచేసి ఏడు సముద్రాలు దాటైనా మెడపట్టుకు లాక్కురమ్మనీ రామయ్యపంతుల్ని నమిలేసింది "సరే" అన్నాడు సాంఘిక మర్యాద మంట గలిసిందని బాధపడుతూనే వున్నాడు అయినా తన కూతురు ఓగుదిబండనుంచీ, నరకంనుంచీ తప్పించుకుందనీ, తనకి శక్తిలేని కట్నంబాధ తప్పిందనీ, తను కాకపోయినప్పటికీ శకుంతలైనా సంస్కారిగా బ్రతికిందనీ మనస్సులోనే సంతోషించాడు అప్పటినించీ యిప్పటివరకూ గడిచిన అయిదు సంవత్సరాల్లోనూ నరసమ్మ రోజూ కుంతిని పతికి తీసుకువచ్చి ఊరేయమనటం, తను సరే అని వూరుకోవటం, ఆపైన నరసమ్మహంగామా, అప్పారావుకీ, తన కూతురుకీ మనస్సులోనే దీవనలు సమర్పించుకొని పక్క చేరుకోవటమూ దినకార్యక్రమంగా పరిణమించింది

కొసవరకూ కాల్చినబీడీని పారవేయటానికి రామయ్య వీధిలోకి వచ్చాడు జట్కాబండి ఆగి అందులోంచి ఓయువతి దిగుతూనే "నాన్నా" అంది వెనకాలే అప్పారావుకూడా నమస్కారం "రామయ్యగారూ" అన్నాడు తన కళ్ళనే నమ్మలేకపోయాడు రామయ్య పంతులు! శకుంతల, అప్పారావు!! అయిదేళ్ళతరవాత / "రాఅమ్మా! లోపలికిరా బాబూ అప్పారావు!" అన్నాడు అలా అనేశాడేకాని లోపల అన్నంతింటూన్న నరసమ్మ జ్ఞాపకంవచ్చేసరికి "దాన్ని పట్టి తీసుకువచ్చి ఉరితీయండన్న" మాటజ్ఞాపకంవచ్చి వాతాహతుడై వణికిపోయాడు!

శకుంతల దగ్గిరకొచ్చి అంది "కులాసాగావున్నావా నాన్నా కేశిగాడు చదువుకుంటున్నాడా! బండవెధవ, చిన్నప్పుడు చూశాన"

"ఆ!" రామయ్య నరసమ్మకి వినపడుతుందేమో అన్నంత మెల్లిగా అన్నాడు "అయితే ఏంజేస్తున్నావ్ అప్పారావూ! యిద్దరూ కులాసాగా వుంటున్నారా?"

"లిప్టన్ ఏజన్సీ తీసుకున్నానండి మదరాసులోనే వుంటున్నాం"

బండివాడు అన్నాడు "బాబయ్యా" అని యివ్వాల్సిన డబ్బులగురించి జ్ఞాపకం చేస్తూ అప్పారావు యిచ్చిన ఆరణాలు తీసుకొని సరిపోదని "అయితే స్టేషనుదగ్గర్నుంచి యిక్కడికి అర్ధరూపాయి తక్కువకి కట్టరండి" అని గట్టిగా కేకలేయటం ప్రారంభంచేసరికి తింటూన్న అన్నంఅలానే వుంచి "ఎవరండీ' అని వీధిగుమ్మం దగ్గరకి వస్తూన్న నరసమ్మని చూసి రామయ్యపంతులుకి గుండె ఆగిపోయినంత పని జరిగింది మృత్యువాత పడబోతూన్న వానిలా భయంతో కంపితుడైనాడు ఆ చీకటిలో తన అవస్త మరెవ్వరూ గుర్తించటం లేదుగదా అనుకుని సంతృప్తి చెందాడు వీధిగుమ్మం దగ్గరికొచ్చి నరసమ్మ "ఎవరువారు"అంది కాలు ముందుకు వేస్తూ శకుంతల "పిన్నీ-నేను-శకుం " మాట పూర్తికాలేదు గుమ్మందాటుతూ "ఆసిముండా! నువ్వటే! సిగ్గులేదూ! ఏముఖం పెట్టుకొచ్చావ్? ఆచారం గౌరవం అన్నీ వదిలి లేచిపోయిన సోకేలాముండవి మళ్లీ రావటానికి కాళ్లెలా వచ్చాయే- పైగా సిగ్గులేకుండా "పిన్నీ" అంటున్నావు అడుగు ముందుకేశావంటే కాలు విరగేస్తా అదుగో-వీడూ వచ్చాడూ ఏవఁయ్యా! సిగ్గులేదూ! తాహతూ గౌరవం అక్కర్లేదూ-కులవిచక్షణ అక్కర్లేదూ చదువట! మంటగలిపిరి/ ఒకళ్ళ సంసారంలో బొగ్గులు పోయటమా "

అప్పారావూ, శకుంతలా నిర్విణ్ణులైపోయారు అప్పారావు ముందర్నుంచీ చెప్పినా వినని శకుంతలకి యిప్పుడు బాగా అర్థమైంది వారి దుర్భర అవస్త గ్రహించాడు రామయ్యపంతులు నిద్రపోతూన్న కేసిగాడు అమ్మాఅంటూ లేచివచ్చాడు నరసమ్మ మండిపోతోంది తనకసి అంతా కక్కబోస్తూ చూడు వెధవా! అక్కయ్యే అంటూ తగలబడుతున్నావు రోజూ! అదిగో ముండ!

రామయ్యకి కోపం అరికాలునుంచి నెత్తికెక్కింది దీని వెధవనోరు అణచలేకపోతే ఎందుకూ తనమగతనం! అనుకున్నాడు కేశిగాడు సంబరపడుతూ "అక్కయ్యా" అంటూ గుమ్మందాటాడు. వీపుమీద దభేల్న చరిచింది నరసమ్మ చరస్తూ" దానిపేరెత్తి కబిలావంటే నరుకుతాను అపాత్రుడా!" అని ఉరిమింది

కేశిగాడు కెవ్వనకేక పెట్టాడు "బుద్ధిలేదూ వాణ్ణెందుకూ కొడతావు! నోరుమూసుకో!"అన్నాడు పెద్దప్రయత్నంమీద గడ్డకట్టుకున్న తనకోపాన్ని ద్రవింపచేస్తూ. రాగాలు పెడుతూ అలకపాన్పు చేరుకుంది నరసమ్మ కుర్రాణ్ణి సముదాయిస్తున్నాడు రామయ్య వచ్చినబండి వచ్చినట్టుగానే వెనక్కి తిరిగి వెళ్ళిపోతూన్న వాళ్ళని ఆగమనాలో వద్దనాలో తెలీనిస్థితిలో రామయ్యపంతులు సతమతమౌతూ కేశిగాణ్ణి యథాస్థానంలో పడుకోపెట్టి "పడుకో వెధవా! నీ ఖర్మ నా ఖర్మ యిలా కాలింది!" అని సణుక్కుంటూ జేబులోంచి బీడీతీసి ముట్టించాడు అలకపాన్పు మీంచే నరసమ్మ అమ్మలక్కలా శోకాలు తీస్తూ "నన్నే తిట్టండి కొపవెధవతో లేచిపోయిన కూతుర్ని వెనకేసుకొని - మరినన్ను తిట్టటానికే మావాళ్లు మీకుయిస్త" అంటూ వెక్కివెక్కి ఏడుస్తోంది "అక్కయ్యా" అంటూ ఏడ్చిఏడ్చి వెక్కిపెడుతూ అలానే నిద్రపోయాడు కేశిగాడు తలుపులు బార్లాతీసివున్నై రామయ్యపంతులు తన అసమర్ధతకి దూషించుకుంటూ అప్పారావునీ శకుంతలనీ మనస్సులోనే చిరంజీవులుగా దీవించుతూ కునుకుతీశాడు

సందుచివారి నూనికంటే నీళ్లెక్కువ తాగిన వీధి దీపంగ్రుడ్డిగా ఖాళీ అరుగులకేసి కన్ను నిలిపింది!!

★

ఎనీమియాక్యూర్
ఇది పాండువ్యాధినివారణలో రక్తవృద్ధి నిచ్చుటలో అద్వితీయమైనది.
ధన్వంతరి ఔషధాలయము, కాకినాడ

వారసులు ఎవరు?

(15వ పేజీ తరువాయి)

ఆమె వెనకనే మోజస్సు కూడా వచ్చాడు కమలను చూసీ చూడ్డంతోనే "అమ్మాయీ!" అంటూ లేచివచ్చి కౌగిలించుకున్నది మహాలక్ష్మమ్మగారు

"నాన్నకు జబ్బేమిటమ్మా?" అంటూ వచ్చి మహాదేవయ్యగారి మంచంమీద కూచున్నది కమల

బయట చూస్తువాళ్ల సంఖ్య హెచ్చింది అందరూ గందరగోళంగా చెప్పుకోసాగారు

"ఛీ - అవతలికి పో!" అంటూ వాళ్లు తెలియని కోపంలో గర్జించాడు వెంకయ్య మహాదేవయ్యగారి బొటనవ్రేలికి కొటుక పట్టిస్తున్నాడు ప్రక్కనే విల్లుకోయితాలు రెండూ పట్టుకు నుంచున్నాడు దామోదరం

వెంకయ్యమాట అందరికీ వినబడింది కాని, కమలకు మోజస్సుకు వినబడినట్టు లేదు అతడు కూడా వచ్చి కమలదగ్గిరే కూర్చున్నాడు

మహాదేవయ్యగారి మొహంలోకి చూస్తూ "నాన్నా" అని పిల్చింది కమల ఆయన పలకలేదు మళ్లా బిగ్గరగా అరిచింది, రెండుచేతులతో తలపట్టుకు కదిలిస్తూ మహాదేవయ్యగారు మాటాడలేదు, చలనం లేని ఆయన కళ్లు ఏదో సందేశాన్నిచ్చిన ట్టున్నయ్

ఏడుపుగొంతుతో ఏదో చెప్పబోతున్నది మహాలక్ష్మమ్మగారు నాన్న మొహంలోంచి తల పైకెత్తి చూసింది కమల వెంకయ్య, దామోదరం వ్రేలిముద్రలు వేయించే ప్రయత్నంలో మునిగి వున్నారు సాభిప్రాయంగా మోజస్సు వంక చూసి ఏదో సౌంజ్ఞ చేసినట్టున్నది కమల

దామోదరం చేతులోవున్న విల్లకోయితాలు లాక్కుని పరపరా చింపివేశాడు మోజస్సు

ఇదంతా చూస్తూవున్న జనం "వారసులు ఎవరు?" అని విచిత్రంగా ప్రశ్నించుకుంటున్నారు ★

(అయిపోయింది)

బంధు ఆగమనం

(20-వ పేజీ తరువాయి)

పోతాడు వాకిట్లోనే నిలబడి శేషావతారాన్ని 'ఏంటి గొడవ!' అనిఅడిగాడు]

శేషా వినండయ్యా, వినండి! ఈయన గారు 'ఏంటి గొడవ' అని అడుగుతున్నారు! చావటానిక్కూడా సమయం దొరకని ఈ రోజుల్లో రాత్రి కొంచెం పేనువాల్చి కష్టాల్ని మరచిపోవాలని అనుకుంటున్న సమయంలో ఎవరో ఒకరు వచ్చి నిద్రాభంగం చేయటం పరిపాటయి పోయింది అలాగే ఇవ్వాళ్ల హరిగారి బంధువు వచ్చి పన్నెండు గంటలవేళ రిక్షావాడితో పోట్లాడుతూ మమ్మల్ని లేపేడు ఇలా మన నిద్రల్ని ఇకముందు పాడుచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంటుంది!

రంగయ్య ఏమండీ,మీరు ఒక ఉత్తరం ముక్క వ్రాసి రాకూడదూ?

సీతా వ్రాశానండీ! అందలేదు కాబోలు!

అదికే ఏమి వ్రాశారో! ఈ రోజుల్లో ఉత్తరాలు సరిగా చేరుతున్నాయటండీ టెలిగ్రాంలు ఇవ్వలి!

సుబ్రమణ్యం టెలిగ్రాములు మాత్రం సరిగా అందుతున్నాయటండీ! ఏంటో ఏదీ కూడా మామూలురీతిగా నడవటం లేదు ! అంతా స్తబ్ధుగా వున్నది

హరి శేషావతారం! ఏంటి గొడవ? వచ్చిం దెవరు?

శేషా ఏమండోయ్, వినండి, వినండి! హరిగారు వచ్చిం దెవరని అడుగుతున్నారు! గుంటూరునుంచి వచ్చినవా రెరి?

సీతా [ముందుకొచ్చి] ఏమిటండీ? [నిర్ఘాంతపోతాడు]

హరి [కొన్ని క్షణాలు తేరిపారజూచి] 'ఎవరు శేషావతారం ఈ మనిషి?' అని నెమ్మదిగా అడుగుతాడు]

సీతా అయ్యా క్షమించండి! ఇది ఏ వీధండీ? బెజవాడవారి వీధిలోని వీరమాచనేని హరిపురుషోత్తంగారు కావాలి, నాకు!

శేషా అయ్యా అంతా వినండి! వీరికి వీరమాచనేని హరిపురుషోత్తంగారు కావాలట! అయితే ఈయన పేరేంటో, ఈవీధి పేరేంటో చెప్పండి!

వాసు! బాబూ దయచేయండి - ఇది చెన్నుపూసవారి సందు ఈయనపేరు కుదరవల్లి హరిపురుషోత్తంగారు! ఆ ప్రక్క వీధిలో ఇదేమాదిరి వాకబు చేయండి!

సీతా అయ్యో నా ఖర్మం నేనింత సేపూ ఇదే ననుకుంటున్నాను! ఒరేయ్! శీనూ నడువు!

6

[సీతారామయ్య, శీనూ అడుగులో అడుగేసుకుంటూ అడవికి వెళ్లే రాములవారిలాగా వెళ్తున్నారు ప్రక్క వీధిలో ఎక్కడో తెలుసుకోవాలని అనుకుని కూడా తెలుసుకోకుండా వెళ్తున్నారు]

శేషావతారం సోదర, సోదరీమణులారా! ఇక మీరు మీమీ ఇళ్లకు వెళ్లి హాయిగా నిద్రించండి

[ఒక్కొక్కరే వెళ్లిపోతున్నారు ఆడవాళ్ల గుసగుసలు ఎక్కువగా వున్నాయి హరి దర్వాజ తలుపు వేసుకున్నాడు అంతా వెళ్లిపోయారు]

రంగయ్యగారి భార్య ఈ బంధువులనే వాళ్లకు బుద్ధి లేదు! అర్ధరాత్రి వచ్చి చుట్టుపక్కలవాళ్లనుకూడా నిద్రపోనీయరు! ఒక్కొక్క ఇంట్లో నాలుగేసి కాపురాలుంటున్నాయి! ప్రతిరోజూ ఏదో ఒక ఇంటికి ఏదో ఒక పోర్షనులో వాళ్లకు బంధువులు రావలసిందే తను నిలోచ్చటానికి చోటు లేదు తిండీ - అంటే లేదు తిండి! ఏమి జీవితాలు - వెధవ జీవితాలు

రంగయ్య ఇక చాల్లే కొంచెం నిద్రపోనీయ్!

[అంతా చల్లబడింది ప్రక్కవీధిలో వుండి వుండి ఒక కుక్కమాత్రం మొరుగుతోంది రంగయ్యగారింటి గడియారం 2 గంటలు కొట్టింది] ★

★ పరిశీలి [illegible] ★

"అమృత ఫార్మసీ" మందులు

వేలాదిరోగులు వాడుటకుగల ముఖ్యకారణాలు

* స్వంత లేబొరేటరీలో శాస్త్రీయముగా మందులుతయారై సత్వర గుణమిచ్చుట
* మందులన్నియు కేవలము వనమూలికల సారాంశమే అగుటవలన తినుటకు హితవుగా రుచికరముగానుండుట
* పేదసాదలకు అందుబాటులో నుండునటుగున స్వల్పధరలకే మందులందజేయుట.

అమృత ఫార్మసీ,

హెడ్డాఫీసు: చర్మరోగ చికిత్సాలయము బ్రాంచి:

మారుటేరు ★ రాజమండ్రి

పశ్చిమ గోదావరి జిల్లా గోదావరిస్టేషనుకు ఎదురుగా

మొదటి భారతీయ టెక్నికలర్ చిత్రం— "ఝాన్సీరాణి"

మినర్వా మూవీటోన్‌వారు తీయనున్న చారిత్రక చిత్రం "ఝాన్సీకీ రాణీ" టెక్నికలర్‌లో తయారు కానున్నది మనదేశంలో ఇప్పటివరకు టెక్నికలర్ చిత్రం తయారై ఉండలేదు ఈ చిత్రం పూర్తిఅయే సరికి సోరాబ్ మోడీకి 50 లక్షల రూపాయలు వ్యయంకావచ్చు

టెక్నికలర్ చిత్రం తీయటంలో ఉన్న చిక్కు అచ్చగా డబ్బుతో కూడుకున్నది మాత్రమే కాదు ప్రస్తుతం మన దేశంలో ఉన్న స్టూడియోలలో గల సౌకర్యాలు టెక్నికలర్ చిత్రం తయారు చేయటానికి పనికిరావు మినర్వ మూవీటోన్‌లో చాలా మార్పులు జరుగుతున్నాయి మరొక చిక్కు, టెక్నీషియనులు లేకపోవటం మోడీ ఇంగ్లండు అమెరికాలనుంచి టెక్నీషియనులను రప్పిస్తున్నాడు వీరిలో ముగ్గురు ఎకాడమీ ఎవార్డులు (ఆస్కార్లు) సంపాదించుకున్న వారు

హాలీవుడ్‌లో ఘనతకెక్కిన ప్రొడ్యూసరయిన ఫాగస్ జడ్ ఈ చిత్రానికి సోరాబ్ మోడీతోబాటు నిర్మాతగా ఉంటున్నాడు "గాన్‌విత్ ది ఎండ్" చిత్రానికి ఫోటోగ్రాఫరుగా ఉండి "ఆస్కార్" సంపాదించిన ఎర్నెస్ట్ హాలర్ "ఝాన్సీరాణి'కి కామెరామాన్ కళాదర్శకుడుగా హాలీవుడ్‌లో "ఆస్కార్" సంపాదించిన జార్జ్ జెంకిన్స ఈచిత్రానికి కళాదర్శకుడు "బెస్ట్ యియర్స్ ఆఫ్ అవర్ లైవ్స్," "ఎంచాంట్మెంట్," "కిడ్ ఫ్రమ్ బ్రూక్లిన్,' "సీక్రెట్ లైఫ్ ఆఫ్ వాల్టర్ మిటీ" మొదలైన చిత్రాలకు జెంకిన్స కళాదర్శకత్వం చేసి ఉన్నాడు "రెడ్ షూజ్" అన్న చిత్రానికి మేకప్ చేసి "ఆస్కార్" సంపాదించుకున్న జేమ్స్ వెనింగ్ "ఝాన్సీరాణీ" చిత్రానికి మేకప్ చేస్తున్నాడు

మనదేశంలో టెక్నికలర్ చిత్రాలను ప్రారంభించే ఉద్దేశంతో సోరాబ్ మోడీ ఇదివరకే తన కామెరామెన్ సర్వోద్దార్, మల్‌హోత్రాలను ఇంగ్లండు పంపాడు వారు అక్కడ టెక్నికలర్ లాబొరేటరీలలో పని నేర్చుకొంటున్నారు వారు శిక్షణ పూర్తిచేసి తిరిగి వచ్చి ఈ విదేశీ టెక్నీషియనులతో కలిసి పనిచేస్తారు

"ఝాన్సీకీ రాణీ" ఇంగ్లీషులో కూడా తయారవుతుంది "మహాత్మాగాంధీ" చిత్రం నిమిత్తం ప్రస్తుతం ఇండియాలో విషయసేకరణ చేస్తున్న గిజాకర్క్ జెగ్ ("ఎమిల్ జోలా" స్క్రిప్టు రచయిత) ఈ చిత్రానికి స్క్రిప్టు రాస్తాడు

మినర్వావారి "ఝాన్సీకీరాణీ" చిత్రంతో భారత సినిమా చరిత్రలో నవశకం ప్రారంభిస్తుందనటానికి సందేహంలేదు ★



కోపంవస్తే ఒళ్లు తెలీదు భీముడికి చిచింద్రీఉండేలు దెబ్బ ఎరగని పిల్లకాకి మధ్య నలిగిపోతున్నాడు అహింసావాది అయిన రాజా
విజయావారి "పెళ్లి చేసిచూడు"లో వెంకయ్య, జోగారావు, కుందూ

చిత్రసమీక్ష:

వినోదా వారి
"స్త్రీసాహసం"

[తెలుగు జానపద చిత్రం]

రచన, పర్యవేక్షణ సముద్రాల
సంగీతం, సి ఆర్ సుబ్బరామన్
కళ వాలి, గోడ్‌గాంకర్
నృత్యం వేదాంతం రాఘవయ్య
ఫొటోగ్రఫీ బి ఎస్ రంగా
డైరక్షన్ వేదాంతం రాఘవయ్య
స్టూడియోలు నెప్ట్యూన్, వాహినీ, స్టార్ కంబైన్స్, రేవతి
నటీనటులు అంజలీదేవి, సూర్యప్రభ, రేలంగి, నాగేశ్వరరావు, సి యస్. అర్, గిరిజ, శివరావు, రంగస్వామి వగైరా

వినోదావారి "స్త్రీసాహసం" ఆగస్టు 7 న మద్రాసు "న్యూగ్లోబ్"లో ప్రివ్యూ అయింది ఇటీవల విడుదల అయిన చిత్రాలు ప్రివ్యూలు లేకుండా విడుదల కావటం పరిపాటగా ఉన్నది, ఒక వేళ ఇచ్చినా చిత్రం విడుదల అయిన కొద్ది రోజులకుగాని పత్రికలవారి కంట పడనివ్వటంలేదు ఈ ఆచారానికి విరుద్ధంగా వినోదావారు తమ తొలిచిత్రాన్ని విడుదలకు రెండురోజులు ముందే ప్రివ్యూ ఇచ్చి తమ ఆత్మవిశ్వాసం ప్రకటించుకున్నారు "స్త్రీసాహసం" చిత్రంకూడా నిర్మాతల ఆత్మవిశ్వాసాన్ని బలపరుస్తున్నది

ఈచిత్రం మంచి జానపదచిత్రాల జాబితాలో చేరుతుంది ఇందులో బలమైన కథా, వ్యూహమూ, బిగువైన సన్నివేశాలూ, సరిఅయిన పాత్రపోషణా మొదలైనవి చక్కగా అమరిఉన్నాయి అయితే "మాయలమారి" లాగే, దీనికికూడా ఒక్క చిన్న కళంకం ఉండి, ఇది కేవల మానవగాథ కాకుండా చేస్తోంది అదేమిటంటే పక్షిరాజు రాచపుండు నయంచేయటానికై మనోహరి సంపాదించే మహత్తు ఈ సన్నివేశం లేకుండా ఉన్నట్టయితే "స్త్రీసాహసం" పూర్తిగా, నూటికి నూరుపాళ్లు మానవగాథ అనిపించుకునేది అయినప్పటికీ పక్షులు మాట్లాడు కోవటమూ, ఆ భాషను మానవులు అర్థం చేసుకోవటమూ, పక్షులు పలికిన పలుకుల ఆధారంతో వ్యాధి నివారణకు పనికివచ్చే మూలికలు వగైరాలు సంపాదించటమూ మన జానపద గాథలలో పరిపాటి అయినదే అందుచేత ప్రేక్షకులకిది అసంతృప్తికరంగా ఉండబోదు

అదీకాక ఈ సన్నివేశానికి సంబంధించిన గుడి లోపలిదృశ్యం ఎంతో నైపుణ్యంతో చిత్రించబడింది మనోహరి గుడి ప్రవేశించిన మరుక్షణంనుంచీ ఆమె కత్తితో ఉట్టి తెగగొట్టేవరకూ ప్రేక్షకులు సరిగా ఊపిరి తీయలేరంటే అతిశయోక్తి కాదు ఎట్టి సంభాషణలూ లేకుండా అచ్చగా కామెరా చిత్రించి, నేపథ్య సంగీతం ప్రాణంపోసిన ఈదృశ్యం చాలా జయప్రదంగా "టేక్" చేయబడింది

చిత్రం కొసను మనోహరికి భర్త అగ్నిదహన శిక్ష విధించినతరువాత దృశ్యాలు కూడా హృదయాన్ని బాగా పట్టుకుంటాయి

నిర్మాణదృష్ట్యా ఈ చిత్రంలో ఏ లోపమూ జరగలేదు ఉత్తమ తరగతి చిత్రం అనిపించుకోవటానికి తగిన హంగులన్నీ నిర్మాతలు శక్తివంచన లేకుండా అమర్చారు సెటింగులూ, దుస్తులూ వగైరాలు దీనికి సాక్ష్యం ఇస్తున్నాయి

"స్త్రీసాహసం" కథ ముఖ్యవిషయాలలో "మంగమ్మశపథం" లాటిదే అయినప్పటికీ ఇందులో కొత్తదనం లేకపోలేదు కథ ఆరంభంలోనే రాజుకొడుకు స్వయంవరానికి రాజకుమార్తెలకు ఆహ్వానాలు వెళతాయి! ఆ స్వయంవరంలో రాజకుమారుడు ప్రకటించిన నియమాలనుబట్టి మిగిలిన కథయావత్తూ జరుగుతుంది మనోహరి ఆ నియమాలను పాటించటం పట్టుదలకోసం కాక రాజకుమారుడిపై ప్రేమకొద్దీ కావటం కొత్తఅంశం

జానపదచిత్రాలలో పాత్రపోషణ సాధారణంగా దెబ్బతింటుంది ఇందులో అటువంటి లోపం జరగలేదు కథానాయకుడు మొదటినుంచి చివరదాకా ఒకే ధోరణిలో ఉంటాడు అట్లాగే మిగిలిన పాత్రలూ తమతమ స్వభావాలను కథ అంతటా ఒకే ధోరణిలో ప్రదర్శిస్తాయి ముఖ్యంగా కథానాయిక స్వయంవరం సమయంలో చూపిన ప్రవర్తన చాలా సహజంగా ఉన్నది రాజకుమారుణ్ణి పెళ్లాడే కన్య అత్తింటి సొత్తుగాని పుట్టింటి సొత్తుగాని వ్యయపరచకుండా మాణిక్య భవనం కట్టాలంటే కొందరు కన్యలు లేచి నిలబడతారు గాని మనోహరి చలించదు శీలభంగం కాకుండా తనకు తెలియకుండా బిడ్డను కనాలన్నా ఒప్పుకుంటుంది కాని రాజకుమారుడు ప్రేమించే కన్యను తీసుకువచ్చి అతనికి వప్పగించా లన్నప్పుడు చలిస్తుంది ఈ నియమానికి ఒప్పుకోటంతోనే ఆమె సాహసం ఆరంభమవుతుంది

అయితే కథను ప్రదర్శించటంలో కొన్ని లోపాలు జరిగాయి మగవాడి స్వయంవరం విడ్డూరమైన విషయం ఆ "విడ్డూరం" ప్రేక్షకులకు తెలిసి వచ్చేలాగు చెయ్యటానికి ఒక్క వాక్యం సంభాషణ మాత్రమే ఉపయోగించబడింది స్వయంవరంలో పాల్గొన వచ్చిన కన్యల "రియాక్షన్" కోసం కొద్ది అడుగులు వినియోగపరచినట్లయితే ఆ సన్నివేశం రక్తికట్టేది

మనోహరి రాజకుమారుడి చిత్రపటం చూసినంత మాత్రాన మోహించి వచ్చిందన్న విషయం ప్రేక్షకులకు తెలుస్తున్నప్పటికీ హృదయానికి నాటుకోవటం లేదు. అందంచూసి వలచినదైనప్పటికీ, స్వభావం చూసినతరవాత అయినా జంకలేదంటే ఆ వలపు చాలా గాటమైనదై ఉండాలి అందుచేత ఆ వలపును మరింత బాగా ముందే వ్యక్తం చేసి ఉండవలిసింది.

కథానాయకుడి పాత్రలోకూడా కొద్ది పాటి దొసుగున్నది అతను ఏర్పరచిన నియమాలలో ఒకటి, తన భార్య తనకు తెలియకుండా, శీలభంగం కాకుండా సంతాన

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మశీ, రాజమండ్రి.

వర్మాఫిలిమ్స్‌వారి "బాదల్"

[హిందీ జానపదచిత్రం]



"బాదల్" చిత్రంలో "మైనా"పాత్ర ధరించిన పూర్ణిమ

వర్మాఫిలిమ్స్‌వారు తయారుచేసిన "బాదల్" అనే హిందీ జానపద చిత్రం ఈవారంనుంచీ మద్రాసు అశోక్, రాజకుమారి టాకీస్‌లలో ప్రదర్శించబడుతున్నది. సంఘంలోని పేదలనూ, అనాథలనూ ఉద్ధరించటానికై ధనికులకూ, వారి చట్టాలనూ ఉల్లంఘించే ధీరుడు ఈ చిత్రానికి కథానాయకుడు. అతడి పేరనే చిత్రానికి "బాదల్" (మేఘం) అన్న పేరు పెట్టారు. కథలో వీరశృంగార రసాలు ప్రాధాన్యత వహించాయి. అందుచేత చిత్రం మొదటినుండి చివరదాకా ఆకర్షణీయంగా ఉన్నది. దీనికి చక్కని ఫోటోగ్రఫీ కూడా తోడ్పడింది. బయలు దృశ్యాలన్నిటిలోనూ మనోహరమైన మబ్బులు చూపించి చిత్రం పేరు నిలబెట్టారు.

"బర్సాత్" చిత్రానికి సంగీతం అమర్చిన శంకర్, జైకిషన్‌లు దీనికి కూడా సంగీతం అమర్చారు. పాటలు బాగున్నాయి. చిత్రానికి దర్శకుడు అమియా చక్రవర్తి.

ఇందులో నాయికా నాయక పాత్రలు ధరించిన మధుబాలా, ప్రేమనాథులూ, రెండవ నాయికపాత్ర ధరించిన పూర్ణిమా కూడా తమ పాత్రలను చక్కగా నిర్వహించారు. "బాదల్" జనరంజకమైన చిత్రం.

వతి కావాలన్నది అయినప్పటికీ ఆమె సంతానవతి అయిందన్నప్పుడూ తాను ఏర్పరచిన నియమాన్ని ఆమె ఎప్పుడు పాలించి ఉంటుందా అని అయినా ఆలోచించదు. తాను అటువంటి నియమం పెట్టకుండానే ఆమె పుత్రవతి అయితే ఎట్లా ప్రవర్తించి ఉండునో అక్షరాలా అట్లాగే ప్రవర్తిస్తాడు.

సాహూ, వేరూ పాత్రలు వ్యర్థ పాత్రలుగా ఉన్నాయి. అమ్మన్న పాత్రా అతని భార్య పాత్రా ప్రయోజనాన్ని మించిన ప్రాముఖ్యం పొందాయి.

ఇటువంటి కొద్దిపాటి లోపాలు తప్పితే కథా పాత్రపోషణా చాలా రక్తిగా ఉన్నవి. సంభాషణలలో "ప్రాస" మోతాదు చాలా హెచ్చుగా ఉన్నది. సుందరి "సంభాషణలూ" ఒకేచేత్తో రాసినటు మాటిమాటికీ జ్ఞాపకం చేస్తుంది చిత్రం. ఇది అనవసరం. పాత్రల సంభాషణ పాత్రల స్వభావాలను అనుసరించి పోయినట్టయితే ఇది జరగదు. చిత్రం చూసేసమయంలో తెరచాటు వారు జ్ఞాపకంవస్తూ ఉండటం రక్తికి అంతరాయం కలిగిస్తుంది.

కథలోనూ పాత్రలలోనూ కనిపించని విజాతీయ లక్షణాలు ఆహార్యంలోనూ, వంటవాదికోలలోనూ కనిపిస్తున్నాయి. ఇటువంటి లక్షణాలు చిత్రం రక్తికట్టటానికి తోడ్పడేవి కావు. మన చిత్రనిర్మాతలు వాటిని నిరాక్షేపణగా విసర్జించవచ్చు.

చిత్రంలో సంగీతం, నేపథ్యసంగీతం కూడా బాగానే ఉన్నాయి. కాని ప్రేక్షకులను నిజంగా ఉర్రూతలూగించేది జోలపాట ఒకటే. ఇందులో సాహిత్యమూ, సంగీతమూ కూడా చాలా ఉదాత్తంగా ఉన్నాయి. ఇది కర్నాటక సంప్రదాయంతో తయారుచేసిన రాగమాలిక. ఈపాట వింటుంటే మన నిర్మాతలు హిందీ బాణీలపై పడేమోజు అనవసరమేమో అనిపిస్తున్నది. ఈచిత్రంలో పి. లీలగానం అంతటిలోకీ ఈపాట ప్రత్యేకించి బాగుంది.

పాటల సాహిత్యం మొత్తంమీద నిండుగా ఉన్నదనే చెప్పవచ్చు. అయితే అన్నిటికీ ఆకర్షవంతమైన సంగీతం అమరినట్లు లేదు. కొన్ని పాటల సాహిత్యాన్ని సంగీతం చంపేసింది కూడాను.

చిత్రంలో ఫోటోగ్రఫీ చాలావరకు తృప్తికరంగానే ఉన్నది. కొన్ని చోట్ల కామెరామాన్ పరమార్థం ఆలోచించకుండానే బాటమ్ ఆంగిల్స్, టాప్ ఆంగిల్స్ ఎన్నుకున్నట్టు కనిపిస్తుంది. కథానాయకుడు కోమలి వద్దకు పోతున్నాననే భ్రమతో మనోహరివద్దకు వెళ్లిన దృశ్యంలో లైటింగు

(1-వ పేజీ చూడండి)



వినోదావారి 'స్త్రీసాహసం'లో నాయికాపాత్ర ధరించిన అంజలీదేవి

చిత్రసమీక్ష

(39 వ పేజీ తరువాయి)

ఇంకొ తక్కువ "క్లీ" లో ఉండవలసింది గుడిలోపలి దృశ్యాలుగూడా ఇంకా "లోక్లీ" లో ఉన్నట్లయితే అవి మరింత భయానకంగా ఉండేవి

నటులలో ముఖ్యపాత్రధారులందరూ బాగానే నటించి నప్పటికీ స్వయంగా తన పాత్రను వ్యక్తం చేసుకుంటూ నటించినది లింగి ఒక్కతేనని చెప్పాలి మిగిలిన వారిలో అంజలీదేవి, సూర్యప్రభా, సి ఎస్ ఆర్ తమకున్న అవకాశంలో తమ పాత్రలను బాగానే పోషించారు నాగేశ్వరరావు చాలాచోట్ల తన పాత్రను తూచినట్టు నిర్వహించాడుగాని కొద్ది ఘట్టాలలో "బరవు" ఎత్తలేకపోయి నాడు అతనిలో ఇంకా ఏమాత్రమో "అర్భకత్వం" మిగిలిఉంది దాన్ని ఈ పాత్ర అక్కడక్కగా పట్టిఇస్తున్నది గిరిజకూడా తన బలానికి మించిన పాత్రను మీద వేసుకున్నది అయితే ఆమెకు సహజంగా నటించే శక్తి లేకపోలేదు అందుచేత కాలక్రమాన ఆమె నటన పుష్టి చెంది తీరుతుంది ఈలోపుగా ఆమెమీద భారం హెచ్చుగా వేయటం మంచిదికాదు శివరావు నటన మామూలుకు భిన్నంలేకుండా ఉన్నది

మొత్తంమీద "స్త్రీసాహసం" విశేషంగా ప్రజాదరణ పొందదగిన చిత్రం ఇక ముందు వినోదావారు ఇంకా మంచి చిత్రాలు తీస్తారనే ఆశను ఈ చిత్రం కలకత్తిస్తున్నది ★

ఆగష్టు పదిహేను

(3-వ పేజీ (. .))

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి స్కీములకు ఖర్చవుతుంది ఆహారకొరతను మనదేశం ఏనాటికైనా తీర్చుకోవాలంటే దీర్ఘకాలికమైన ఏర్పాట్లు చేసుకోక తప్పదు కనుక ప్రణాళికలో ఈ ఏర్పాట్లకు ప్రాముఖ్యం ఇవ్వబడటం హర్షింపదగ్గ విషయం ప్రణాళికలోని అంశాలన్నీ జయప్రదంగా నెరవేరడానికి ప్రజలు చాలా త్యాగాలు చేయవలసి వుంటుంది ఎందువల్లనంటే ప్రణాళిక వ్యయధనంలో చాలాభాగం పన్నుల రూపంలో సేకరింపకతప్పదు అయితే ప్రణాళికవిజయంవల్ల మనం పొందగలలాభాలదృష్ట్యా ఈ తాత్కాలిక ఇబ్బందులు అనుభవించడానికి ప్రజలు సిద్ధపడగలరు

Govt Regd 979 **పజిల్ నెం 109**

మూడు తప్పులువున్నా బహుమతులు పొందవచ్చును

గెల్వండి 1,500

ముగింపు తేది 30 8-51


ఎంట్రీ ఒకటికి 0-8-0

1st Prize Rs 800 (all correct)
2nd Prize Rs 500 (one error)
3rd Prize Rs 200 (two errors)
4th Prize Merit Bonus (three errors)

రూపాయికి 8 ఎంట్రీలు చొప్పున ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును

—అడ్డము—

1 మీరు పజిల్సులో పాల్గొనుట దీనికొరకు
2 సంగీతవిద్వాంసులు ఈదేవిని పూజించెదరు
5 మన్మధుడు
6 స్త్రీ
7 బృహస్పతి కొడుకు
9 పిల్లల మాసపత్రిక
10 దరిద్రురాలు
11 ముద్ద (య తధము)
12 కావలివాడు
13 సంసార సుఖములను విడిచిపెట్టిన—
16 శ్రీకృష్ణుడు
18 నిర్మించువాడు
19 కధకుడు(కలగలుపు)



—నిలువు—

1 విరోధి(లే)శతువు
2 సైన్యమునకుఅధిపతి
4 రసము నెరిగినవాడు
7 ఏనుగు
8 ఒకప్పుడు మనము ఈ రాజ్యము అవుతుంది అని కలలు కంటిమి
9 ఒక చలన చిత్రము పేరు
10 సైకప్పులేని ఇంటి మిద్దె
12 పరిపాలించువాడు
14 గిన్ని (యధాతధము)
15 దాసురాలు
17 కర్ణుని పెంపుడు తల్లి

నిబంధనలు

ఎన్ని ఎంట్రీలు అయినను తెల్లకాగితముమీద వ్రాసి పంపవచ్చును అచ్చుఫారములు కావలసినచో 0 2-0 స్టాంపు పంపించినయెడల 12 ఫారములు పంపబడును ముగింపు తేదీనాటికి మా ఆఫీసుకు చేరవలయును ఆ తరువాత వచ్చు ఎంట్రీలు అంగీకరించబడవు రూపనులతోబాటు క్రాస్ చేయని ఇండియన్ పోష్టల్ ఆర్డరుకాని, బ్యాంకు చెక్కుగాని పంపవలయును అట్లు పంపని ఎంట్రీలు నమోదుచేయబడవు సీలు అన్నరు 12 9-51 ఆంధ్రపత్రిక (వారపత్రిక)లో ప్రకురణ చేయబడును

ఎంట్రీలు ఈ దిగువ అడ్రసుకు పంపవలయును:

HOME OF COMPETITIONS (109 A)
KAKINADA (S Ind a)

స్వతంత్ర భారత చతురవార్షిక
శుభసమయాన ఎల్లరకును మా
హృదయపూర్వకాభినందనములు
ఆంధ్రా ఎలెక్ట్రిక్ కంపెనీ,
"ఆంధ్రా హౌస్"
11ఏ, నైనాబజారురోడ్డు, మద్రాసు 1

శ్రీ వాణీ కాలేజి
వైగ్రాంగోడ్, స్థా 1928, రాజమండ్రి
ఆంధ్రా & కాశీ మెట్రిక్, స్కూలు ఫైనల్, ఆజ్మీరు & ఆంధ్రా ఇంటరు, ఆగ్రా & ఆంధ్రా బి ఏ పరీక్షలకు డైరక్టు & పోస్టల్ ట్యూషను యివ్వబడును

సీరియల్ నవల:

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

49

విల్‌ఫర్ట్ నిష్క్రమణ అనంతరం గ్రీక్ సుందరినీ మూరెల్ కుటుంబాన్నీ మాంట్ క్రిస్టో తలపుకు తెచ్చుకున్నాడు వెంటనే అతనిముఖం, ప్రసన్నభావంతో వికసించింది డాంగ్లర్, విల్‌ఫర్ట్‌ల దర్శనంవల్ల కలిగిన ఆవేశమూ ఉద్రేకమూ పలాయనం చిత్తగించాయి అంతరంగం ఆనందపూరమయింది

ఆట్వల్ భవనంలో మాంట్ క్రిస్టో నివాసానికీ హైదీ నివాసానికీ ఎట్టి సంబంధం లేక రెండూ వేర్వేరుగా ఉన్నాయి హైదీ నివాసమంతా తూర్పుదేశాల పద్ధతిని అలంకరించబడింది నిత్యమూ ముగ్గురు ఫ్రెంచిపరిచారికలు ఒక గ్రీక్ పరిచారిక కనుసన్నలలో మెలగుతూ ఉంటారు ఆ సదనంలో అందరూ హైదీని మహారాణిగా మన్నిస్తారు

గ్రీక్ సుందరి ఆ గదులలోనే గడుపుతుంది కాని ఎప్పుడూ ఎక్కడికీ వినోదంకోసమైనా వెళ్ళదు నీలిసాటిన్ కుచ్చులు కప్పిన మెత్తని సోఫాలలో ఒకదానిపైన ఆమె కూర్చుని ఒక చేతిలో తల ఆన్చి యోచిస్తోంది తెల్లని పట్టు పయిజామాలు నీలి చారల లాల్చీ దంతపు రంగుతో పోలిన ఆమె శరీరచ్ఛాయ నిరుపమానం చేస్తున్నాయి ఆమె గుచ్చుకున్న వండిపువ్వులు వజ్రాల బొత్తాములు, గులాబిరంగు పువ్వులు ఆ పరిసరాలు, పాదుషాల అంతఃపురాలను మహారాణులను జ్ఞప్తికి తెస్తున్నాయి తడి ఆరనట్టుండి లోతునీ పల్లి స్ఫురింపజేసే నల్లని విశాలనేత్రాలు, శిల్పిచేత మలచబడినట్లున్న ముక్కు, పగడాలవంటి పెదవులు ముత్యాలవంటి పలువరుస గ్రీక్ సుందరీమణుల సౌందర్య విశిష్టతను నిరూపిస్తున్నాయి అన్నిటికీ తోడు తరుణవయస్సు ఆమెకొక విద్యుల్లతగా రూపొందచేస్తోంది

మాంట్ క్రిస్టో వచ్చి హైదీనివాసం ముందు ఆగి సాంప్రదాయంగా తెరవాకిట పరికించాడు ఆమెను దర్శించవచ్చునో లేదో అడిగి రావలసిందని గ్రీక్ పరిచారికను పంపాడు సమాధానంగా తెర తొలగింది హైదీ విలాసంగా నడిచివచ్చి చెయ్యి చేతతీసుకుని మాంట్ క్రిస్టోని లోనికి తీసుకువెళ్లింది "దర్శనమిచ్చే ముందు మీరు నా అనుమతెందుకు? నేను మీ బానిసను కానా?" అని మృదువుగా ప్రశ్నించింది

"ఇదుగో విను హైదీ నీకు తెలుసును మనమిప్పుడు ఫ్రాన్స్ దేశంలో ఉన్నాం ఇక్కడ ఎవరూ ఎవరికీ బానిసలు కారు నీకు స్వాతంత్ర్యం స్వేచ్ఛ ఉన్నాయి"

'స్వేచ్ఛ?' అంది హైదీ "స్వేచ్ఛ ఎందుకు? దానివల్ల ప్రయోజనం?"

"నన్ను విడిచి వెళ్లిపోయే హక్కు నీకుంది"

"మిమ్మల్ని విడిచి వెళ్లిపోవడమా? నే నెందుకు వెళ్లిపోవాలి?"

"అది నే నెలా చెప్పగలను? ఇప్పుడు మన మింక పారిస్ సమాజంలో కలవబోతున్నాం కొత్త మిత్రుల్ని చూస్తాం కొత్త కొత్తవారు మన దర్శనానికి వస్తారు"

"మిమ్మల్ని తప్ప నే నింకెవరినీ చూడదలుచుకోలేదు"

"అలా కాదు నా మాట విను హైదీ ఇటువంటి నాగరిక నగరంలో నువ్వు ఘోషాలో ఉండకూడదు నీ మనస్సు నెవరైనా ఆకరిస్తే నేను నిరోధించేటంత స్వార్థ[illegible]"

"లేదు లేదు" అంది హైదీ తత్తరపాటుతో అదెన్నటికీ జరగదు మీరుతప్ప నన్నాకర్షించగల వ్యక్తిలేదు ఉండబోడు నా ప్రేమను పంచుకున్నవారీ ప్రపంచంలో ఇద్దరే ఉన్నారు, నా తండ్రి, తరవాత మీరు ఇందులో ఇంకెవరికీ పాలుండదు"

"పిచ్చిదానా! నువ్వింతవరకూ నీ తండ్రితోనూ, నాతో నే తప్ప ఇంకెవరితోనూ మాట్లాడలేదు అందువల్ల నీకిటువంటి భ్రమ కలిగింది"

"కావచ్చు కాని ఈ ప్రపంచంలో ఇంకెవరితోనూ మాట్లాడాలనే కోరికకూడా నాకు లేదు నాకెవరితో ఏమవసరముంది? నా తండ్రి నన్ను తన ఆనందానికి ఇహసౌఖ్యానికీ నిలయమనేవాడు మీరు నన్ను మీ ప్రాణంగా చూసుకుంటున్నారు నాకింకెవరితోనూ నిమిత్తంలేదు"

"హైదీ! నీతండ్రి నీకు బాగా జ్ఞాపకమేనా?"

గ్రీక్ సుందరి చిరునవ్వునవ్వింది తన కన్నులనూ హృదయాన్నీ చేతితో తాకిచూపుతూ "నాతండ్రి ఇక్కడున్నారు ఇక్కడున్నారు" అంది

"అయితే నేనో?" అంటూ మాంట్ క్రిస్టో పకపక నవ్వాడు

హైదీ గంభీరభావంతో "మీరా? నాదృష్టికి సర్వత్ర మీరే కనపడుతున్నారు" అంది

మాంట్ క్రిస్టో నవ్వు నిలిచిపోయింది మెల్లిగా ఆమె చెయ్యి తన చేత తీసుకుని ఎత్తి ముద్దుపెట్టుకోబోయాడు ఆమె తటాలున చెయ్యి లాక్కుని చెంప అందించింది

"హైదీ! ఈక్షణంనించీ నువ్వు సర్వస్వతంత్రం కలదానవని జ్ఞాపకముంచుకో నువ్వు కోరితే ఇక్కడే ఉండవచ్చు లేదా నీ ఇష్టం వచ్చిన దేశానికి వెళ్లిపోవచ్చు నగరంలో నువ్వు కోరిన చోటికి వెళ్లి తిరిగిరావచ్చు సమాజంలో కలసి సంచరించవచ్చు కాని నిన్నొక్కటే ప్రార్థిస్తున్నాను సంకేతమాత్రంగానైనా గత వృత్తాంతాన్ని గురించి ఎన్నడూ ప్రసంగించవద్దు ఖ్యాతి తెచ్చుకొన్న నీతండ్రిని గురించిగాని, భాగ్యహీనురాలైన నీతల్లిని గురించిగాని ఎవరెన్ని అడిగినా పేరైనా తెలపవద్దు"

"నే నెవరితోనూ కలిసి తిరగడం కాని మాట్లాడ్డం కాని నాకి బొత్తిగా ఇష్టంలేదని మొదటే మీకు చెప్పాను"

"ఇంత ఘోషా ఈ పారిస్ నగరంలో సాధ్యపడకపోవచ్చు హైదీ—ఇతర దేశాలలో మాదిరిగానే ఈ దేశంలోకూడా ఇక్కడివారి ఆచార సాంప్రదాయాల్ని తెలుసుకుని అలవరుచుకోడానికి ప్రయత్నించు నువ్వు ఈ దేశంలో ఉండిపోయినా లేక తూర్పు దేశాలకు తిరిగి వెళ్లిపోయినా ఎప్పుడో ఒకప్పుడు ప్రయోజనకలగవచ్చు"

"ఏదేశంలో ఉన్నా మిమ్మల్ని అనుసరించే కదా? అదే[illegible]

అనువాదం సీతారామ్

ఉద్దేశ్యం కూడా కాదా?" అంది హైదీ కొద్దిగా చెమ్మగిలిన కళ్ళెత్తి

"పిచ్చి దానా! మన మిద్దరం విడిచిపోవడం సంభవిస్తే నా దోషంవల్ల కాని, నా కోరికవల్ల కాని అలా జరగదని నీకు తెలియదా?"

"నేను మిమ్మల్ని విడిచి జీవించడం అసాధ్యం మీరు లేని నా జీవితం నిరర్థకం"

"నీకు తెలియదు పదేళ్లలో మనలో ఎటువంటి మార్పులు సంభవించగలవో ఎవరు చెప్పగలరు? పదేళ్లకు నువ్వు ప్రౌఢస్త్రీవి వనితాసౌందర్యం నీలో పరిపూర్ణ వికాసాన్ని ప్రతిబింబింప చేసుకుంటుంది నాకు ముఖం ముడతలుపడిపోతుంది తల పండిపోతుంది"

అరవై ఏళ్లు నిండినప్పుడు "నా తండ్రిని ప్రేమించినంతగా ఏ యువకునీ ప్రేమించలేదు"

"అయితే ఇక్కడి నాగరిక జీవనానికి నువ్వలవాటుండగలవా హైదీ?"

"అంటే మీ సన్నిధిలో నేనా?"

"నన్ను ప్రతిదినం నువ్వు చూడవచ్చు"

"అయితే మీరు దేన్ని గురించి సంకోచిస్తున్నారు?"

"నీకు జీవితంపట్ల విరక్తి కలగవచ్చునని"

"అదెన్నడూ సంభవించదు దుఃఖం, ప్రేమ, కృతజ్ఞతా భావం హృదయంలో నిండినప్పుడు విరక్తి ఎలా కలుగుతుంది?"

"నీ దేశానికి వన్నె తేగల రత్నానివి నువ్వు హైదీ నీ కొక మాటివ్వగలను నీ తండ్రిని ప్రేమించినట్లే నన్నూ ప్రేమించినట్లయితే, నేనూ నీ తండ్రి నిన్ను ప్రేమించినట్లు ప్రేమించగలను"

"కాని మీరు భ్రమపడవద్దని ముందే చెపుతున్నాను నా తండ్రి పట్ల ప్రేమకి మీ పట్ల ప్రేమకీ చాలా వ్యత్యాసముంది నా తండ్రి చనిపోయినా నేను జీవించే ఉన్నాను కాని మీకే కీడువాటిల్లినా, అప్పటితో నా జీవితం ముగిసిపోతుంది"

మాంట్ క్రిస్టో క్షణంసేపు నేలవంక చూస్తూ నిరుత్తరుడై నిలబడిపోయాడు తరవాత మెల్లిగా ఆమె చెయ్యి అందుకుని మృదువుగా చుంబించి ఆమెవంక పరిపూర్ణ తృప్తభావంతో చూశాడు తరవాత మెల్లిగా నడిచివెళ్లిపోయాడు

50

త్వరలోనే బగ్గీ మారెల్ ఇంటిముందు ఆగింది కోక్లే వచ్చి ద్వారం తెరిచాడు అది రెండంతస్తుల మేడ పైన అటక ఉంది ఆ ఆవరణలోనే ఒక పెద్ద కర్మాగారం ఉంది ఇంటిలో సగం అద్దెకివ్వబడింది మేడలో కింది అంతస్తు పూర్తిగా మాక్సిమిలియన్ కోసం ప్రత్యేకించబడింది మాంట్ క్రిస్టో వచ్చిన వేళకి మాక్సిమిలియన్ గుర్రాలసాలవద్ద ఉన్నాడు రావడం చూసి "కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో!" అని ఒక్క కేక పెట్టాడు తన వయస్సు, ఉన్నతోద్యోగం, ఠీవి అన్నీ మరిచి బగ్గీదగ్గిరికి పరుగు తీశాడు

"మీ వాగ్దానాన్ని మీరు మరిచిపోనందుకు వెయ్యివిధాల మీకు కృతజ్ఞుణ్ని" అన్నాడు ఆనందంతో ఆ యువకుడు చలించిపోయాడు "రండి రండి మా యిల్లంతా చూపిస్తాను" అంటూ మాంట్ క్రిస్టోని ఇంటిలోకి నడిపించుకువెళ్లాడు అడుగుల చప్పుడు విని తోటలో గులాబిమొక్కల ఎండుకొమ్మలు కత్తిరిస్తున్న ఇరవై పాతికేళ్ల యువతి ఒకామె తలెత్తి చూసింది ఒకసారి తన దుస్తుల వంక చూసుకుని కొద్దిగా బిడియపడుతూ అపరిచితవ్యక్తిని చూసింది "ఫరవాలేదు జూలీ" అన్నాడు మాక్సిమిలియన్ "ఈయనే కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో పారిస్ వచ్చి రెండు మూడు రోజులే అయినా ఇక్కడి సంగతులన్నీ ఈయనకి తెలుసును తెలియని వేవైనా ఉంటే నువ్వు చెప్పుదువుగాని లే రా దుస్తులు మార్చుకుని త్వరగా రా"

"మీరు వస్తారని నాతో చెప్పనైనా లేదు మా అన్న అన్యాయం చూడండి" అంది జూలీ తరవాత తోటవైపు తిరిగి "పెనిలన్, పెనిలన్!" అని పిలిచింది

అప్పుడే నోట్లో వేసుకున్న పొగాకుఉండ కనపడకుండా చెయ్యాలని ప్రయత్నిస్తూ ఒక వృద్ధుడు వచ్చాడు మాంట్ క్రిస్టో ఆ వృద్ధ నావికుని సులువుగా గుర్తించాడు వృద్ధుడు యువతివంక తిరిగి "నన్ను పిలిచారా జూలీ?" అన్నాడు

"పెనిలన్! ఈయన వచ్చారని ఇమాన్యూయల్ కి చెప్పు ఈయన్ని సావడిలోకి మాక్సిమిలియన్ తీసుకువడతాడు" అని మాంట్ క్రిస్టోవంక తిరిగి "ఇప్పుడే క్షణంలో వస్తానండి' అంటూ ఇంటిలోకి పరుగుతీసింది

"అటు చూడండి" అన్నాడు మాక్సిమిలియన్ "అతను మా చెల్లెలి భర్త ఇమాన్యూయల్ దుస్తులు మార్చుకుంటున్నాడు మా ఇంట్లో అందరికీ మిమ్మల్ని గురించి తెలుసును"

మాంట్ క్రిస్టో తనలో తాననుకుంటున్నట్లు "మీ సంసారంలో సుఖం ఆనందం వెల్లివిరుస్తున్నాయని తెలుస్తూనే వుంది సుమా!" అన్నాడు

"అవునండి" అన్నాడు మాక్సిమిలియన్ "ఇప్పుడు మాకేలోటూ లేదు నా చెల్లెలూ ఆమె భర్తా కష్టంలోనూ సుఖంలోనూ కూడా ఒకరికొకరు ఆశ్రయమై నిలుస్తారు వచ్చేది సాలుకి పాతిక వేలే అయినా వాళ్లు కోటీశ్వరులనే అనుకుంటాను వాళ్లకింకే కోరికలూ లేవు"

పాతిక వేలంటే ఏమంత ఎక్కువ కాదు మీ వాళ్లింతతో తృప్తిపడతారనుకోను మీ బావవృత్తి ఏమిటి? వైద్యుడా? న్యాయవాదా?"

"ఇదివరలో వ్యాపారం చేశాడండి నా తండ్రి పోయిన తరవాత ఆయన వ్యాపారాన్ని అందుకుని నడిపాడు నా తండ్రి చనిపోయినప్పుడు అయిదులక్షల ఫ్రాంకులుంది అది నేనూ నా చెల్లెలూ సమానంగా పంచుకున్నాం జూలీభర్త కష్టపడి ప్రయాసపైన ఆరేళ్లలో రెండున్నర లక్షలు సంపాదించుకున్నాడు తన సంపాదన రెండున్నరలక్షలూ పూర్తయినతరువాత నా చెల్లెలి వద్దకి వచ్చి 'జూలీ నేను ఇప్పటికి రెండున్నర లక్షలు సంపాదించుకున్నాను ఇప్పుడు నీతండ్రి వ్యాపారాన్ని మూడులక్షలకు కొంటానని ఒక వ్యాపారి కబురు పంపాడు ఏం చెయ్యమంటావో చెప్పు' అని అడిగాడు 'నాతండ్రి వ్యాపారాన్ని అమ్మడం ఇష్టం లేదు అంతే కాదు మారెల్ వంశస్థుడైతేనే ఆ వ్యాపారాన్ని నడపాలి ఇప్పుడు మనకొకరు గాని మనం ఒకరికిగాని బాకీలు పడలేదు ఇప్పుడే ఖాతా కట్టిపెట్టేసి వ్యాపారం ముగించెయ్యడం మంచిది అని జూలీ జవాబిచ్చింది అంతే వెంటనే వ్యాపారం కట్టిపెట్టారు అందువల్ల ఇప్పుడు వారికి ఆదాయం సాలీనా పాతిక వేలే వస్తోంది"

ఇంతలో ఇమాన్యూయల్ వచ్చి భక్తితో వందనం చేశాడు తోటంతా చూసి ముగ్గురూ సావడిలోకి వెళ్లేసరికి జూలీ దుస్తులు మార్చుకుని వచ్చింది వీరి నివాసంలో సర్వత్రా ప్రశాంతతే అతిథికి గోచరించింది మాంట్ క్రిస్టో జూలీవంక తిరిగి ఇలా అన్నాడు "అమ్మా! మీ యిల్లు చూస్తే నాకు ఆనందంగా ఉంది ఈ ప్రశాంతత, ఈ తృప్తజీవనం, మా కాలంలో చాలా అరుదు సుమా! మిమ్మల్నీ, మీ భర్తనీ చూస్తూ ఇలా ఎంతసేపైనా విసుగులేకుండా గడపగలననిపిస్తోంది

"ఇప్పుడు మేం సుఖంగా ఉన్నమాట నిజమేనండి కాని కష్టాలూ దుఃఖమూ మేము రుచిచూసినవే మే మనుభవించిన కష్టాలు ఎవరికో కాని రావని నా ఉద్దేశం"

"కావచ్చు అందుకే భగవంతుడు మిమ్మల్ని మెచ్చి మీ కష్టాల్ని చేతితో తుడిచివేసినట్లు నివారించి ఉంటాడు" అన్నాడు మాంటె క్రిస్టో

"నిజమేనండి" అంది జూలీ ఉత్సాహంతో "నిజంగా ఏ కొదిమందికోగాని లభించని వరమిచ్చి మమ్మల్ని భగవంతుడే కాపాడాడు మావద్దకు స్వయంగా ఒక దేవదూతని పంపాడు"

మాంటె క్రిస్టో ఆనందాతిరేకం అణుచుకోలేక, కనపడనీయకుండా లేచి సావడిలో మెల్లిగా అటూ ఇటూ పచారు చెయ్య నారంభించాడు మాక్సిమిలియన్ అతన్ని జాగ్రత్తగా పరిశీలించి "మా మాటలూ, మూఢ విశ్వాసాలూ వింటే మీకు నవ్వు వస్తోంది కాదూ?" అన్నాడు

"లేదు లేదు" అన్నాడు మాంటె క్రిస్టో సంభ్రమంతో మూల నున్న ఒక గాజు పెట్టెలో భద్రపరచబడిన ఒక సిల్కు పర్సు వంక వేలితో చూపుతూ "ఆ పర్సు అక్కడెందుకుందో ఆశ్చర్య పడుతున్నాను" అన్నాడు అక్కడ ఒక చివర ఒక కాగితం, మరొక చివర ఒక పెద్ద వజ్రమూ ఉన్నాయి

"మే మిప్పుడు చెప్పిన దేవదూతవల్ల లభించినవవి"

"నా కర్థం కావడంలేదు ఆ కథేమిటో చెప్పగలరా?"

మాక్సిమిలియన్ లేచివెళ్లి గాజుపెట్టె తెరిచి పర్సుతీసి ముద్దు పెట్టుకున్నాడు తరవాత మాంటె క్రిస్టోవంక తిరిగి ఇలా అన్నాడు "నా తండ్రిని ఆత్మహత్య చేసుకోకుండా, మా వంశాన్ని సర్వనాశనం కాకుండా కాపాడిన ఆ దూత చేతిమీదుగా వచ్చిం దిది ఆ రోజున ఆ దూత పంపిన లేఖ ఇది ఈ వజ్రం నా చెల్లెలి వివాహానికి కట్నంగా ఇచ్చినది" అంటూ పర్సులోని ఉత్తరం తీసి మాంటె క్రిస్టో చేతి కిచ్చాడు మాంటె క్రిస్టో అది విప్పి చదివి ఇలా అన్నాడు "మీ కింత సహాయంచేసిన ఈ వ్యక్తి యెవరో మీకు తెలియదా?"

"తెలియదండి ఆ అదృష్టం మాకింతవరకూ కలగలేదండి" అన్నాడు మాక్సిమిలియన్

"కాని నాకింకా ఆశ పోలేదు" అంది జూలీ "తప్పకుండా ఎప్పుడో ఒకప్పుడు ఆ మహానుభావుణ్ని దర్శించగలనని నాకు నమ్మకం ఉంది పెనిలన్ ఒకసారి ట్రియస్టే రేవులో ఆ బ్రిటిష్ దేశస్థుని చూశానని చెప్పాడు తప్పకుండా ఆయనేనని అతని నమ్మకం కాని ఆయన్ని పిలిచే ధైర్యం అతని కప్పుడు లేకపోయింది"

"ఎవరు? బ్రిటిష్ దేశస్థుడా?" అన్నాడు మాంటె క్రిస్టో జూలీ తనవంక కుతూహలంగా చూస్తున్నట్లు గమనించి, మాంటె క్రిస్టో కొదిగా జంకాడు

"అవునండి" అన్నాడు మాక్సిమిలియన్ బ్రిటిష్ దేశసుడే రోమ్ నగరానికి చెందిన థామ్సన్ ఎండ్ ఫ్రెంచ్ కంపెనీకి చెందిన గుమాస్తా అని చెప్పాడు అందువల్లనే మొన్న ఆల్బర్ట్ ఇంటి విందులో ఆ కంపెనీ పేరు విని మిమ్మల్ని అప్పుడు ప్రశ్నించాను నిజం చెప్పండి మీ రీ బ్రిటిష్ దేశస్థుని ఎరుగుదురా?"

"ఆయన పేరేమిటి?"

"ఆ ఉత్తరంలో ఉన్న 'సింద్‌బాద్' పేరు తప్ప మాకింక ఏ పేరు చెప్పలేము" అంది జూలీ అతని వంక ఆతృతతో చూస్తూ

"అది ఆయన అసలు పేరు కాదని తెలుస్తోనే వుంది"

ఈమారు మాంటె క్రిస్టో కంఠస్వరం విని జూలీ ఉలిక్కి పడింది ఇంక ఆమె దృష్టిని మరల్చాలనే ఉద్దేశంతో మాంటె క్రిస్టో ఇలా అన్నాడు "ఇది చెప్పండి నాకు ఆయన సరిగ్గా నా అంత ఎత్తు, లేదా మరికొంచెం ఉంటాడు మాటిమాటికీ జేబులోనించి పెన్సిల్ తీస్తూ ఉంటాడు కామా?"

"అయితే, మీకు తెలుసు నన్నమాట!" అంది జూలీ బిగ్గరగా ఆమె నేత్రాలు ఆనందంతో తళతళ లాడాయి

"తెలియదండి ఊహించానంతే ఎప్పుడూ ఇటువంటి పనులు చేసేవాడు లార్డ్ విల్మోర్ అని ఒక డున్నాడు అతన్ని నాకు తెలుసును"

"ఆయన్ని మీకు బాగా తెలుసునా?"

"మీకు సహాయంచేసినవాడు లార్డ్ విల్మోర్ అయితే, పాపం అతన్ని మీరింక చూడలేరు రెండేళ్లకిందట అతన్ని కలుసుకున్నాను అప్పుడతను ఏవో దూరదేశాలకు ప్రయాణమై వెళ్లిపోయాడు ఇంక తిరిగిరాడనుకుంటాను"

"అయ్యో" అంది జూలీ ఒక్కసారిగా నిరాశచెంది "పోనీ లార్డ్ విల్మోర్‌కి బంధువులుకాని మిత్రులుకాని ఎవరైనా ఉన్నారా? వాకబు చెయ్యడానికి"

"వాకబుచెయ్యడం వ్యర్థం మీ రనుకున్న వ్యక్తి అతను కాదు విల్మోర్‌కి నా దగ్గర దాచదగిన రహస్యాలులేవు అతనే ఈ సహాయం చేసివుంటే నాతో తప్పకుండా చెప్పేవాడే"

"అయినా మీ కాయన పేరెలా తట్టింది?"

"ఏముంది? ఇటువంటి"

"జూలీ! మాంటె క్రిస్టో చెప్పింది నిజం" అన్నాడు మాక్సిమిలియన్ "నాన్న మనకు ఏం చెప్పేవారో గుర్తుంచుకో మనకి సహాయంచేసిన వ్యక్తి బ్రిటిష్ దేశస్థుడై ఉండడని చెప్పేవారు కాదా?"

మాంటె క్రిస్టో చకితుడైనాడు "ఏం చెప్పారు మీ తండ్రి?" అన్నాడు సంభ్రమంతో


"మా కీ సహాయం జరగడం చాలా చిత్రంగా జరిగిందని మా నాన్న చెప్పేవారు నిజంగా మమ్మల్ని రక్షించడంకోసం ఎవరో చచ్చిబ్రతికి వచ్చారని ఆయన నమ్మకం నేను నమ్మలేదు కాని ఆయన నమ్మిక వింటే జాలి కలిగేది కాని ఆయన మాట కాదని చెప్పలేకపోయేవాడిని ఆ విషయం ఆయనకి ఎప్పుడూ అనుమానంగా ఉండేది కాని చచ్చిపోయేముందు అదే సత్యమని ఆయన నిర్ధారణ చేసుకున్నారు చచ్చిపోయే ముందు మమ్మల్ని పిలిచి 'మనల్ని రక్షించినవాడు ఎడ్మండ్ డాంటే' అని చెప్పారు"

ఈ మాటలు వినేసరికి మాంటె క్రిస్టోముఖం పాలిపోయింది అతని నోటివెంట మాట రాలేదు ఏదో మరిచిపోయినట్లు అకస్మాత్తుగా లేచి గడియారం చూసుకున్నాడు తత్తరపాటుతో జూలీతో ఇలా అన్నాడు "అమ్మా! నేను తరచువచ్చి మిమ్మల్ని చూస్తూ వుంటాను మీస్నేహం అమూల్యమని నే ననుకుంటున్నాను నిజంగా మీ ఆదరాభిమానాలకి నేను చాలాకృతజ్ఞుణ్ని ఇటువంటి నిర్మలమైన మిత్రవాత్సల్యం చూసి చాలకాలమయింది అందువల్ల నాకు కొద్దిగా ఉద్వేగం కలిగింది" ఇలా చెప్తూ త్వరత్వరగా వెళ్లిపోయాడు

"చాలా చిత్రమైన వ్యక్తి' అన్నాడు ఇమాన్యుయెల్

"అవును" అన్నాడు మాక్సిమిలియన్ "నిజంగా చాలా మంచివాడు మనమంటే ఆయనకి ప్రీతి కలిగింది"

"ఆయన కంఠస్వరాన్ని నేనెన్నడూ మరిచిపోలేను" అంది జూలీ "ఎప్పుడో రెండుమూడుసార్లు ఈ కంఠం విన్నట్లు తోస్తూంది నాకు" ★



ఆదివారం, ఆగస్టు 5

—కాశ్మీర్ మీద దాడిచేస్తే భారతదేశం మీద దాడిచేసినట్లే అని భారతప్రధాని పాకిస్థాన్ ప్రధానికి జవాబు పంపారు

—అమెరికా ఇండియాకు పంప నిశ్చయించిన 20 లక్షల టన్నుల గోధుమల్లో 9450 టన్నుల ధాన్యం మొదటి రవాణాగా బొంబాయి చేరింది

—ప్రపంచ దేశాల యువజనోద్యమ ప్రతినిధులు తూర్పు బెర్లిన్‌లో రెండు వారాల ఉత్సవం ప్రారంభించారు

—బ్రిటన్‌తో పెట్రోలు తగాదాపై చర్చించడానికి పర్షియన్ పార్లమెంటు అనుమతించింది డా॥ మొసాదిక్ బ్రిటిష్ ప్రతినిధి వర్గనాయకుడు రిచర్డు స్టోక్సును కలుసుకున్నారు

—యుద్ధవిరమణ చర్చలు జరుగుతున్న కేసాంగ్ ప్రాంతంలోకి సాయుధ కమ్యూనిస్టు సేనలు ప్రవేశించడం పొరపాటుగా జరిగిందని పెకింగ్ రేడియో ఒప్పుకుంది

సోమవారం, ఆగస్టు 6

1951-52 సంవత్సరంలో రైల్వే కార్మికుల సౌకర్యాలకు 7 కోట్ల 95 లక్షల రూ ఖర్చు పెట్టడానికి రైల్వే మంత్రివర్గం నిశ్చయించింది

—పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, తణుకు, కొవ్వూరు తాలూకాల్లో లక్ష ఎకరాలకు పైగా వరదల ముంపుకు లోనయ్యాయి

—భారత పార్లమెంటు ఆఖరు సమావేశమును అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు

—పెట్రోలు తగాదాపై బ్రిటిష్ - పర్షియన్ చర్చలు ప్రారంభమయ్యాయి

మంగళవారం, ఆగస్టు 7

—ప్రజాజీవితానికి అత్యవసరమైన శాఖలలో సమ్మెలను నిషేధిస్తున్న ఒక బిల్లును రైల్వే మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు

—బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, రష్యా, చైనాలమధ్య శాంతి ఒప్పందం జరగాలని కోరుతూ సోవియెట్ యూనియన్ అధ్యక్షుడు అమెరికన్ అధ్యక్షునికి వ్రాశారు

—తిరిగి తన "శాంతి ప్రతిపాదనలను" ఉద్ఘాటిస్తూ పాకిస్థాన్ ప్రధాని భారత ప్రధాని నెహ్రూకు సందేశం పంపించారు

—జులై 10 వ తేదీనుంచి అమెరికన్ సేనలు అనేకసార్లు కేసాంగ్ తాటస్థ్యాన్ని భంగపరిచారని పెకింగ్ రేడియో ఆరోపించింది

బుధవారం, ఆగస్టు 8

—కొరియా సంతతిని ఏకం చెయ్యడమే ఐక్యరాజ్యసమితి, అమెరికాల ఆశయమని ట్రూమన్ వాషింగ్టన్‌లో నిద కొరియా రాయబారికి నచ్చచెప్పారు

—టెహరాన్‌లో జరిగే పెట్రోలు చర్చలు ఆశాజనకంగానే సాగుతున్నట్లు బ్రిటిష్ పర్షియన్ ప్రతినిధులు చెప్పారు

—అస్సాంలో 32 చ మైళ్ళ మేర భూమిని భూటాన్‌కు దత్తం చేయడానికి పార్లమెంటు అంగీకరించింది

—దేశంలో బియ్యం సప్లయి పరిస్థితి చాలా విషమంగా ఉన్నదనీ మద్రాసు రాష్ట్రంలో బియ్యం రేషను 8 ఔన్సులకు పెంచడానికి వీలైన అదనపు కోటాలను తాము సప్లయి చేయలేమని కేంద్ర ఆహార మంత్రి మున్షీ చెప్పారు

గురువారం, ఆగస్టు 9

—కాశ్మీర్‌పై దురాక్రమణ ఇండియాపై దురాక్రమణగానే పరిగణిస్తామనే హెచ్చరికవల్ల యుద్ధప్రమాదం కొంతవరకూ తగ్గిందని పండిట్ నెహ్రూ వ్యాఖ్యానించారు

—పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాధికారాలన్నీ భారత్ అధ్యక్షునికి సంక్రమింపజేస్తున్న బిల్లును పార్లమెంటు ఆమోదించింది

—లియాకతాలీ సందేశానికి ప్రధాని నెహ్రూ తిరిగి జవాబు పంపారు

—కేసాంగ్ తాటస్థ్యాన్ని ఇకమీదట భంగంచేయమని కమ్యూనిస్టులు హామీ ఇచ్చారు సమితి సేనలు తెల్లజెండాతో పోతున్న తమ లారీ ఒకదానిమీద కాల్పులు జరపారని వారు ఆరోపించారు

—రాబోయే ఎన్నికలలో పోలింగు జనవరి 8 వ తేదీనో, ఆ ప్రాంతాల్లోనో ప్రారంభమై 24 వ తేదీకి అంతమవుతుందని న్యాయశాఖమంత్రి డా॥ అంబేద్కర్ ప్రకటించారు

శుక్రవారం, ఆగస్టు 10

—అ భా రైల్వే కార్మిక ఫెడరేషన్ కార్యాచరణసంఘంవారు తాము ఆగస్టు 27 నుంచీ చేయ నిశ్చయించిన సమ్మెను రెండు నెలలవరకూ వాయిదా వేశారు

—మద్రాసు ప్రభుత్వం సంకల్పించిన పంచవర్ష ప్రణాళికకయ్యే 137 కోట్లరూ ల ధనవ్యయంలో 20 కోట్లను ఏటా నాలుగేసి కోట్ల రూ ల చొప్పున కొత్తపన్నులద్వారా సేకరింప నిశ్చయింపబడింది

—పశ్చిమ నేపాల్ తిరుగుబాటు నాయకుడు డా॥ కె ఐ సింగ్ అరెస్టయినాడు

—కేసాంగ్‌లో తిరిగి యుద్ధవిరమణ చర్చలు ప్రారంభమయ్యాయి కాని తటస్థ ప్రాంతం ఏర్పాటుపై తిరిగి ప్రతిష్టంభన ఏర్పడింది

—కాంగ్రెసు కార్యవర్గనుండి, కేంద్ర ఎన్నికల కమిటీనుండి తాను రాజీనామా నివ్వగోరుతున్నట్లు పండిట్ నెహ్రూ టాండన్‌కు వ్రాశారని తెలిసింది

శనివారం, ఆగస్టు 11

—ఇండియా పాకిస్తాన్‌పై ఎన్నటికీ యుద్ధం ప్రారంభించదని ప్రధాని నెహ్రూ పాకిస్తాన్ ప్రధానికి హామీ ఇచ్చారు

—కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీబోర్డు, ఎన్నికల కమిటీలనుండి రాజీనామా నివ్వదలచానని మౌలానా ఆజాద్ కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేశారు

—వామపక్ష రాడికల్ వాదియైన రినీ ప్లీవెన్ ఏర్పరచిన మంత్రివర్గాన్ని ఫ్రెంచి శాసనసభ ఆమోదించింది జార్జెస్ బిడాల్ట్, రినీ మేయర్ ఇందులో ఉపప్రధానులు

—వ్యాపారపంటల భూములపై శిస్తు ఎక్కువ చేయాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది

—పాకిస్తాన్‌తో యుద్ధంవచ్చే అవకాశం లేదని పండిట్ నెహ్రూ పార్లమెంటులో చెప్పారు

—గోదావరి నదిలో విపరీతమైన వరదలువచ్చి భద్రాచలం మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది ★

పార్టీలు ప్రణాళికలు

(7-వ పేజీ తరువాయి)

కంట్రోల్సు తీసెయ్యాలని వీరి సూచన అయితే కంట్రోల్సు వుండకూడదనే సిద్ధాంతం కాదు, కంట్రోల్సు సరిగా లేనందున తీసేస్తే పోతుందని వీరి వాదం కుటీర పరిశ్రమలను వ్యాప్తిలోకి తేవడం, కొన్ని కీలకమైన పరిశ్రమలను జాతీయం చెయ్యడం, ఈ జాతీయం చేసిన పరిశ్రమలను స్వతంత్రమైన కార్పొరేషన్లద్వారా నడిపించడం, సహకారపద్ధతిన వ్యవసాయం చేయించడం, ఇవి ఈ పార్టీ ప్రణాళికలోని మరికొన్ని అంశాలు ఇందులో కాంగ్రెసుకూ ఈ మాజీ కాంగ్రెసువారికీ తేడాలేదు కాందిశీకుల సమస్య సామరస్యంగా పరిష్కారం అయితే సరే, లేకపోతే జనాభాను పరటా వేసుకోవాలని వీరి సూచన కాందిశీకులు విడిచివచ్చిన ఆస్తికి భారత ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించనన్నా ఇప్పించాలి, లేదా స్వయంగా అచ్చుకోవాలి అని వీరి అభిప్రాయం ఈ రెండు సూచనలు ఎంతవరకు ఆచరణయోగ్యం ఎలా ఆచరణసాధ్యం అన్నది వీరు తర్కించలేదు దేశ సంపదను అందరికీ న్యాయంగా సమతా దృష్టితో పంచాలంటారు కాని దానికో నిర్దిష్ట విధానాన్ని సూచించలేదు మాకు ప్రస్తుతం ఆదర్శాలతో నిమిత్తం లేదు తక్షణ కార్యక్రమాలను ఆచరించడమే ముఖ్యం అని వీరి ధోరణి కాని ఇంతవరకు వీరు విశాల భావాలను ప్రకటించడమే తప్ప ఖచ్చితమైన కార్యక్రమాలను సూచించలేరు

కృపలానీ కిద్వాయ్ ప్రకాశంగారల నాయకత్వాన ఏర్పడిన ఈ పార్టీకి దక్షిణాదిన ప్రాబల్యం శూన్యం ఉత్తరాదిన హిందూ మహాసభతో పాటు వీరికీ కొన్ని సీట్లు వస్తాయి కిద్వాయ్‌వల్ల ఈ పార్టీకి యు. పి. లో ముస్లింవోట్లు బాగానే పడవచ్చు

పోతే యిక షెడ్యూల్ తరగతుల ఫెడరేషన్ వున్నదంటే అది ఇతర పార్టీల లాగా కాక కేవలం ఒక ప్రత్యేకమైన వర్గంకోసం ఏర్పడిన సంస్థ ఈ నాలుగేళ్లలోను కాంగ్రెసు ప్రభుత్వాలు ఈ షెడ్యూల్డ్ తరగతుల ఆర్థిక విద్యాభివృద్ధికోసం అపారంగా ధనం వెచ్చించాయి అంతేకాదు, వారి నిమిత్తంగా కాంగ్రెసు పార్టీ రాజ్యాంగాన్ని కూడా సవరించింది కాంగ్రెసు చేసిన మేలును మరవలేకపోవడంవల్ల అయితేం, కుల తత్వం క్రమంగా క్షీణించి పోవడంవల్ల షెడ్యూల్డ్ అయితేం, తరగతులలో ఈ సంస్థ ఆశించే ప్రాబల్యాన్ని సంపాదించలేకపోయింది

పై పార్టీల లాగానే దీనికీ దక్షిణాదికీ పలుకుబడి లేదు ఇంకా రామరాజ్య పరిషత్ అంటూ ఒక స్వామీజీ స్థాపించాడు స్వాములకు దేశ విషయాలూ ఐహిక విషయాలూ పట్టడం మంచిదే కాని ఈ పరిషత్తు హిందూ మహాసభకు నకలు కాకపోతే, గోవధ నిషేధం వీరి ప్రణాళికలో ముఖ్యాంశం

సుభాష్ చంద్రబోస్ నాయకత్వాన ఏర్పడిన ఫార్వర్డుబ్లాక్ ఇప్పుడు రెండు వర్గాలుగా చీలింది ఒకవర్గం ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్ట్ వర్గం, దీనికి లీలారాయ్ నాయకురాలు మరోవర్గం రూయికర్ నాయకత్వాన నడుస్తున్నది మొదటి వర్గానికీ సోషలిస్టు పార్టీకీ కొంత సామ్యం వుంది రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ అనే జాతీయమైన కమ్యూనిస్టు పార్టీకూడా ఒకటి ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నది

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ప్రణాళికల తారతమ్యం

పోతే యిక రంగంమీద ముఖ్యంగా కనపడుతున్నవి కాంగ్రెసు సోషలిస్టు పార్టీలు

కాంగ్రెసు తర్వాత దేశంలో కొద్దో గొప్పో కాలు నిలువ దొక్కుకున్న పార్టీ సోషలిస్టుపార్టీ వ్యక్తుల మధ్య విభేదాలు కారణంగా బైటికి వచ్చేసిన కృపలానీ, కిద్వాయ్, ప్రకాశంగారల కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ లాంటిది కాదు

ఈ రెండు పార్టీల ప్రణాళికలకు గల తారతమ్యాన్ని ఎంచేముందు ఒక విషయాన్ని ఉదాహరించాలి కాంగ్రెసు సోషలిస్టు పార్టీలు కలిసి పని చేయగల సావకాశం చాలా వుందని ఇటీవల జవహర్లాల్ నెహ్రూ చెప్పాడు గమ్యస్థానం విషయంలో కాంగ్రెసుకు సోషలిస్టు పార్టీకి పెద్ద తేడాలు లేవు కాని తక్షణ లక్ష్యాలలో సాధన విధానలలో భేదం వుంది అని నెహ్రూ అన్నాడు సోషలిస్టు పార్టీ యెడ నెహ్రూ వైఖరి ఇది


కాంగ్రెసుతో పోటీ చేస్తున్న సోషలిస్టు పార్టీ నాయకుడు జయప్రకాష్ నారాయణ్ ఇటీవల ప్రజలను హెచ్చరించాడు "కాంగ్రెసుకా కమ్యూనిస్టు పార్టీకా వోటు ఇవ్వవలసింది అంటే, కాంగ్రెసుకే ఇవ్వమంటాను" అని కమ్యూనిస్టులవల్ల దేశానికి కలిగే దుర్దశ గురించి నొక్కి చెప్పాడు

సోషలిస్టు పార్టీ కాంగ్రెసుతో పోటీ చేస్తున్నా, కాంగ్రెసు శత్రువులంతా తన మిత్రులని భావించటం లేదు తనకు వోటు యివ్వకపోతే, కాంగ్రెసుకు ఇవ్వమంటున్నది

నెహ్రూ అఖిల భారత కాంగ్రెసు కమిటీకిచ్చిన తన రిపోర్టులో "సోషలిజం తన ప్రధానాంశాలను జత పరుచుకున్న ప్రజాస్వామ్యం మన లక్ష్యం" అన్నాడు

దేశంలో నిజంగా ఒకదానితో ఒకటి తూగ గల్గిన పార్టీలు ఈ రెండే

జమీందారీల రద్దు కాంగ్రెసు నష్టపరిహారం ఇస్తానంటుండగా, సోషలిస్టుపార్టీ



మరియు

వెంకటరాం అండ్ కో., పబ్లిషర్సు & బుక్ సెల్లర్సు

అన్ని బ్రాంచీలలోను, హిగిన్ బాదమ్సు అన్ని స్టాల్సులోను దొరుకును

ఇవ్వనంటుంది. స్వామికే 30 ఎకరాలకుమించి భూమి వుండకూడదనీ, అంతకుపైన వున్న భూమిని వ్యవసాయ కూలీలకు పంచిపెడతననీ సోషలిస్టుపార్టీ ప్రకటించింది. కాంగ్రెసు అటువంటి పరిమితికి అనుకూలంగా లేదు. ఈ అనకూలంగా లేకపోవడానికి కారణాలు లేకపోలేదు. వ్యవసాయానికి మాత్రమే ఇలా పరిమితిపెట్టి పరిశ్రమదారులను స్వేచ్ఛగా వదిలిపెయ్యడంలో న్యాయంలేదు. కాబట్టి సమాజంలోవున్న ఉచ్ఛనీచ భేదాలను తొలగించడానికి వేరే యితర మార్గాలు అనుసరించాలని కాంగ్రెసు సూచించింది.

ఇక వ్యవసాయవిధానం. వ్యవసాయం సమిష్టిగా సాగించాలని రైతులను నిర్బంధించటం సోషలిస్టు పార్టీకీ అభిమతంకాదు, కాంగ్రెసు పార్టీకీ అభిమతం కాదు. కొత్తగా సాగులోకి తెచ్చిన బంజరు భూముల్ని వ్యవసాయ కూలీల చేత ఉమ్మడిగా సాగుచేయించి వారికి జీవనోపాధి కల్పించాలని సోషలిస్టుపార్టీ కోరుతున్నది. సహకార పద్ధతిన సాగుచేయించాలని కాంగ్రెసు కోరుతున్నది. చేస్తున్న భూమి ఎలాగూ స్వంతభూమి కాదుగనుక ఈ రెండు పద్ధతులకు యిక్కడ వున్న భేదం నామమాత్రం. వ్యవసాయ కూలీల విషయంలో కనీసవేతన చట్టాన్ని తక్షణామే అమలు జరపడానికి కాంగ్రెసు నిశ్చయించింది. వీలైనంతవరకు ప్రతిగ్రామంలోను వ్యవసాయం సహకార సంఘాల ద్వారా సాగించాలని కాంగ్రెసూ సోషలిస్టుపార్టీ కోరుతున్నాయి. అయితే, ఇందులో ఎంతమాత్రం నిర్బంధం వుండకూడదనీ, ఇట్టి సహకార సంఘాలు ఏర్పడడానికి ప్రభుత్వం వత్తాసు ప్రోత్సాహమూ ఇవ్వాలనీ ఈ రెండు పార్టీలూ అభిప్రాయపడుతున్నాయి.

పౌరుల ఆదాయం 100 రూ. కు తగ్గకుండా 1000 రూ. కు మించకుండా చేస్తానంటుంది సోషలిస్టుపార్టీ. కాంగ్రెసు పార్టీ కూడా ఆదాయాల్లోని ఇప్పటి తీవ్రవ్యత్యాసాలను తగ్గిస్తానంది. కాని ఇద మిత్థం అని హద్దులు నిర్ణయించలేదు. ఇప్పుడు దేశంలో మనిషికి నెలకు సగటున 25 రూ. కూడ రావటంలేదు. నేషనల్ ప్లానింగ్ కమీషన్ దేశ ఆర్థికాభివృద్ధికి 1500 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పంచవర్ష ప్రణాళిక ఒకటి తయారు చేసింది. ఈ పథకం సాంతం కొనసాగితే, మనిషి ఒక్కంటికి ఆదాయం సగటున నూరింట ఒకవంతు పెరుగుతుందని అంచనా వేయబడింది. అల్లాంటిది, సోషలిస్టులు ఈ అయిదేళ్లలోనే ప్రతి వ్యక్తికీ నెలకు 100 రూ. కు తక్కువగాకుండా రాబడి వచ్చేట్టు చేయగల్గుతా మనుకోడం వట్టిభ్రమ.

ధనాఢ్యులవద్ద నుంచి డబ్బు రాబట్టడానికి కాపిటల్ లెవీ వెయ్యాలని సోషలిస్టులు సూచించగా మరణసుంకాలు విధించాలని కాంగ్రెసు అభిప్రాయపడుతున్నది.

పరిశ్రమలను జాతీయం చెయ్యడం విషయంలో రెండు పార్టీలకు యెక్కువ తేడాలేదు. ఇవ్వాళే పరిశ్రమల నన్నిటినీ ప్రభుత్వమూ సంఘమూ నిర్వహించలేవని రెండు పార్టీలూ గమనించాయి. పెట్టుబడిదార్ల అవసరంయింకా వుందని గుర్తించినై. పంచదార మిల్లులు, బట్టల మిల్లులు, సిమెంటు, ఇనుము ఉక్కు, రసాయానిక ఎరువులు, గనులు, విద్యుచ్ఛక్తి ఈ మొదలైన కొన్ని ప్రధాన పరిశ్రమలను, ఇన్సూరిన్సు కంపెనీలను, బాంకులను జాతీయం చెయ్యాలని సోషలిస్టుల అభిప్రాయం. కాంగ్రెసు పార్టీకూడా కొన్ని ప్రధాన పరిశ్రమలను జాతీయం చెయ్యడం ఆవశ్యకమని భావిస్తున్నది. పరిశ్రమలలో కార్మికులకు ప్రాముఖ్యత చూపాలనే రెండు పార్టీల ఉద్దేశ్యమూ. మానేజింగ్ ఏజెన్సీ పద్ధతి రద్దుచెయ్యాలని సోషలిస్టుపార్టీ కోరుతున్నది, సంస్కరించాలని కాంగ్రెసూ కోరుతున్నది.

ధాన్యం దిగుమతులక్రింద ఏటా మనం 200 కోట్ల రూపాయలదాకా ఖర్చు పెడుతున్నాం. నదీ ప్రాజెక్టులద్వారా వ్యవసాయాన్ని వృద్ధిలోకి తెస్తే ఈ డబ్బుఅంతా ఆదాఅవడం అలావుండగా, ఆహారం కోసం ఇతర దేశాలమీద ఆధారపడవలసిన దుర్గతి తప్పుతుంది. మళ్లీ ప్రపంచ యుద్ధం వచ్చే సూచనలుకూడా కనిపిస్తున్నాయి. యుద్ధం వచ్చిందా అంటే అప్పుడిక విదేశాలు మనకు పిడికెడు గింజలు కూడా రాల్చవు. అందుకని, ముందుగానే మన తిండికి కావలసిన ధాన్యం యావత్తూ స్వదేశంలో పండించుకోగలగాలి. ఇదంతా ఆలోచించే కాంగ్రెసు తన కార్యక్రమంలో ఈ నదీ ప్రాజెక్టులకు ప్రథమ స్థానం ఇచ్చింది. కాంగ్రెసు ప్రభుత్వం వేసిన నదీ ప్రాజెక్టులన్నీ అనుకున్న ప్రకారం అమలు జరిగితే, ఇంకో 5 ఏళ్లలో దేశం స్వయంపోషకం అవుతుంది. అప్పటికి 1 కోటి 65 లక్షల ఎకరాల భూమి కొత్తగా సాగుకు వస్తుంది, అంటే ఏటా 70 లక్షల టన్నుల ధాన్యం అదనంగా పండించగల్గుతాము. అయితే ఈ 5 ఏళ్లలో మన జనాభా 2 కోట్ల 60 లక్షలు పెరుగుతుంది. ఆ అదనపు ధాన్యం ఈ అదనపు జనాభాకు కూడా సరిపోతుంది. అంతే కాదు, ఈ ప్రాజెక్టుల గర్భాన అని విద్యుచ్ఛక్తికూడా 20 లక్షల కిలోవాట్లు ఎక్కువ ఉత్పత్తి అవుతుంది. పనిలోపనిగా పరిశ్రమల కూడా ఈ విద్యుచ్ఛక్తితో వృద్ధిలోకి తీసుకురావడానికి వీలు అవుతుంది.

ఈ నదీ ప్రాజెక్టుల యొక్క ప్రాముఖ్యాన్ని కాంగ్రెసు గుర్తించినంతగా మరేపార్టీగుర్తించినట్లు కనిపించదు.

తర్వాత కుటీర పరిశ్రమల విషయంలో కూడా కాంగ్రెసుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వుంది. చేనేత పరిశ్రమ, ఖాదీ, జౌళికాగితం, నిప్పుపెట్టెలు ఈ మొదలైన కుటీరపరిశ్రమలను వృద్ధిలోకి తెస్తే దేశంలో మరి కొంతమందికి జీవనోపాధి కలగడమే గాక ఈ వస్తువుల కొరతకూడా తీరుతుంది.

ప్రభుత్వం ధరలను కంట్రోలు చెయ్యడం సడలుపెట్టిన తర్వాత, కమ్యూనిస్టులు అజ్ఞాతవాసంలోకి వెళ్లినట్లు వస్తువులు బ్లాక్ మార్కెట్లలోకి పోవటం మొదలుపెట్టాయి. కాబట్టి ధరలను మంత్రం కంట్రోలుచే ప్రయోజనం లేదు.

ఈ దొంగవ్యాపారాన్ని కూడా అరికట్టాలి. ఇందుకు కాంగ్రెసు సూచిస్తున్న ఉపాయం ఏమిటంటే, వస్తువుల యొక్క ధరలను కంట్రోలు చెయ్యడంతోపాటు వాటి సంపాదనను కూడా కంట్రోలు చెయ్యాలి. అది పోతే యిక ధాన్యం ధరలకు ఇతర వస్తువుల ధరలకు విపరీతమైన వ్యత్యాసం లేకుండా చూడాలన్నది కాంగ్రెసు ప్రణాళికలో కూడా ముఖ్యాంశం. ఇప్పుడున్న పరిస్థితులలో అదనపు భూమిని సాగులోకి తెచ్చినా, రైతు ఆహార ధాన్యాలు పండిస్తాడని నమ్మకంలేదు. కారణం, ఈ పంటలు పొగాకు పత్తి మొదలైన ఇతర పంటలంత లాభసాటి కాదు. అందుచేత ఒక పంటకు ఇంకో పంటకు ధరలలో తేడా తగ్గించడం, రైతుకు నిత్యకృత్యంలో కావలసిన ఇతర వస్తువుల

హిందీ

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి మధ్యమ, రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలకు పోస్టు ద్వారా శిక్షణ గరపబడును. పాఠ్య పుస్తకములు లభించును. పూర్తి వివరములకు వ్రాయగు: హిందీ భవన్ మద్రాసు 17

ధరలనుకూడా అతనికి అందుబాటులో వుండేటట్టు అదుపులో వుంచడం అవసరం అని కాంగ్రెసు అభిప్రాయపడుతున్నది

భాషా రాష్ట్రాలకు రెండు పార్టీలూ ఆనుకూల్యం ప్రకటించాయి, సోషలిస్టు పార్టీ కొంచెం నొక్కి చెప్పింది

ఏ, బి తరగతి రాష్ట్రాలకు సమానస్థాయి కల్పిస్తామని కాంగ్రెసు సోషలిస్టుపార్టీలు రెండూ చెబుతున్నాయి సోషలిస్టులు భూమిసైన్యము ఏర్పాటు చెయ్యాలంటే కాంగ్రెసుపార్టీ దేశఆర్థికసామాజిక అభివృద్ధి కోసం ఒక అఖిలభారత స్వచ్ఛంద సేవాదళాన్ని నిర్మించాలంటున్నది

షెడ్యూల్డ్ తరగతులకు ప్రతి శాసనసభలోను దాదాపు మూడోవంతు సీట్లు రిజర్వు చేయబడి వుండడంచేత ఎన్నికలలో పాల్గొనే ప్రతిపార్టీ వారికి ఘనమైన వాగ్దానాలు చేసింది ప్రత్యేకంగా వీరికి విద్యాసౌకర్యాలకోసం ఏడాదికి 10 కోట్ల చొప్పున 100 కోట్లు రు 10 ఏళ్ల మీద ఖర్చుచేస్తామని సోషలిస్టుపార్టీ వాగ్దానం అట్టి నిర్దిష్టమైన వాగ్దానం ఏమీ కాంగ్రెసు చెయ్యలేదు కాని చేయగల్గినంతలో తాము వారికి సహాయం చేస్తామని కాంగ్రెసు చెప్పింది

పరిపాలనాధికారాన్ని వీలైనంత వికేంద్రీకరించాలనీ, వ్యవసాయసంబంధమైన ప్రణాళికలను తయారు చెయ్యడంలోనూ వాటిని నిర్వహించడంలోనూ, గ్రామ పంచాయతీలు సకలార్థ సహకార సంఘాలూ ప్రముఖపాత్ర వహించాలనీ సోషలిస్టుల సిద్ధాంతం

విదేశాంగవిధానంలో తమకూ కాంగ్రెసువారికీ ఏదో భేదం వుందని సోషలిస్టులు అంటారుగాని ఆ భేదం ఎక్కడో బైటివారు కనిపెట్టడం కష్టం ఇండొనీషియా నుంచి ఈజిప్టుదాకా వున్న దేశాలన్నీ కలిసి సమిష్టిరక్షణ ఒడంబడిక చేసుకోవాలని వీరి అభిమతం

జయప్రకాశ్ లోహియా ప్రభృతుల నాయకత్వాన నడుస్తున్న ఈ పార్టీకి బీహారులోను బొంబాయిలోను ప్రాబల్యం వుంది మొత్తంమీద చూస్తే ఈ రెండు పార్టీల ప్రణాళికలకు సిద్ధాంతరీత్యా ఎక్కువ తేడా లేదు అవలంబించదలచిన సాధన విధానాలలో మాత్రం తారతమ్యం వుంది పరిపాలనలో స్వానుభవం వున్న పార్టీ కాబట్టి కాంగ్రెసు ప్రణాళికలో వాస్తవిక దృష్టి ఎక్కువగా ప్రతిబింబించింది

అంత్యాశలు పెట్టకూడదన్న ముందుచూపూ జాగ్రత్తా కనిపిస్తున్నాయి వచ్చే ఎన్నికల్లో గెలుపు తమదేనన్న విశ్వాసం అక్షరం అక్షరంలోను ధ్వనిస్తున్నది

కాంగ్రెసులోంచి అనేకులు చీలిపోవడం ప్రతికూల పక్షాల పోటీ ఎక్కువ కావటం, ఈ రెండు కారణాలవల్ల కాంగ్రెసు పార్టీ ఈసారి అభ్యర్థులను ఎంచుకోవడంలో జాగ్రత్త కనపరచితీరాలి

కాంగ్రెసు ఇప్పటికైనా తనను తను సంస్కరించుకోగలిగిందా తన పూర్వప్రాభవాన్ని తిరిగీ అందుకోగలుగుతుంది, పునరుజ్జీవితం అవుతుంది, లేదా, అణగారిపోతుంది కాంగ్రెసుకు మిగతా పార్టీలు ఇలాంటి పరీక్షలు పెడుతూవుండడం కాంగ్రెసుకూ దేశానికీకూడా మంచిది ★

పాకిస్తాన్ సంబంధాలు

(6 వ పేజీ తరువాయి)

శారు ఆధునిక యుగంలో ఆస్తి హక్కును ఇంత విశృంఖలంగా ఉల్లంఘించిన మరొక నిదర్శనం దొరకబోదు పింఛనలూ, ప్రావిడెంటు ఫండులూ ఇంతవరకు లెక్క తేలలేదు స్థిరాస్తుల వప్పగింత ఇంకా జరగవలసే ఉన్నది ఈ గాయాలన్నీ మానినప్పుడే ప్రజల హృదయాలలో సుహృద్భావం మొలకెత్తేది ఈలోగా అధికారుల నోళ్ల వెంట మంచిమాటలు వెలువడవచ్చుగాక కాని అవి ఫలించాలంటే హృదయంలోకూడా కొంతమంచితనం ఉండాలి

ఇండియా పాకిస్తానులు తిరిగి ఏకం కావాలన్న ప్రసంగాలను, భావాన్ని సహితం, భారత ప్రభుత్వం ప్రతిఘటించుకొంది దీనికి పాకిస్తాను చేస్తున్న ప్రత్యుపకారం ఏమిటి? "జెహాద్" అని అరవడమూ, స్త్రీపురుషులకు సైనిక శిక్షణ ఇవ్వడమూ, నగరాలలో బ్లాకౌట్ అమలు చేయడమూ, అడపా దడపా సరిహద్దు గ్రామాలపై పడడమూ, భారత సైన్యంయొక్క "దురాక్రమణ' "ప్రేరణ' చర్యలను గురించి ప్రపంచమంతటా విరివిగా ప్రచారం సాగించడమూను ఇండియా ఎనాటికైనా పాకిస్తాను పట్ల మిత్రత్వం చూపేదే కాని బుద్ధిపూర్వకంగా చేసే దుర్మార్గాన్ని సహించే శక్తికూడా ఒక పరిమితంటూ ఉంటుంది స్నేహం అన్నది ఒక పరస్పర భావం ఒకే చెయ్యి, రెండవదాని సహకారం లేకుండా మోగనట్లే ఒకపక్షాన ఉండే సుహృద్భావం నిష్ప్రయోజనం । ఈ ఏకపక్ష సహకారయత్నం అయిదేళ్లక్రితం లార్డు వేవల్ హయాంలో మొదటగా జరిగింది దేశవిభజనకు సమ్మతించక తన ఉద్యోగాన్ని కూడా పోగొట్టుకొనడంలో వేవల్ సరిగానే ప్రవర్తించాడేమో నన్న అనుమానం ఇప్పుడు చాలామందికి కలుగుతోంది ఆయన స్థానంలో వచ్చిన లార్డు మౌంట్ బాటన్ హయాంలో దేశవిభజన జరిపి ప్రజలకు తీరని సమస్య కలిగించివెళ్లాడు

(కాపీరైట్ ఎస్ ఐ ఎస్, ఇండియా)

కొడుకు సిరా చాలా ఖరీదా, నాన్నా?

తండ్రి లేదే ఏం?

కొడుకు జరీచీరెమీద నాలుగు చుక్కలు సిరా ఒలికితే అమ్మ అంత ఆర్భాటం చేసుందే?

* * * *

తల్లి పెద్దవాళ్లు మాట్లాడుతుంటే మధ్య అడ్డం రావద్దనీ, వాళ్లు మాటలు పూర్తిచేసిందాకా ఆగమనీ ఎన్నిసార్లు చెప్పానే?

కూతురు చూశానమ్మా, వాళ్లు మాట్లాడటం మానరు

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press 7 Thambu Chetty St Madra

త్వరలో వెలువడనున్నది

ప్రసిద్ధ ఫ్రెంచి నవలాకారుడు

అలెగ్జాండర్ డ్యూమా

రచించన

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(మొదటిభాగం)

అనువాదం

సూరంపూడి సీతారామ్

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రికనుండి పునర్ముద్రితము

వెల మూడున్నర రూపాయలు

కాపీలకు

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు 1.


రాజా
స్నో, హేర్ఆయిల్
కస్తూరిసోపు, హేర్ ఫిక్సర్
RAJA
SNOW
RAJA
HAIR OIL
RAJA
MANYAM & CO
RAJA
RAJA
AGARRATHI
2 TOLAS
MANYAM & CO.,
BANGALORE.3